ndhra Pradesh Legislative
Assembly Debates

****

Vol.
Nos.1

Andhra Pradesh
Legislature Library

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

*Seventy-seventh day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 5th March, 1968.*

The House met at Half-Past-Eight of the Clock

*(Mr Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS

### ATTACK ON THE MADRAS-HOWRAH EXPRESS AT STUARTPURAM RLY STATION

1376—

*3700 Q - Sarvasri S Vemayya (Sarvepalli) Pragada Kotiah, (Chirala) and C V K Rao (Kakinada) —Will hon. the Chief Minister be pleased to state

(a) whether it is a fact that a gang of decoits attacked the passengers in Howrah-Madras Express on 21-10-1967 at Stuartpuram Railway Station,

(b) whether it is also a fact that a gang of decoits attacked the Kakinada-Renigunta Express on 21-10-1967,

(c) the interval between the first and the second decoity,

(d) the worth of property that has been stolen by the decoits, and

(e) if answers to the clauses (a) and (b) are in affirmative, the action being taken by the police?

The Chief Minister (Sri K Brahmananda Reddy) —(a) Yes Sir It is a fact that a dacoity was committed by 6 Erukula Criminals of Stuartpuram on 21-10 67 at about 20,25 hours on No 90 Dn. Madras-Howrah Express near the down Home signal of Stuartpuram Railway Station

(b) Yes, Sir. It is also a fact that another dacoity was committed by 10 Erukula Criminals of Stuartpuram on the same night of 21-10-67 at about 23 56 hours on No 79 Dn Renigunta-Vijayawada Pass enger near the dn. Home Signal of Stuartpuram Railway Station,

(c) The interval between the two offences is approximately 3 hours and 30 minutes

(d) The value of the property lost in both the cases is approximately Rs 1,200

(e) State Crime Branch CID is investigating into these cases

శ్రీ ఎస్ వేమయ్య —ముందు పోయిన బండిలో డెకాయిటీ జరిగినప్పుడు అప్పుడే పోలీసులు వెళ్ళివుంటే వెంటనే ఇంకో బండిలో జరిగివుండేది కాదు. ఆ పోలీసులపై ఎందుకు చర్య తీసుకోలేక పోయారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —బాపట్ల రైల్వే పోలీసు ఔట్ పోస్టుకు తెలిసినప్పుడు ఒక ట్రయిన్ ఇమీడియేట్‌గా ఎవైలబుల్ అయినప్పటికీ అతడు పోనందువల్ల కొంత లోపం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి కె రావు —ఆ డెకాయిటీ జరిగి ఇప్పటికి 5 నెలలు అయినది. ఇంకా సి ఐ డి ఇన్వెస్టిగేషన్‌లో వుందంటున్నారు కల్‌ప్రిట్స్‌ను అప్రెహెన్డ్ చేశారా? ఏ దశలో వున్నది?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —చేసినారు, 3-11-67 న కరుదుల్లా అనే అతనిని అరెస్టు చేశారు కన్ఫెషన్ చేసినందువల్ల gold necklace was recovered and is in judicial custody తరువాత ఇంకా కొంతమందిని అప్రెహెన్డ్ చేశారు Some others also were arrested on 5-11-67 The gold chain which was stolen was recovered at the instance of one of the accused The information is, Sir, that out of the 13 people in both the cases put together, some are common, 8 have been arrested and 4 or 5 are absconding Vigorous efforts are being made One more accused by name, latest-Bandi Nagayya has been arrested and gold chain weighing 3 sovereigns has been recovered Out of 13 accused in both the cases 8 have been arrested and the entire property has been recovered Vigorous efforts are being made to apprehend the remaining 5 absconding accused

శ్రీ వి సి. కేశవరావు (సంతనూతలపాడు) —ఈ డెకాయిటీ జరిగిన చోటికి కొన్ని గజాల దూరంలోనే పోలీసు స్టేషను వుంది. ఆ పోలీసువారు వచ్చి ఎందుకు యాక్షన్ తీసికోలేదు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —హోమ్ సిగ్నల్‌లో కొంత డిఫెక్టు చూశారు. That signal was not alert The areas not inhabited and is full of sandy bushes 15, 20 మంది ఆ ఇసుకలో ఆడుకొంటున్నారు. ట్రయిన్ స్టాప్ కాగానే థర్డ్ క్లాస్ కంపార్ట్‌మెంట్స్‌లోకి వెళ్ళారు.

శ్రీ పి గున్నయ్య (పాతపట్టణం) —పూరి హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ కాని, మద్రాసు హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ బండి కాని రాత్రి అంతా లైట్స్ లేకుండా వస్తూవుంటాయి నేను మొన్న వచ్చినప్పుడు పూరి ఎక్స్‌ప్రెస్‌లో లైట్లు లేవు. నాకే భయం వేసింది బండిలో పిల్లలు, స్త్రీలు వుంటారు. లైట్స్ లేకపోతే బండి నడుపకుండా వుండేట్లు ఏమైనా చూస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —లైట్లు లేకపోతే నిద్రబాగా పడుతుందని బహుశా పోయివుండవచ్చు Certainly-now and then we see even in the first class compartments స్విచ్ వేస్తే లైట్ పడదు, పడితే మళ్లీ పోదు. అటువంటివి వున్నాయి

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) —పోలీసువారి మీద యాక్షన్ తీసుకొన్నారా?

Sri K Brahmananda Reddy —Action is being taken, In fact, I may also say on receipt of information by 2-30 a m the Inspector has gone there, but unfortunately by the time he went he found the S I and other staff sleeping ఇన్స్పెక్టరు వెంటనే వెళ్లారు

డాక్టర్ టి ఎస్ మూర్తి (వరంగల్లు) —వారి మీద తీసుకొన్న యాక్షన్ ఏమిటి?

Sri K Brahmananda Reddy —Naturally action will be taken

Sri Y Venkat Rao —What is the action so far taken?

Sri K Brahmananda Reddy —I have no information, Sir, but certainly action wil be taken

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) —స్టూవర్టుపురం, సీతానగరం ఎవరికో అప్పగించారు ఇక్కడి దొంగలతో పోలీసువారు లాలోచి అయి కేసులు నడిపిస్తున్నారు ఇదివరకు చాలా సార్లు తీసుకువచ్చారు మేనేజిమెంటు వారి నుండి వస్తే కేసు బయట పడింది కనుక నిద్ర పోయినట్లు వ్రాసి వుంటారు

Sri K Brahmananda Reddy —In fact, when I saw the report in the press I happened to be at Guntur and in fact I sent for the Superintendent of Police and the others concerned and said that this must be traced and that they cannot allow this kind of things to happen

(Sri Vavilala Gopalakrishnayya pressed his question )

Sri K Brahmananda Reddy —That is a separate matter, Sir. We will look into that.

శ్రీ ఎస్. వేమయ్య —మొదటి డెకాయిట్ జరిగిన దానికి, రెండవ దానికి దాదాపు మూడున్నరగంటలు వ్యవధి వున్నప్పటికీ తగిన రక్షణ తీసుకోకపోవడం, ఎస్. ఐ. నిద్రపోవడం ఈ కారణాలమీద వారిపై చర్య తీసుకున్నారా? మొదటి డెకాయిటు కమిట్ జేసినవారు రెండవ డెకాయిటులో కనిపించారా? మొదటిడెకాయిటు కమిటుచేసినవారు రెండవ డెకాయిటులో కనిపించారా? మొదటిడెకాయిటు జరిగినవెంటనే పోలీసువారు చర్యతీసుకొంటే రెండవది జరిగివుండేది కాదుగదా.

Mr. Speaker —He has already answered that question

Sri K Brahmananda Reddy.—Yes, Sir, I have already answered that question In fact some accused have given statements

SUSPENSION OF GAZETTED OFFICERS IN POLICE DEPARTMENT

1377—

*2489 (A) Q—Sri S Vemayya —Will hon the Chief Minister be pleased to state

the number of Gazetted Officers suspended or removed from service from 1-1-1967 to 31-8-1967 in Police Department?

Sri K Brahmananda Reddy —One Gazetted Police Officer was suspended during the period from 1-1-1967 to 31-8-1967

Sri S Vemayya — May I know the circumstances under which he has been suspended and the various charges that have been levelled against that Officer?

Sri K Brahmananda Reddy —The question is in a private case they seem to have foisted a case of rape against one gentleman and it came to light that the case was not proved The judgement of the Court also was gone into and an enquiry was made On tha *prima facie* it was felt that this Officer and some other were responsible for it.

POLICE OFFICERS UNDER SUSPENSION

1378—

*2626 (A) Q—Sarvasri A Eshwara Reddy (Tirupathi) T Purushothama Rao (Wardhannapet) — Will hon the Chief Minister be pleased to state

(a) whether it is a fact that some senior Officers of Police Department have been placed under suspension recently, and

(b) whether it is a fact that two of the suspended Officers have been the recipients of Rashtrapathi's Medals on the occasion of the last Independence Day?

Sri K Brahmananda Reddy —(a) Yes, Sir A Superintendent of Police and an Inspector of Police have been placed under suspension in August, 1967

(b) No, Sir

Sri B Ratnasabhapathy (Rajampeta) —What are the names of those people and the places to which they belong? (i e, their designations)

Sri K Brahmananda Reddy —One is a Superintendent--Sri M E Reddy and the other is an Inspector of Police—one Mr. Tirupathi Reddy

శ్రీ బి. రత్నసభాపతి —(b) కి 'No.' అన్నారు. ఈ రాష్ట్రపతి medals ఇవ్వాలని చెప్పి వీళ్ల పేర్లు ఏమైన recommend చేశారా?

Sri K Brahmananda Reddy.—That is a confidential matter, Sir

శ్రీ జి. శివయ్య (గుంటూరు) — ఆఫీసర్సునేమో suspend చేశారు కాని వీళ్లకు boss గా ఉన్నటువంటి former I G P ని suspend చేయక పోవడానికి కారణాలు చెబుతారా?

Sri K. Brahmananda Reddy — The enquiry has been going on Sir, and I hope very soon the enquiry will be finalised

### GRANTS TO NEWS PAPERS AND NEWS AGENCIES

1379—

*1512 Q — Sri Ahmed Hussain (Sitharambagh) — Will the hon Janasambanda Shramika Mantri be pleased to state

(a) the number of News Papers and news agencies which are given grant by the Janasambanda Shakha of the Government o Andhra Pradesh during 1965-66 and the amounts given to each,

(b) the basis on which the grants are given, a copy of the conditions for giving grant be placed on the Table of the House, and

(c) whether the Janasambandha Shakha pays remuneration for features etc , besides giving grant to news agencies, if so, what are the conditions therefor?

The Minister for Janasambandha Sakha (Sri Konda Lakshmana Bapuji) — (a) No grants are given to any news papers and news agencies The Government are, however, subscribing to the following News agencies in order to patronise them during 1965 66 —

| | |
|---|---|
| 1. The Associated News Service, Hyderabad | Rs 750 p m |
| 2. The Press Trust of India, Bombay, (for two Teleprinters). | Rs 2,000 p m |
| 3 The United News of India, New Delhi for two Teleprinters | Rs 2,000 p m. |
| 4. The India News and Feature Alliance, New Delhi (for 26 copies of its releases) | Rs 1,650 p m |

(b) Does not arise.

(c) No, Sir. Does not arise.

శ్రీ సి. వి. కె. రావు — అధ్యక్షా, మంత్రిగారు శ్రీమతితో తమ బంగళా నుంచి ఆఫీసుకు కాలినడక మీద వెళ్ళుతున్నారని తెలిసింది అది మన grants ఇచ్చే పత్రికలన్నీ, agencies అన్నీకూడా publish చేశాయా?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ — అది ఎవరు publish చేశారో దాని copy ఇచ్చినట్లయితే, చూచి చెపుతాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — News alliance syndicate వాళ్లకు డబ్బు ఇస్తున్నారనుకుంటాను. News ఏమి లేదుకదా, మరి ఎందుకు డబ్బు ఇస్తున్నారు? వాళ్ళు news ఏమి ఇవ్వరు. ఊరికే articles వేస్తూఉంటారు. దానికిగాను ఎందుకు డబ్బుఇస్తున్నారు?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ :— గవర్నమెంటు use కొరకు మాత్రమే అవి వస్తూఉంటాయి. అవికొన్ని papers వాళ్లు publish చేస్తారు. అవి publish చేసినా చేయకపోయినా, వీరి articles గవర్నమెంటు purpose కోసము అని 20 copies వస్తూఉంటాయి different departments కు పంపిస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అవి పత్రికలలో పడుతున్నాయి. వాటి cuttings తీసి మీకు ఇస్తూనే ఉన్నారుకదా. మరల ఇచ్చి తీసివల్ల అవసరం ఏమి ఉన్నది? News agencies అంటె అర్థం ఉన్నది. కాని వాళ్ళు news వేయడంలేదు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ :— అది నిజమే. అది ఎంత ఉపయోగకరంగా ఉన్నది అనేది ఇప్పుడు examination లో ఉన్నది. We are examining whether it should continue or not in future. However, all feature articles are not published by news papers which are supplied by these agencies.

## MISAPPROPRIATION IN GOVERNMENT GLASS WORKS, GUDUR

1380—

* 1933 Q.—Sarvasri B. N. Reddi, Uppala Malsoor (Suryapet) Raghava Reddi (Nakrekal) :—Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether it is a fact that in the Government Glass Works, Gudur, misappropriation of sums to the tune of Rs. 40,000 took place and Government was able to detect only Rs. 18,000 and ordered for recovery from the Officer but the Managing Director has not implemented the order; and

(b) if so, the reasons therefor and what steps are proposed to be taken for recovery of the same?

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :— (a) No, Sir,

(b) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య :—ఆ figures తప్పుఉండవచ్చు. అందులో ఏదైనా variation ఉంటె, అది తెలవిస్తే బాగుంటుంది.

శ్రీ బి. వి. గురుమూర్తి :—అధ్యక్షా, అది misappropriation case కాదు. credit sales glass, technologists allow చేసినారు. గవర్నమెంటు ఉత్తరువులకు complete గా విరుద్ధంగా మొత్తము amount credit రూ. 44,797—24, అందులో రూ 37,316—38 వసూలు చేయబడింది. ఇంకొక రూ. 166—68 పైసలు రాబట్టడానికి వీలున్నది. పోగా రూ 7,114—93 మాత్రం బాకీపడినది. వాటినిగురించి legal proceedings తీసుకోబడినాయి. Legal proceedings లో గనుక decree కాకపోతే అప్పుడు technologists పైన disciplinary actions, recovery proceedings తీసుకోబడుతుంది.

AERIAL SURVEY TO LOCATE NON-FERROUS METALS

1381 –

* 2841 Q.—Sarvasri Ch Rajeswara Rao (Sircilla) P Subbaiah (Yerragondipalem) and S Vemayya —Will the hon Minister for Industries be pleased to state

(a) whether it is a fact that our State Government have undertaken aerial geophysical survey to locate deposits of Zinc, Copper, Lead and other non-ferrous metals ,

(b) if so, what are the results of the preliminary survey and what are the details of the proposed plan in this regard , and

(c) whether the survey is done on behalf of the Central Government in Co-operation with the State Government ?

Sri B V Gurumurthy —(a) No, Sir,

(b) This is done exclusively under the aegis of the Central Government

(c) No, Sir.

శ్రీ ఎస్. వేమయ్య —సరే, ఒక survey ఏదో తీసుకొన్నట్లు ఉన్నదండి. దానికి preliminary report గాని ఏదైనాగాని ఉన్నదా? లేకపోతే, దాని మీద detailed గా ఖయించడానికి ఏదైనా ఒక ప్రతిపాదన ఉన్నదా? Industrial development కు ఏమిచేస్తున్నారు?

శ్రీ బి వి గురుమూర్తి:—Preliminary report రాలేదని నేను మొదటనే మనవి చేశాను Non-ferrous metals, అందులో ముఖ్యంగా copper, zinc-lead, చాలా scarce materials ఇవి. అవ్వడా, అవి locate చేయడానికి deposits ఎక్కడెక్కడ ఉన్నాయో, అవి indicate చేయడానికి మాత్రం ఈ survey చాలా ఉపయోగపడుతుంది. ఆ report వచ్చిన తరువాత, detailed investigation జరుగుతుంది, కడప, కర్నూలు, నెల్లూరు గుంటూరు, అగ్నిగుండాల areas, కొన్ని parts of cumbum ఇవన్నీ కూడా చాలా detailed survey జరిగింది. Report వచ్చిన తరువాత, దాని deposits indication వస్తే, దాని detailed investigation కూడా తీసుకోబడుతుంది.

Sri G Sivayya.—For (a) the Minister has said 'No' If so was there any possibility of having a preliminary survey?'

Sri B. V Gurumurthy.—That 'No' relates to our State Government But it is done under the aegis of the Central Government

MISAPPROPRIATIONS IN BALANAGAR CO-OPERATIVE INDUSTRIAL ESTATE, HYDERABAD

1382—

* 1506 (H) Q —Sri B Ratnasabhapathy —Will the hon Minister for Industries be pleased to state .

(a) whether the Government are aware of the serious irregularities leading to misappropriations of large sums having been committed by the Chairman and the Accountant of the Balanagar Co-operative Industrial Estate in Hyderabad , and

(b) if so, what action was taken on them ?

Sri B V Gurumurthy —(a) In 1965 there was misappropriation of funds to the tunes of Rs 26,520 by the then Accountant of the Cooperative Industrial Estate, Balanagar

(b) Immediatly after the defalcation was brought to his notice on 27-11-65 the Chairman of the Cooperative Industrial Estate constituted three men Sub-Committee consisting of himself, the Vice-Chairman and other Director to conduct a detailed enquiry and submit a report The sub-committee managed to recover the entire amount from the Accountant concerned The services of the Accountant were terminated

Sri B Ratna Sabhapathy —But there were charges against the Chairman also What happened to those charges?

Mr Speaker —There were no allegations against the Chairman at all When it was brought to the notice of the Chairman, the Chairman and Vice-Chairman and other Directors have formed themselves into a Committee of enquiry and enquired into the matter and punished that man and recovered the amount

అక్కౌంటుమీద action తీసుకొన్నారు—

శ్రీ బి వి గురుమూర్తి :—చైర్మన్, వైస్ చైర్మన్, యింకొక డైరెక్టరు- ముగ్గురు కలిసిన సబ్ కమిటీ investigate చేసి ఆ అమౌంట్ వసూలు చేసి ఆయనను తొలగించిన తరువాత యింకా ఏమి ఉన్నది?

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) :—చైర్మన్ గారిమీద allegations ఉన్నవిగదా! చైర్మన్ గారుకూడ ఆ కమిటీలో ఉండి విచారణ చేస్తే ఎట్లా?

Mr Speaker —There were no allegations against the Chairman.

Sri K. Govinda Rao :—But, as the hon. Member says, there are certain allegations against the Chairman

Mr Speaker ,—The Minister says that is not correct.

Sri B Ratnasabhapathi —That charges against the Chairman were that in his own account misappropriation was found He is also an industrialist in the Industrial Estate and in his own account he appeared to have drawn money There is a special charge in addition to many other charges

Sri B V. Gurumurthy —I am not aware of the other allegations So far as the specific allegation is concerned, this is the position and this is the information If other allegations or other information is passed on to me, I will make the necessary enquiries.

శ్రీ బి రత్నసభాపతి —క్వశ్చన్‌లో అడిగాము. అందువల్ల necessary information should be supplied

శ్రీ బి వి గురుమూర్తి —Rs 26,520/- by the then accountant అని ఉన్నది చైర్మన్‌కు ఇందులో సంబంధంలేదు. I will find out. If there are any such allegations against the Chairman, I will provide the answer

శ్రీ బి. రత్నసభాపతి ,—ఈ సెషన్‌లో చెబుతారా?

THEFT OF TEAK WOOD IN BHADRACHALAM TALUK

1383—

* 2103 Q —Sarvasri N Raghava Reddy and Mohd Rajab Ali (Khammam) —Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether it is a fact that theft of Teak Wood in large quantities has been committed in R Kothagudem and other places of Bhadrachalam Taluk, Khammam District,

(b) whether this matter has come to the notice of flying squad, and

(c) whether it is a fact that the Forest Department Officers are connected with the said theft ?

The Minister for Municipal Administration (Sri N. Chenchu Rama Naidu) —(a) Yes, Sir

(b) Yes, Sir

(c) It is suspected that some forest officers also are connected with the said theft

శ్రీ ఎన్ రాఘవరెడ్డి —ఎంత పరిమాణంలో దొంగిలించబడింది ? దాని పైన తీసుకొన్న చర్య ఏమిటి ? ఎంత పట్టుకోగలిగారు ?

Sri N Chanchu Rama Naidu —The Flying Squad Party invented 96 stumps in a selection group 96 మొద్దులు కనిపెట్టారు 61 logs పట్టుకొన్నారు ఇంకొకచోట 6 logs కొత్తగూడెం వద్ద 8 logs పట్టుకొన్నారు ఇవన్నీ కలసి 2400 C F అని అంచనా వేశారు 860 C F సీజ్ చేశారు

శ్రీ ఎన్ రాఘవరెడ్డి —Concerned Officers మీద తీసుకొన్న చర్యలు ఏమిటి ?

శ్రీ ఎన్ చెంచురామ నాయుడు —D F O ను ట్రాన్స్ఫర్ చేశారు pending final enquiry గార్డ్సును, రేంజ్ ఆఫీసర్సును కొంతమందిని సస్పెన్షలో పెట్టాము.

శ్రీ వై వెంకటరావు.—800 C F సీజ్ చేశామన్నారు. దాని మీద హేమర్ వేసి సీజ్ చేశారా ?

శ్రీ ఎన్ చెంచురామ నాయుడు —Illicit అన్నప్పుడు ఏమీ ఉండవు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —ఆ teakwood ఖరీదు ఎంత ?

శ్రీ ఎన్. చెంచురామ నాయుడు —25 వేలు, 30 వేలు ఉంటుంది

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —మరి ఆ ఆఫీసర్సు ఏమి చేస్తున్నారు.

Mr Speaker —Another man has been kept under suspension

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య.—D. F. O Chief Conservator కూడ దానిలో ఉన్నారు

Mr Speaker The D F O has been transferred The matter is still under enquiry They have transferred the D F O and kept the other officers under suspension The enquiry is still going on

శ్రీ ఎస్ రాఘవ రెడ్డి — 1½ సం॥ అయినది

Sri N Chenchu Rama Naidu —The whole thing has been referred to the Anti-Coruption Bureau

### TRANSFER OF ROUTES

1384—

* 3723 Q —Sri T C Rajan (Palamaner) —Will hon the Chief Minister be pleased to state

(a) the No of fleet owners in Chittoor District who have sold their routes or transferred to others during 1962-67 ,

(b) whether these persons who have sold their routes have again got fresh routes ,

(c) if so, on what basis and the reasons therefor ,

(d) whether the Government is contemplating to cancel the permits of those who have sold their routes to others , and

(e) if so, when ?

Sri K Brahmananda Reddy —(a) Three fleet owners of Chittoor District have transferred their route permits to others during 1962-67

(b) None of these fleet owners has again got any fresh permit

(c) This does not arise in view of the answer to clause (b)

(d) & (e) As all the three fleet owners transferred their route permits to others with the permission of the Regional Transport Authority, the question of cancellation of their permits does not arise

Sri G. Sivayya —Whether the Government is aware that a number of fleet owners who have obtained bus permits are selling their routes and again applying to the Government for fresh permits?

Sri K. Brahmananda Reddy —I have answered Sir Under certain conditions the Regional Transport Authority is empowered to permit these travels But if you have listened my answer to (b) 'None of these fleet owners has again got any fresh permits'

శ్రీ జి. సి వెంకన్న (ఉరవకొండ) — Fleet transfer చేస్తున్నదానిలో వారసత్వం హక్కు ఉన్నదా అది నిజం అయితే fresh routes యివ్వడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:—వారసత్వం హక్కు లేదు తండ్రి చనిపోతే కొడుక్కు రావడంలేదు అయితే partners కు కొన్ని transfer చేసిఉన్నవి, కొన్ని family troubles వల్ల ట్రాన్స్‌ఫర్ చేసేవిఉన్నవి

### CONTRIBUTION TO STATE DEVELOPMENT LOAN

1385—

* 2596 (M) Q.—Sarvasri B. Niranjan Rao and Dhanenkula Narsimham (Put by Sri Vavilala Gopalakrishnayya) :-Will hon. the Chief Minister be pleased to state:

(a) what is the amount collected by the officials towards contribution for the State Development Loan floated from 1st September 1967 from Krishna District; and

(b) what is the rate of commission offered and what is the rate finally accepted ?

Sri K. Brahmananda Reddy :—The total amount collected by the officials in the Disrict towards donations to 5 3/4% Andhra Pradesh State Development Loan is Rs. 9,01,449.75.

Different rates were offered by various parties. But a rate of 6% was accepted by the Government for investments exceeding Rs. 10.00 lakhs.

### STATE DEVELOPMENT LOAN

1386—

* 3134 Q.—Sarvasri Vavilala Gopala Krishnayya, M. Ch. Nagaiah (Prat'ipadu) and K. Krishnamurthy (Harichandrapuram) :-Will hon. the Chief Minister be pleased to state:

whether the Government have floated Andhra Pradesh Development Loan of Rs. 10 crores this year and whether officials have collected money from the Public as contribution ?

Sri K. Brahmananda Reddy: Yes, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మొత్తం ఎంత వసూలు చేశారు? గవర్నమెంటుకు ఎంత క్రెడిట్ చేశారు? స్వంతానికి ఎంత క్రెడిట్ చేసుకొన్నారు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—స్వంతానికేమి లేదు గవర్నమెంటుకే క్రెడిట్ చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అక్కడ జరుగుతున్నది—ఫెర్టిలైజర్సుకుగాని, స్కూల్సులో గాని వసూలుచేసినప్పుడు ఊరికి రు 400 లు వసూలుచేస్తే రు 5 లకే రసీదు యిచ్చారు. అటువంటి కేసులు మేము యిచ్చాము. ఏమిచర్య తీసుకోలేదు—దిక్కు—మొక్కు లేదు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—అటువంటిది ఎక్కువ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఎక్కువ లేకపోవడమేమిటి? చాలా ఉన్నది. మీనోటీసుకు రాలేదు. ఎట్లావస్తాయి?

శ్రీ ఆర్. బుచ్చిరామ శేషయ్య శ్రేష్టి :—అదివసూలు చేసినప్పుడు వర్తకులకు రైతులకు రసీదులు యిచ్చినారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇచ్చినట్లు [illegible]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— స్టేటులో legalised official corruption ఎక్కువగుతుంటే, చర్య తీసుకోకుండా యీ విధంగా తాత్సారం చేస్తుంటే కొంపమునుగుతుంది.

Mr Speaker The cases which are brought to the notice of the Government they will certainly take action

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — క్రిందటి అడపనేను రసీదు నంబర్సు తోసహా చదవాను. ఎవరూ చర్య తీసుకోలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —దానికి వేరే ప్రశ్న పంపండి

శ్రీ ఎం చిననాగయ్య (ప్రత్తిపాడు) —Loans పంపకాలు చేసే సమయంలో అధికారంలో వారు అధికారాన్ని indirect గా ఉపయోగించి కొంత ధనాన్ని అదనంగా business people వద్ద తీసుకొని పూర్తిమొత్తానికి రసీదులు యివ్వకుండ సగం మొత్తానికే యిస్తున్నారు,

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అట్లా ఎప్పుడూ చేయరు.

SLEEPER COACHES FOR NIGHT BUSES

1387—

3724 Q —Sri T. C. Rajan —Will hon the Chief Minister be pleased to state ·

(a) whether the Government is contemplating to introduce sleeper coaches for all long routes and night buses in the State, and

(b) if so, when ?

Sri K Brahmananda Reddy —(a) No, Sir The Andhra Pradesh State Road Transport Corporation is not having any proposal to introduce sleeper coaches for all long distance routes and night buses in the State,

(b) Does not arise.

AGRICULTURE LABOUR STRIKE AT HASANPARTHY

1388—

* 2487 Q —Sri S. Vemayya —Will the hon Janasambandha Shramika Mantri be pleased to state

(a) the manner in which the agriculture labour strike which was started on 6-8-67 was ended at Hasanparthy village, Warangal taluk and district, and

(b) the manner in which the agriculture labour strike at Atturu village in Chandragiri taluk, Chittor district ended ?

Sri Konda Lakshman Bapuji — (a) The Farm servants of Hasanparthy village of Warangal taluk and district belonging to Harijan community abstained from their normal duties on the 6th & 7th of Aug '67, demanding higher wages, although the prevailing

rates viz Rs 360 to Rs 410 per year were more than the minimum rates of wages fixed under the Minimum Wages Act, 1948 i e in 1961 Rs 300 per year There was no demand from other farm servants belonging to other communities Also no previous notice of their intention to strike work was received The strike was ultimately called off un-conditionally on the 3rd day without any meeting ground between landlords and the agriculture labour There is no village by name "Attur" in Chittoor District, Chandragiri Taluk, but there is a village by name "Allur"

(b) During the commencement of paddy season there was some unrest among the casual agricultural labour demanding wages at the rate of Rs 1,25 per day for a male and Rs 1 0 per day for a female in addition to midday meal already provided One section of the landlords who did not accept the demand for higher wage, arranged to get their work done by the labour belonging to neighbouring villages by paying extra wages so that the transplantation work might not suffer After the transplanation work the tension prevailing in the village during the period subsided Since then there was no un-rest because higher wages are being paid viz Rs 1 25 per day with two meals for male worker and Rs 1 0 per day with one meal to women worker

శ్రీ ఎస్ వేమయ్య.—హసన్‌పర్తి విషయంలో వారి డిమాండ్స్ న్యాయమైనవి కావని మంత్రిగారు అన్నారు. ఎప్పుడో ఫిక్స్‌చేసిన రేట్సుకంటె రివైజ్ చేసిన రేట్సు వారు అడగటం న్యాయం కాదా? దానిని ఎందుకు కన్‌సిడర్ చేయకూడదు? అల్లూరు గ్రామంలో వారు రేట్లు అడగటం, కొంతమంది లాండ్‌లార్డ్స్ ఒప్పుకోవటం జరిగింది కొందరు లాండ్‌లార్డ్స్ ఒప్పుకోలేదు. ఎక్కడైనా అటువంటి తకరారు వచ్చినపుడు—వారు ఒప్పుకోనపుడు లాండ్‌లార్డ్స్ ఎగ్రికల్చర్ లేబర్స్‌కు మధ్య రాజీ చేసి ఒక పద్ధతి ఏర్పాటు చేయటం ప్రభుత్వ విధానమా? లేకపోతే పోటీ కూలీలను వేరే ప్రాంతాల నుండి తీసుకువచ్చి, వారిని ఎంగేజ్ చేసి వీరిని సప్రస్ చేసే విధానమా? మంత్రిగారు ప్రక్క ఊరి నుండి కూలీలను తెచ్చుకొన్నారని కూడ చెబుతున్నారు వారి సమస్య పరిష్కరించటానికి బదులు ప్రక్క ఊళ్ళ నుండి పోటీ కూలీలను తెచ్చుకొని వీరిని సప్రస్ చేసే విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పటానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ.—వారి డిమాండ్ న్యాయంగా లేదని నేను చెప్పలేదు మినిమమ్ వేజెస్ ఏమి ఏర్పాటు చేశామో అది మాత్రం ఇస్తున్నారు. అంతకంటె ఎక్కువ డిమాండ్ వారు చేసే సంగతి అక్కడ ఉంది అన్నాను వారు డిమాండ్ చేయటము అన్యాయము అని నేను చెప్పటము జరగలేదు ఆయా ప్రాంతాల పరిస్థితి గమనించి—మినిమమ్ వేజెస్ కంటె ఎక్కువ డిమాండ్ చేయటం వారి హక్కు అటువంటి న్యాయమైన డిమాండ్ ఉంటే దానిని ఒప్పించేదానికి ప్రభుత్వం తోడ్పడటం ప్రభుత్వ ధర్మము అయితే ఈ విషయము మా దృష్టికి రాలేదు మా దగ్గరకు ఎవరూ ఎప్రోచ కాలేదు. హసన్‌పర్తి విషయంలో ఒక సెక్షన్ తమంతట తాము స్ట్రయిక్ చేసింది. తరువాత వారు విరమించుకొన్నారని చెప్పాను రెండవ విషయం గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయంతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను ప్రక్క-

ప్రాంతాల నుండి లేబర్‌ను తీసుకువచ్చి, వారికి హయ్యర్ వేజెస్ పే చేసి పని తీసుకోవటం న్యాయం కాదు అదే హయ్యర్ వేజెస్ వీరు డిమాండ్ చేసినపుడు వీరికి ఇస్తే సరిపోతుంది ప్రభుత్వం ఫిక్స్ చేసిన మినిమమ్ వేజెస్‌కన్నా తక్కువ వేజెస్ అక్కడ ఇస్తున్నారు ఆవిషయం గవర్నమెంట్ దృష్టికి తీసుకు రాలేదు ఒక వేళ వారు గవర్నమెంట్ దృష్టికి తీసుకువస్తే తప్పక తగిన చర్యలు తీసుకొని ఉండేవారు కాని అది కాలేదు

శ్రీ టి నాగిరెడ్డి (అనంతపురం) — అధ్యక్షా, అబ్బాయిలు పిరేజెస్‌లో మగ వారికి రెండు భోజనాలు పెడుతున్నారని ఆడవారికి ఒక భోజనం పెడుతున్నారని అన్నారు అసలు వార్త ఎవరు అందించినట్లు? ఒక భోజనం పెట్టటం నేను పల్లెటూళ్లలో చూస్తూ ఉంటాను రెండు భోజనాలు అంటే ఏ ఏ పూట పెట్టినట్లు? వారు భోజనము చేసేది పగలు పనిచేసినపుడు, రెండు భోజనాలు అంటే ఏ పూటలలో పెట్టినట్లు?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ — ఏ టైములో రెండు భోజనాలు పెడ తారు అనే సంగతి నా దగ్గర లేదు ఆ వేజెస్‌లో డిఫరెన్స్ ఉన్నప్పుడు ఆ భోజనంలో డిఫరెన్స్ ఉన్నదేమో

Mr Speaker — Without meals they work from early morning from 4 O' clock They will be served food in the morning and again at 2 O' clock That is the practice that is obtaining in the villages

శ్రీ టి నాగిరెడ్డి ఆ వార్త ఎవరు సంపాదించారు? ఎవరి దగ్గరనుండి తెచ్చుకొన్నారు?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ — ఇనస్పెక్టర్ స్వయంగా వెళ్ళి అది కను క్కొన్న తర్వాత రిపోర్టు కమీషనర్‌కు పంపించినారు కమీషనర్ మాకు రిపోర్టు అందించారు

శ్రీ జి సి. వెంకన్న — ఇది ఏ కాలంలోనో ఎంక్వయిరి చేశారు అపుడు ఉన్న రేట్సును బట్టి పరిస్థితులన్నీ ప్రాంతీయ వారిగా కలెక్ట్ చేశారు. ఇపుడు రేట్సు బ్రహ్మాండంగా పెరిగిపోయాయి. ఇపుడు కూడ ఆరోజు మినిమమ్ వేజెస్ యాక్టునే అమలు పరుస్తామంటే-రైతు కూలీలకు ఇబ్బంది ఉన్నది 40 పర్సెంట్ మంది కూలీలు ఉన్నారు అపోజిషన్ పార్టీలు దీనిని అదనుగా తీసుకొని అక్క- డక్కడ స్ట్రయిక్స్ తీసుకురావటానికి అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం గమనించి చేస్తారా?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ — అపోజిషన్ పార్టీయే కాదండీ, కాంగ్రెసు వారు కూడ అక్కడక్కడ స్ట్రయిక్స్ చేయిస్తున్నారు అవసరం ఉంటే స్ట్రయికులు చేయించటం కూడ న్యాయము న్యాయమైన డిమాండ్ ఉన్నప్పుడు వారి హక్కుల రక్షణ కొరకు స్ట్రయిక్ చేయుటం చెడుపు కాదు కాని, వేజెస్ తక్కువగా ఉన్నవి అన్నది యదార్థము రిపోర్టు కూడ వచ్చింది ప్రభుత్వం చాలా తొందరలోనే దాని రిపోర్టును ఫైనల్ చేస్తుంది బహుశా వారం పదిరోజులలో యీ న్యూ రివైజ్డ్ రేట్స్ ఎనౌన్సు కావచ్చునని ఆశిస్తున్నాను

GRANTS TO THE TEELERU K & V I ASSOCIATION

1389—

* 1505 (C) Q—Sri Vavilala Gopalakrishnayya —Will the hon Minister for Industries be pleased to state

(a) whether any amount by way of grants or loans was given to the Teeleru Khadi and Village Industries Association, Teeleru, Atmakur Taluq, Mahaboobnagar District, and

(b) whether any work was turned out and what is the amount so far realised ?

Sri B V Gurumurthy —(a) Yes, Sir The Teeleru Khadi & Village Industries Association Atmakur Tq , Mahaboobnagar District was granted during the year 1965-66 a sum of Rs 10 200 as a loan and Rs 1200 as grant by the Andhra Pradesh Khadi & Village Industries Board towards working capital, stocking of oil seeds ghanis and Ghani sheds, etc

(b) No Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, "No" అంటే ఏమిటో మాకు అర్థం కాలేదు

మిస్టర్ స్పీకర్ —No work was turned out అని అర్థం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అయితే ఏమి చర్యలు తీసుకొన్నారు?

(No answer)

శ్రీ కె గోవిందరావు — ఆ రెండు ఐటమ్స్‌కు కలిపి సుమారు 12 వేల రూపాయలు గంగాధా రేనా?

శ్రీ బి వి గురుమూర్తి —ఈ రూపాయలు వారికి రిలీజ్ చేసిన తర్వాత ఘనీలు వరంగల్ ను ఆర్డర్ చేసినట్లుగా భోగట్టా ఉంది 4 వేల రూపాయలు ఖరీదు చేసే గ్రౌండ్‌నట్ ఆయిల్ సీడ్స్ 80 బస్తాలు స్టాక్ చేసినట్లుగా రిపోర్టు వచ్చింది. 8 సెంట్ల భూమి 4 వేల రూపాయలకు ఖరీదు చేశారు అయితే ఆ భూమి అక్కడి అసోసియేషన్ ప్రెసిడెంటు పేర చేసి అదంతా మార్ట్‌గేజ్ చేయవలసినటువంటి బాధ్యత ఉన్నది ఖాదీ బోర్డుకు. అది చేయలేదు. కాబట్టి అతడిపైన చర్య తీసుకోవాలి. The Association has been categorised as "D" Class inefficient association వారిపైన యాక్షన్ తీసుకోవాలి రెవెన్యూ రికవరీ యాక్టు క్రింద మొత్తం ఎమౌంట్ వారి దగ్గరనుండి తీసుకోవాలి ఆఫీస్ బేరర్స్ పైన ఎలిగేషన్స్ కొంతమంది మిత్రులు చేశారు ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎవరైతే బోర్డులో ఉన్నారో వారిని యీ ఎఫైర్‌ను డీప్‌గా ప్రోబ్ చేసి రిపోర్టు ఇవ్వమన్నాము అది ఇంకా రాలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అది బాగా లేదు, ఏమిటని సంవత్సరము క్రిందట రిపోర్టు చేశారు ఇంకా ఆలోచిస్తామంటారేమిటి? సంవత్సరం క్రిందటనే ఏమీ చేయలేదని చెప్పారు. కాని తర్వాత ఏమీ చేయకుండా వదలి పెడితే ఏమవుతుంది?

శ్రీ బి వి గురుమూర్తి —వదలిపెట్టలేదు రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద అదంతా వసూలు చేయాలని తహశీల్దారుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడ్డాయి ఎలిగేషన్స్ ఎంక్వయిరీ చేయటానికి కూడ డిప్యుటీ కలెక్టర్‌ను కోరాము

మిస్టర్ స్పీకర్ —ఆస్తి ఉంటే కదా, మీరు రికవర్ చేసే దానికి అవకాశం ఉండేది Loans can be recovered only when the man has got property

Sri B V Gurumurthy —It is also stated that the land was in his name It is possible We recover

GRANTS TO THE GANDHI SOWBHAGYA ASRAM, VIJAYANAGARAM

1390—

* 3796 Q -Sri P Sambasiva Raju (put by Sri K Govindarao) - Will the hon Minister for Industries be pleased to state

(a) whether it is a fact that the Gandhi Sowbhagya Asram at Vijayanagaram is receiving grants from the Government and Khadi Board,

(b) if so, how much was given during 1965-66, 1966-67 and 1967-68, and

(c) if so, whether any inspecting officer has visited the said Asram before releasing grant?

Sri B V Gurumurthy —(a) The Gandhi Sowbhagya Asram received loans and grants from the A P Khadi & Village Industries Board The Government have not advanced any loan or grant.

(b) No amount was sanctioned during the year 1965-66, 1966-67 and 1967-68 But an amount of Rs 7,500 as loan and Rs 7,500 as grant were sanctioned and released during the year 1960-61 only.

(c) The Technical supervisor (Hand Made Paper Industries) Khadi & Village Industries Commission at Hyderabad visited the institution before actual release of funds to the Asram

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —60-61 లో 7 వేల రూపాయలు యిచ్చాము అన్నారు అది ఏమైన పని చేసినదా?

శ్రీ బి వి. గురుమూర్తి —వారు ఒక hand made paper గురించి తీసుకొన్నారు అది సరిగా పని చేయలేదనే ఉద్దేశ్యంచేత—They have refunded the amount of Rs 13,964 16 as unspent amount ఖర్చు చేయలేదని వారు తిరిగి యిచ్చారు. An amount of Rs 600 was directly remitted to the Khadi Commission ఇంకా బాకీ రూ. 1435-84 పైసలు interest తో సమేతంగా యివ్వవలసిన బాధ్యత ఉన్నది విజయనగరం తాసిల్దారు, ఖాదీ బోర్డువారు వ్రాసి అవి recover చేయవలసిందనే మాట చెప్పాము. Properties ఏమైన ఉంటే వాటిని attach చేసి ఆ amount ను recover చేయమని చెప్పాము.

శ్రీ కె గోవిందరావు —గాంధి సౌభాగ్య ఆశ్రమం నడిపేది ఎవరు? మంచి వారుగా ఉన్నారు

శ్రీ బి. వి గురుమూర్తి —మంచివారు. కనీసం unspent amount వారు refund చేశారు కనుక మంచి వారే అనవచ్చు

SLATE QUARRIES IN DARSI AND PODILI TALUKS

1391—

* 2915 Q —Sri R. Mahananda (Darsi) —Will the hon Minister for Industries be pleased to state

(a) the number of Slate quarries in Darsi and Podili Taluks of Nellore District which are leased out,

(b) who are the lessees for the same and their addresses,

(c) what is the rate of lease amount per acre and the rate of royalty per ton,

(d) what are the arrangements made by the Government to collect these lease amounts and royalty and the dead rent,

(e) for how many years all the above quarries or mines are leased out, and

(f) what is the amount realised by the Government from these lessees in 1965-66 and 1966-67 ?

Sri B V Gurumurthy —(a) 12

(b), (c) and (d) —A statement is placed on the Table of the House

(e) 20 years

(f) 1965-66 Rs 15,108-19, 1966 67 Rs 14,656 47

(Statement)

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO L A Q (STARRED) No 2915/67 (* 1391)

| S. No. | Name of the lessee and address | | Rate of lease amount per acre and rate of royalty per ton | Arrangements made by Government to collect the lease amounts royalty and the deadrent |
|---|---|---|---|---|
| (a) | (b) | | (c) | (d) |
| 1 | Sri P C Venkatasubbaiah Markapur | Anantavaram | Rs 25% per hector 80 paise per ton | The royalty on the quantity consigned is being collected before issue of transport permit The dead rent after deducting the royalty already paid in a year, will be arrived at on each mining lease and the amount due, if any is being collected In case any lessee failed to pay in time, the provision of Revenue Recovery Act is invoked. |
| 2. | Sri S Malakonda-Reddy, M L C Hyderabad | Kethagudipi and Gogula-dinne | | |
| 3 | —do— | Thummalacheruvu | | |
| 4 | Sri Ch Butchi-Venkata Rao, Jawahar Street, Kakinada East Godavari District | Kethagudipi and Rayavaram. | | |
| 5 | —do— | Mirijapet | | |
| 6 | —do— | Pothalapad | | |
| 7 | —do— | Chennareddipalli | | |
| 8 | —do— | Rolagampad | | |
| 9 | Smt Grandhi-Rajeswaramma Markapur | Kethagudipi | | |
| 10 | Sri Palavidi China Venkatasubbaiah, Markapur. | Rayavaram | | |
| 11 | —do— | Chennareddipalli | | |
| 12 | Sri V V R. K Yachendra, Kumara Raja of Venkatagiri, Venkatagiri | Goguladinne and Kethagudipi | | |

(శ్రీ) ఆర్ మహానంద —Table మీద పెట్టినదానిలో మాల కొండారెడ్డి, M L C, హైదరాబాద్, కాకినాడవారు ఒకరు, ex-zamindar of Venkatagiri, యిచ్చారు ఇలా కాకుండా auction పెట్టి యిచ్చే పద్ధతి చేస్తున్నారా? అది లేకపోయినందువల్ల, హెక్టార్‌కు 25 రూపాయలు, Ton కు 80 పైసలు

అయినందువల్ల గవర్నమెంటుకు వచ్చేది చాల తక్కువ వారు middleman profit గా రోజుకు వందలు వేలు సంపాదిస్తున్నారు. దీనివల్ల గవర్నమెంటుకు నష్టం వస్తున్నది అక్కడ ఉండేటటువంటి labour కు mica labour welfare లో మాదిరి amenities చూపించడానికి ప్రత్యేకమైన fund వసూలు చేసి వీరు చూపించడం లేదు గదా! దాని విషయంలో గవర్నమెంటు ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ బి వి. గురుమూర్తి —12 మందికి యివ్వడం జరిగింది ఆ list అంతా నేను యిచ్చాను Rate కూడ 25 రూపాయలు per hector, 80 పైసలు per ton royalty ఇది ఒక scale fix చేసి యివ్వడం జరిగింది. వీరు labour కు amenities యిస్తారా లేదా అనేది వేరుగా Labour Ministry ని అడిగితే వారు ఏమైన చూస్తారు Auction ఎందుకు చేయకూడదు అన్నారు సామాన్యంగా renewal చేసేటప్పుడు వారికే యిచ్చే పద్ధతి ఒకటి ఉన్నది అటువంటిది ఏదైన auction చేయడానికి కూడ అవసరం ఉన్నట్లయితే అది నేను కనుక్కుంటాను. వారు అది ఎక్కువగా వస్తున్నది అంటే అది ఆలోచిస్తాము. I will go through the Act and rules and tell you

శ్రీ టి నాగిరెడ్డి —వీరికి ఒక్కొక్కరికి ఎంత area lease కు యిచ్చారు? వీరిలో ఎవరైన యింతవరకు, వారు pay చేయవలసిన lease amount time లో pay చేయకుండా నిలిచిపోయారా?

Sri B V Gurumurthy .— I do not have the information immediately, Sir I will get and circulate

శ్రీ ఆర్. మహానంద —దీనివల్ల కొన్ని లక్షల రూపాయలు Government కు నష్టం వస్తున్నది

Mr Speaker —The policy of the Government is at the first instance all these quarries are auctioned

Sri R Mahananda —It is not the policy of the Government Sir

Mr. Speaker —Please hear me The policy of the Government is to auction and the highest bidder of course is given for a period of five years At the time of renewal he is given another lease of another five years subject to revision of the amount by the Government The Government fixes the amount If they are agreeable, they give it to him otherwise they again auction it That is the policy

శ్రీ టి నాగిరెడ్డి .— ఇక్కడ జరిగింది అది కాదు. అసలే auction వేయలేదు రెండవది 5 ఏళ్ళకు యిచ్చినది కాదు. 20 సంవత్సరాలకు యిచ్చేశారు. కాబట్టే ఈ ప్రశ్న వచ్చింది Auction చేయకుండా యివ్వడం ఎందుకు, 20 ఏళ్ళు యివ్వడం ఎందుకు?

Mr Speaker ,— First time they auction

శ్రీ టి నాగిరెడ్డి — అది కూడ చేసినట్లులేదు. first time కూడ చేయలేదు

శ్రీ ఆర్ మహానంద — Auction లేకుండా ఎక్కడో కాకినాడ వారికి జమీందారులకు, హైదరాబాదులో ఉండే వారికియిచ్చే బదులు స్థానికంగా ఉండే వారు, cooperative basis మీద మాకు యివ్వాలని కోరుతూ ఉంటే. గవర్న మెంటుకు కావలసినంత లాభం ఉంటే ఎందుకు గాను forgo అవుతున్నారు.

Sri B V Gurumurthy — As I said I will find out all the details At the moment I do not have the information and I will circulate

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) — మరొక information కూడ తెప్పించండి. ఇంతవరకు లెస్సీలు ఎవరైన work చేయకుండా ఊరికనే licence పొంది ఉన్నారా, పని చేస్తున్నారా అనేది కూడ కావాలి.

LOCATION OF MUNICIPAL HIGH SCHOOL IN PARK IN TIRUPATHI

1392—

* 1557 Q —Sri A Eswara Reddy —Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether it is a fact that there is a park in Tirupati named after late Sri Subbarama Reddy Garu, ex-Municipal Chairman of the Tirupathi Municipality, Chittoor District,

(b) whether it is a fact that the above park has been neglected since five years and buildings are being constructed for locating a Municipal High School, thereby depriving the amenity to the pilgrims and the public, and

(c) whether the Government will take steps to instruct the Municipal authorities to keep the park in good condition so that it will be useful for the public ?

Sri N Chenchurama Naidu —(a) Yes, Sir.

(b) The park is being maintained by the Municipality and daily newspapers in Telugu and English are also being issued to the public for reading in the park. A radio is also provided in the park which is operated daily Four sheds have been constructed in the park for the use of Municipal Elementary School and High School due to dearth of accommodation As the plants and crotons have been destroyed due to stamping by school children, the park represents a neglected appearance

(c) Government have issued instructions to the Municipality to acquire separate land immediately and shift the sheds to the land to be acquired

Sri G Sivayya —It is a fact that there is pressure for the land, Sir Inspite of it whether the Government is aware that there are about 20 acres of land available on the western part of Tirupathi town for the public purposes Whether they will acquire the land for the purpose of schools etc —the Municipal Administration,

శ్రీ ఎన్. చెంచురామనాయుడు.— మునిసిపాలిటీవారు acquire చేసి proposal start చేశారు Sub-collector దగ్గర pending గా ఉన్నాయి త్వరగా action తీసుకొని ఆ sheds కూడ లేకుండా చేసి పార్కు యథాప్రకారంగా

maintain చేయాలని instructions issue చేశాను. వాళ్ళు action తీసుకుంటున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అక్కడ lands ఉన్నాయి. ఆ lands గవర్నమెంటు ఆఫీసర్లు వాళ్ళ వాళ్ళ పేర, భార్యల పేర వ్రాసుకొని యివ్వడానికి వీలు లేదు అని వ్రాస్తున్నారు అది కాస్త లోపలికి వెడితే గాని ఆ సమస్య ఏమి బైటికిరాదు. ఎక్కడా స్థలం లేదు అది విచారిస్తారా? రెవెన్యూ వారు వీరు కలిసి ఆలోచిస్తే గతి ఉన్నది గాని లేకపోతే లేదు.

శ్రీ ఎన్ చెంచురామనాయుడు — Information లేదు Information యిస్తే విచారిస్తాము

శ్రీ ఎస్ వేమయ్య — అక్కడ sheds ఉన్నవని మంత్రిగారు చదివినట్లుగా వినబడుతున్నది అంతే-ఇంతకుముందు కొంతమంది యిళ్ళు sheds వేసుకొన్న పేదవాళ్ళు ఉంటే వాటిని పెరికి వేయాలనా? లేకపోతే వాళ్ళకు ఏదైనా aletrnative sites చూపించకుండా చేస్తున్నారా? ఈ మధ్య మాకు కూడ తెలిసినది అదే placeలో కొన్ని sheds పేదవాళ్ళు వేసుకొని ఉంటే merciless గా పెరికి వేయడం జరిగిందని తెలిసినది అది నిజమేనా?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు — పార్కులో బీదవారు ఎవరూ sheds వేయలేదు Elementary school కు 2 షెడ్స్, High school కు sheds వేయబడినాయి అది shift చేసారు

PUBLICATION OF STATE ADMINISTRATION REPORT IN TELUGU

1393—

* 3366 Q —Sri Badrivishal Pitti (Maharajagunj) —Will hon. the Chief Minister be pleased to state

(a) whether any proposal is under consideration of the Government to publish the State Administration Report in Telugu; and

(b) if not, the reasons therefor?

Sri K Brahmananda Reddy —(a) Govenment have already issued orders to publish the Telugu version of the State Admintration Report in addition to the English version thereof from 1966-67 and *onwards*

(b) Does not arise

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - ఇదివరకు తమ ముందు raise చేశాను. ఆ Administrative report Andhra Pradesh October 1953 నుంచి ప్రారంభం అయితే వారు 1956 నవంబరు ప్రారంభం అయినట్లు వ్రాస్తున్నారు. Constitution question ఆలోచించినా, legal గా ఆలోచించినా, administrative గా ఆలోచించినా 1953 October ఒకటినుంచి వచ్చినది. ఆ తేడా తమరు చెపుతాము అన్నారు. ఆ issue వచ్చినది కనుక ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పుతారు అని అడుగుతున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—Andhra Pradesh 1956 లో వచ్చినది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Andhra Pradesh 1956 కాదు Andhra State అనేది Andhra Act క్రింద 1953 లో వచ్చినది. Andhra Pradesh Act లో- Andhra State is called Andhra Pradesh అన్నారు. Continuation of Andhra is Andhra Pradesh పేరు మాత్రం మొదటి నుంచి మార్చారు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —కనుక్కుంటాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —కనుక్కోవడం అంటే చాలాగుంరం పోతున్నది I have to protest, Sir

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —Legal గా Andhra Pradesh state is a continuation of Andhra State అంటారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అది కాదు. నేను చెప్తాను వినండి Andhra State Act

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —తరువాత మాట్లాడుకుందాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —నేను స్వంతంగా మాట్లాడేది ఏమి లేదు. It is not a thing between Brahmananda Reddy and myself

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అది లీగలా? అట్లా చేయాలనేదేగా point ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —నన్ను అడుగుతారు ఏమిటి, Act లో ఉంటే? I have got strong position That is why I am not going to yield on that point

Sri K Brahmananda Reddy — If he has got a strong position we have no objection to yield

శ్రీ టి నాగిరెడ్డి —అధ్యక్షా, ప్రభుత్వానికి పోలీసు ప్రధానమైన భాగం. ఏ ప్రభుత్వం అయినాసరే- ప్రభుత్వాలు పోలీసువారి మీద ఆధారపడి వుంటాయి, ప్రతిసారీ వచ్చేదికూడా అలాంటి పోలీసుపై చర్చ చాలా ప్రధానమైన చర్చ. అందులో ఈ సంవత్సరం అత్యంత ప్రధానమైనదని ముఖ్యమంత్రి గారిచ్చిన బడ్జెటు ఉపన్యాసం చదివినా, ఈనాడు వారు పోలీసు డిమాండును ప్రవేశ పెడుతూ ఈ రాష్ట్రంలో పోలీసు సంఖ్యను పెంచవలసిన అవసరం వుందని వారిచ్చిన తీర్పు ఆ తీర్పుననుసరించి ఇచ్చిన బడ్జెటు అంచనాలు చూసినా ఈ పోలీసు శాఖపై చర్చ ఎంత అవసరమో తెలుస్తుంది దేశంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు ఈ నాడు గందరగోళ పరుస్తున్న తరుణంలో వీటన్నింటిని పోలీసు బలగంతోనే రక్షించగలుగుతామనే మనస్తత్వం ఏర్పడిన ప్రభుత్వానికి పోలీసు డిమాండుకు మించిన డిమాండు మరొకటి లేదు ఈ నాడు ఏర్పడిన ఆర్థిక, సాంఘిక రాజకీయ పరిస్థితుల గందరగోళం నుండి బయటపడటానికి ఈ గందరగోళంలో నూతనంగా ఏర్పడుతున్న గ్రామాల్లో భూస్వాముల మనస్తత్వాన్ని జాగ్రత్తగా ఆలోచన చేసుకోవటానికి నిరాకరించే ప్రభుత్వం, లేదా వారికి అండగా నిలచితీరాలి అని ముందే నిర్ణయించుకొన్న ప్రభుత్వం పోలీసుమీద తప్ప యింకొకరిమీద ఆధారపడటం వారికి సాధ్యంకాదు ఆ విషయం ప్రప్రథమంగా చెప్పటం మంచిది. ఈనాడు గ్రామాలలో జరుగుతున్నంత ఫ్యూడల్ రిప్రెషన్ అనేది గత 20 సంవత్సరాలలో ఎన్నడూ జరగలేదు అది పెరుగుతున్నదని వాస్తవంగా కనబడుతున్నది రకరకాల వార్తలు మనం వింటున్నాము ఒక గ్రామంలో ఎవరినో తగుల పెట్టారని ఒక సభ్యుడు చెప్పారు. గ్రామాంలో వ్యవసాయ కూలీలమీద బీద రైతులమీద జరుగుతున్న దాడులను ఈనాడు పెరుగుతున్న సంఖ్యను దృష్టిలో పెట్టుకొంటే ప్రభుత్వం ఒక విషయం అంగీకరిస్తుందో లేదో నాకు తెలియదు.

Any sociology student who goes deep into the problem will understand, will try to uuderstand, that this is a problem of sociology, that this is a proolem of economic relations, and that this is a problem which is forcing itself into the political life, due to certain existing modes of production

దీనిని అర్థం చేసుకోకుండా ఈ సమస్యను పరిష్కారం చేయటానికి ప్రయత్నం చేసే ప్రభుత్వం గందరగోళం సృష్టించగలుగుతుంది కాని శాంతి భద్రతలు కాపాడగల్గుతుందనేది పచ్చి మోసం అని మొదటే చెప్పాలి. ఎక్కువ సమయం లేదు కనుక కొన్ని విషయాలు సభముందు వుంచటం చాలా అవసరం అని భావిస్తున్నాను కమ్యూనిస్టువారిమీద ఎలాంటి వార్తలను ఈనాడు ఏ ఉద్దేశంతో పత్రికలో ఫోకస్ చేయటానికి ప్రయత్నిస్తున్నారు! నేను వచ్చినటువంటి cuttings అన్నీ తీసుకురాకుండా ప్రధానమైనటువంటి మూడు మాత్రం తీసుకొని వచ్చినాను చూపించటానికి Just to give your an idea of what type

of falsehood is being focussed before the public ఇప్పుడు పార్వతీపురం agency లో నక్సల్‌బరీ ఉద్యమం ప్రారంభించాము మేము కాబట్టి ఒక ప్రమాదమైనటువంటి ప్రచారం సాగిపోతున్నది సత్యాసత్యాలు గురించి చూడాలన్నట్లయితే, ఆంధ్ర ప్రభ 1967 అక్టోబరు 26 తారీఖున head lines తో ఒకరు ఇచ్చినటువంటి ఒక ప్రధానమైనటువంటి విభాగాన్ని 2 columns ప్రకటించింది. ఏమిటి! 'దీంట్లో కాంగ్రెసు కార్యకర్తలను అనేకమందిని వచ్చేటటువంటి పంట కాలానికి ముందుగానే చంపివేయాలని అతివాద కమ్యూనిస్టులు సిద్ధమై ఉన్నారట' (No 1) ఆయన ప్రకటించి యిప్పటికి దాటిపోయింది కాలము అతివాద కమ్యూనిస్టులు సిద్ధమైనటువంటి కమ్యూనిస్టులు ఎంతమందిని చంపారని అడుగుతున్నాను నేను ఇది ప్రకటించిన తరువాత ఇద్దరు కమ్యూనిస్టులను పట్టపగలు తుపాకులతో కాల్చి చంపినారు అని నేను ఆరోపణ చేస్తున్నాను We must know the truth, the fact about it అట్లాగే వీరి చేతుల లో దాదాపు 30 మంది, 40 మంది రైతులు నిహతులు అయినారని, వీరు లూటీ చేయని ఇల్లులేదని వారు తెలిపారట 30 మంది, 40 మంది నిహతులు అయినారని ఒక వ్యక్తి ప్రకటిస్తే, a responsible paper like Andhra Prabha దానిని feature చేసి ప్రకటించిందంటె నాకు ఆశ్చర్యం అవుతున్నది కమ్యూనిస్టులు నెక్సల్‌బరీ సృష్టిస్తున్నారు అనేటటువంటి వాతావరణాన్ని creat చేయాలన్నట్లయితే, పచ్చి అబద్దాలు చెప్పితే తప్ప అటువంటి వాతావరణము create కాదు కమ్యూనిస్టులమీద, నల్లేరుమీద బండి నడిచినట్లుగా, ఈనాడు law and order పేరుపెట్టి పోలీసు దౌర్జన్యాన్ని మొత్తంగా ఈనాడు సాగించాలన్నట్లయితే ఈలాంటి పచ్చి అబద్ధాలను ప్రచారంచేసి ప్రజలలో ఒక వాతావరణాన్ని సృష్టిస్తేగాని అది సాధ్యంకాదు అని కొందరు చేస్తున్నటువంటి దుర్మార్గమైనటువంటి పని ఈ పనికి గోయింకాగారి పత్రిక పూనుకొన్నది అంటె, దీనిని ప్రకటించడం ద్వారా, నాకు ఎవరు ఈనాడు law and order break చేస్తున్నారు అనే ప్రశ్న వస్తున్నది. Law and order is not being broken by the Communists. false news ప్రకటించి ఒక వికృతమైనటువంటి వాతావరణాన్ని సృష్టించి, తద్వారా అక్కడ బాధ పడుతున్నటువంటి ప్రజలమీద ఆ ప్రజల యొక్క న్యాయమైన హక్కులమీద ఈనాడు దాడిచేయడానికిగాను, పోలీసులను తోలడానికిగాను ఈనాడు చేస్తున్నటువంటి బ్రహ్మాండమైనటువంటి ప్రచారము ఇది అట్లాగే ఇవన్నీ ఎక్కడ జరుగుతున్నాయట, అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకులైన శ్రీ సుందరయ్య, నాగిరెడ్డి ఆ ప్రాంతాన్ని తరుచు, కనీసం మూడు మాసాల కొకసారి అయినా సందర్శిస్తున్నారట. అంటె దీని అర్థం, అక్కడ జరుగుతున్న లూటీలు, ప్రతి ఇల్లు లూటీ చేశారట, అక్కడ 30 మంది, 40 మంది రైతులను చంపివేశారట వీళ్ళందరికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారంటే, నాగిరెడ్డి, సుందరయ్య నాయకత్వం వహిస్తున్నారు ఇదిగో నక్సల్‌బరీ తయారవుతున్నదని చెప్పారు. I would not have brought this before the floor of the House. ఎందుకంటె ఇది పచ్చి అబద్ధమని ఎవరికైనా తెలుస్తుంది కాని అంతటితో ఊరుకుంటే బాగుండేది ఏదో పత్రికలలో వచ్చింది పోనీ

తెమ్మని అనుకొనేవాడిని కాని another responsible paper of late has published another instance అది ఆంధ్ర పత్రిక, ఆంధ్ర పత్రిక ఫిబ్రవరి 19 తేదీన head line మీద ఒకటి వేశారు అధ్యక్షా, ఆంధ్ర దేశములో కమ్యూనిస్టు పార్టీ ఉన్నా కాని ఒరిస్సాలో కమ్యూనిస్టులు ముస్లిములను లూటీ చేస్తున్నారని ఈ ఆంధ్ర పత్రికకు ఎట్లా తెలుసునో నాకు తెలియదు. ఒరిస్సాలో ముస్లిములను లూట్ చేయగలిగిన కమ్యూనిస్టులు ఎవరు ఉన్నారో నాకు తెలియదు. అయినా, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక వారికి ఈ నాడు కన్పించిందేమి? "ఒరిస్సానుంచి దొంగతనంగా వస్తున్నటువంటి Marxist communists శ్రీకాకుళం జిల్లాలో బలాన్ని బలముతోనే ఎదిరిస్తారనడం ఇది it is a creation of fantasy మీరు కొన్ని పుస్తకాలు చదివారో లేదో, దాంట్లో వరుసబెట్టి stories ఉంటాయి అన్నమాట; horror stories. అవన్నీ అబద్ధమని మనకు తెలుసు చదివే వారికి మాత్రం కొంచెం భయం అవుతుంది, గుండె కొట్టుకుంటుంది నాకుకూడా కొంచెము గుండె కొట్టుకుంటుంది. Birds అని నేను ఒక కథ చదివాను, అది సినిమా కూడా వచ్చింది చూస్తామని అనుకొంటిని, కాని నేను చూడకముందే పోయింది Mervellous thing fantasy కాని, it increases the heart beat ఇక్కడ అలాంటి fantasy ఒకటి create చేశారు అట్లాగే ఇక్కడ ఒక senior officer ఆంధ్ర పత్రిక విలేఖరులకు చెప్పారట, ఏ senior అధికారి ఈ నాడు politics on interfere అవుతున్నాడు అని అడుగుతున్నాను And Iam going to worn the Government if you are going to make your senior officials as Politicians, I will worn you it will be most dangerous even to you in the long run to come who is the senior official that has given this news that Orissa Communists have entered Parvathipuram Agency, they are giving the lead--- as if Andhra Communists are in capable of giving a lead We are capable of it We don't want the help of Orissa Communists for that And those Orrissa Communists, it seems, are bringing arms అధ్యక్షా, అక్టోబరులోనే మేము తుపాకులను పట్టామని అక్టోబరులోనే 30,40 మందిని చంపివేశామని ఒక మహానుభావుడు చెప్పితే, దానిని తాటికాయంతటి అక్షరాలతో heading ఇచ్చి పత్రికలలో వేస్తే, police official ఎవడో ఒకడు బయలుదేరి ఇక్కడ ఏదో ఒరిస్సావాళ్లు వస్తున్నారని చెప్పి ఇక్కడ ఈ senior అధికారి చెప్పాడట మేము ఇంకొక ఆరు నెలలు ఆలస్యము చేసి ఉన్నట్లయితే, ఈ ప్రాంతము మనకు దక్కకుండా పోతుంది అని ఎక్కడికి పోతుంది, ఇది చైనాకు పోతుందా ఎక్కడికి పోతుంది ఈ ప్రాంతము? పాపము ఒక senior అధికారి వచ్చి అది కాపాడాట, ఇలాంటి fantastic nonsense తీసుకవచ్చి పత్రికలలోకి అందించి ఈనాడు వికృతమైనటువంటి వాతావరణాన్ని సృష్టించి, తద్వారా law and order ను break చేస్తున్నటువంటి నేరము నేను ఈ నాడు ఈ వికృతమైనటువంటి పోలీసు అధికారిమీద పెట్టదలచుకున్నాను. మరొకరిమీద కాదు అలాంటి statements వరుసబెట్టి last time నేను protest చేశాను ఈ పోలీసు అతను ఎవరు? నాగిరెడ్డి, సుందరయ్య అక్కడికి వెళ్లి ఇది create చేస్తున్నారని పత్రికలో

ఇచ్చినారు అనాడు ఇచ్చినటువంటి వార్తలనుబట్టి, why do you allow these police officials to publish false things? and here is another police official who wants to tell me that Andhra Communists are in capable and so Orissa Communists are coming and they are creating some thing అట్లాగే Hindi పత్రిక ఉన్నది వరుసగా ఒక వాతావరణం create చేయడానికి గాను ప్రతి ఒక్కరు ఎట్లా try చేస్తున్నారో చూడండి This is a serious matter on a very responsible political party and if we want to take a decision, we do not hide it, we have never hidden decisions of this nature We have got our politicle programme We are working on it ఈయన ఏమన్నాడు a feeling of insecurity prevails among the land lords and the Shavukars in the Agency area in the Villages in Srikakulam district ఎంత ప్రేమండీ షావుకార్లు, land lords అంటే వాళ్లు కాల్చి చంపితే, గిరిజనులకు ఎవరికీ insecurity లేదట ఈనాడు గిరిజనులమీద కేసుల మీద కేసులు బనాయిస్తే, గిరిజనులకు ఎవరికీ ఈనాడు insecurity లేదు, గాని అక్కడ ఉండే కొద్దిమంది షావుకార్లకు insecurity అట ఆ కొద్దిమందికి వచ్చినటువంటి insecurity మీద వీరికి కలుగుతున్నటువంటి ఆందోళన చూస్తే, they are not bothered as to what is happening to the mass of the people in that area అయిన ఇది కొంచెము responsible పత్రిక కాబట్టి truth would not be hidden in the mass of words that he has tried to create అంత communists మీద నేరారోపణ చేసి అక్కడ ఉన్నటువంటి భూస్వాములు ఇచ్చినటువంటి వార్తలను ప్రకటనచేసి all the same he would not hide the truth He says "Tension in the area has been mounting after the instance of the Revudi Village where two persons were shot dead in October " అది ఎక్కడనో ఒక చోట ఇలా ఇరికించి వేశారన్నమాట మొత్తము glaring instance ఇది, మధ్యలో ఎక్కడో 2 persons shot dead వారిని చంపివేసిన తరువాత tension పెరిగిందన్నారు అంతటితోనే ఊరుకోలేదు Last లో వ్రాస్తారన్నమాట, కమ్యూనిస్టుల మీద పెట్ట వలసినవన్నీ పెట్టి Basically the preent tension springs from an agrarian problem What is the agrarian problem? The hill land passed on to the Land Lords slowly either because the Harijans could not redeem the mortgages or because the land-lords exploited the illiteracy of the Girijans and now show documents in their favour Truth అదికాదు అయితే దీనిని దాచిపెట్టినావు లోపల నగదుచేసి ఎక్కడో మధ్యలో దానిని కన్పడనీయకుండా చేశావు But the most important thing is కమ్యూనిస్టులు అక్కడ ఏదో కొండలలో ఏదో చేస్తున్నారు. అని ప్రమాదమైన ప్రచారం చేశావు దానికి గాను సైన్యాన్ని పంపమని, దానికిగాను బ్రహ్మాండమైనటువంటి పోలీసు సిబ్బంది పెడుతున్నామని, దీనినంతా సరిచేసుకోడానికి లూటీలు జరిగినాయని, అధ్యక్షా, అసలు కమ్యూనిస్టు mode of technique కూడా ప్రభుత్వం వారు కొంచెం నేర్చుకోవాలి. ఇప్పటికీ ప్రభుత్వానికి అర్థం కాకపోతే then I will be extremely sorry for that అసలు కమ్యూనిస్టు mode of technique అర్థం చేసుకోకుండా వారి మీద అపద్దాలు ప్రచారంచేస్తే

అది భూఫిరంగు మాదిరి ఎదురు కొడుతుంది, ఇప్పుడు కాకపోవచ్చు. Communists do not believe in things like looting of shandies If you want to say that communists have done it, say so, I am not bothered about it, because falsehood will never become truth in the long run and that will boomrang నేను అడుగుడునా? లూటీ చేయడానికి కమ్యూనిస్టు కారణం అని చెబుతున్నారు అయితే లూటీ చేసిన వ్యక్తికి సామానుతో పట్టుకోండి లేదా అయితే అది create చేసి ఒకరిని పట్టుకోవచ్చును ఒకడి నెత్తిన బుట్ట పెట్టి వీడు లూటీ చేశాడని ముఖ్యమంత్రిగారిని నమ్మించి తప్పుడు కేసులు పెట్టుతారు ఆంధ్ర దేశంలో 3500 మీద కేసులు నడుస్తున్నాయి అవి 10 వేలు అయినా I am not at all responsible I am not least bothered సుధీర్ రెడ్డిగారు మంచివారై మేము చెడ్డవారమై మా మీద కేసులుపెస్తే—In no way is the Communist party bothered, because we are confident the truth will certainly go into the people in the days to come I must tell them openly that we are living in a fool's paradise It is not so My only point is నేను open enquiry పెట్టమన్నాను ప్రభుత్వ ప్రతిష్టకు అడ్డము, అంగీకరించము అన్నారు ఆనాడు రామచంద్రుడు, నిజం తెలుసుకొన డానికి వేగుల వాడిని పెట్టుకొన్నాడుట కాబట్టి మీకు సంబంధించిన వేగుల వాడిని పెట్టి ఆ పార్వతీపురం ఏజన్సీలో జరుగుతున్న ఘోరాలు, ఎన్ని ఇళ్లు తగులబెట్టుతున్నారో, ఎన్ని అన్యాయాలు చేస్తున్నారో, భూస్వాములుచేసే ఘోర నేరాలు ఏమిటో బయటకు తేవడానికి ప్రయత్నం చేయడం. కాని చేయరు, let the Government live on falsehoods I have no objection, but I mus tell ఇప్పటికే ఎన్నో కేసులు పెట్టారు భూస్వాముల మీద కేసులు లేవు. అన్నియూ కూలి వార మీద రైతుల మీద వీరు చేసేవి మాత్రమే పరమ దుర్మార్గం, భూస్వాములు చేసేవి కాదు ఇదే పద్ధతిలో అయితే you are going to create greater problem of law and order in the state than any body else మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు All parties must take the responsibility to maintain law and order Yes, Sir As the leader of the Communist Party, I do say I take the responsibility to maintain law and order, but at the same time, I must say I have got the right to agitate for justice to the people who are being done injustice With that right in my hand. I am prepared to maintain law and order But immediately we take that right, and in a place—a remote place, if anybody should say that forced labour should not be there, law and order is broken by whom?—not by the landlords, but by the communists who say that forced labour should not be there. Law and order అంటే ఏమిటో చూచుకోవాలి ముఖ్య మంత్రిగారు చేసిన ప్రకటనలు, తరువాత నేను అనుకొన్నది—ఇప్పుడు అయినా ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారేమోనని అనుకున్నాను. నల్లగొండ జిల్లాలో ఏమిజరుగు తోంది? నేను దృష్టాంతాల మీద దృష్టాంతాలు చెప్పాను ప్రభుత్వానికి నచ్చకపోవచ్చును. నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఇళ్లమీద దాడి చేసినది ఒక దృష్టాంతం చాలు—ప్రభుత్వన్యాయం ఎట్లాజరుగుతోందనేది ఆజిల్లాలో గత సంవత్సరం కొన్ని హత్యలు జరిగాయి. మా మీద జరిగాయి. వాటికి సంబంధించి

ఒక ప్రముఖ వ్యక్తిమీద కేసు ఉన్నది గాని ఆయన దొరకలేదు సంవత్సరం అయిన తరువాత దొరికాడు కాని ఆయన జైలుకు పోలేదు మరి పెద్ద వారు పోయి సబ్ జైలులో కూర్చుంటే ఎట్లా? అగౌరవం కాదా? అందుకని ఆయన దొరకగానే తీసుకపోయి టి బి హాస్పటల్‌లో పెట్టారు. నేను విన్నాను ఆయనకు టి బి లేదని టి బి హాస్పటల్‌లో చెప్పారట! ఆయన ఒకరోజు సబ్ జైలులోనే కూర్చుంటే మానభంగం జరుగుతుందో అంటే నైతిక విలువ లేని వాడికి జైలు అంటే భయమే దుర్మార్గాలు చేసి దుర్మార్గాలమీద జీవించాలని నిర్ణయించుకొని ఆ దుర్మార్గాలను యీ నాడు ప్రభుత్వంచేత సన్మార్గాలుగా చేయించు కొనే ప్రయత్నం యింతకంటే బట్టబయలు కావాలా? కమ్యూనిస్టు అయితే ఎక్కడైనా గిల్లుకుంటే మీరు, ఖూనీ కేసు పెట్టుతారు బి నరసింహా రెడ్డి కనబడుట లేదేమని ఎవరో అడిగారు కనబడటంలేదు We are not going to hide that fact వచ్చి అబద్ధాల కేసు పెట్టి నరసింహారెడ్డిని జైలులో పెట్టాలంటే ఎట్లా? మర్డర్ చేయడానికి ఉద్దేశించి ఎవరినో ఎక్కడనో చేసి కాల్చడానికి ప్రయత్నించిన వాడిలో ఆయన ఒకడట— Let the police complete their investigation తొందర ఎందుకు? నిజానిజాలు బయటపడనివ్వండి. భూస్వాములు స్టేటుమెంటు యిస్తూనే కమ్యూనిస్టుల మీద దాడి చేస్తారు కమ్యూనిస్టులు కంప్లెంటు యిస్తే భూస్వాముల మీద విచారణ జరుగుతుంది! ఒకరిమీద దాడి. ఒకరిమీద విచారణ! ఎక్కడి న్యాయం? భూస్వాములు చంపారు అంటే విచారిస్తాము అంటారు కమ్యూనిస్టుల మీద వస్తే అరెస్టు చేయి, జైలులో పారెయ్ అంటారు That is a very dangerous trend which is going on Can you stop it, I want to ask you If you cannot— and I know you cannot because the Government based on land lords, the Government based on monopolists— certainly it cannot go against them పాముదుర్తి బయ్యపురెడ్డిగాని, సుధీర్ రెడ్డిగాని చరిత్రకు ఎక్కిన ఘనులు వారిని గురించి ప్రభుత్వం దాచిపెట్ట దలచుకొన్నా దాగదుకదా? నేను ఎన్ని చెప్పినా లాభం లేదు. కాని ఒక్క విషయం కమ్యూనిస్టులకు సంబంధం కానివి చెప్పాలి పోలీసులది మరొక విషయం చూడాలి. కమ్యూనిస్టుల మీద ప్రారంభం అయినది జనసామాన్యం మీదకు పోతోంది ఈ dangerous trend మీరు అంగీకరిస్తారా? అంగీకరించరు. నా జిల్లా తీసుకొంటాము. One district is enough అనంతపురంలో శర్మ అనే హోటలువానిని నిష్కారణంగా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌లో చావగొట్టి తరువాత అతడు హాస్పిటల్‌లో చచ్చిపోతే దానిమీద విచారణ జరిగితే ఆ విచారణలో ఏమి జరిగిందో బయటపెట్టకుండ తొక్కివేస్తున్నారు. కారణం ఏమిటి? ఒకరిద్దరు పోలీసువారి మీద కేసు పెట్టితే పోలీసు డిపార్టుమెంటుకు అమర్యాదా? అప్పుడు అనంతపురంలో రెండు ఖూనీలు జరిగి గ్రామం అంతా తల్లడిల్లిపోయింది సాయంత్రం 7 గంటలకు నట్టనడిబజారులో pre-planned గా ఒక మర్చెంట్‌ను ఖూనీ చేశారు. పట్టుకోలేదు. మరొకదినం మళ్లీ సాయంత్రం 7 గంటలకు రద్దీగా ఉన్న బజారులో చాల pre-planned గా successful గా

రెండు ఖూనీలు చేశారు. గ్రామం దద్దరిల్లిపోయింది. పోలీసువారికి అడ్డంలేకపోయింది. ఈ గుండాలను అడిగే దిక్కులేకపోయింది. అక్కడి విచారణ వచ్చింది. ఊరంతా గాబరాపడిన తరువాత ఏమి అవుతుంది? వాస్తవం పోలీసువారు యీ ఖూనీలకు కారణం అని తెలుసు. ఆశ్చర్యం! maintenance of law and Order— అన్నారు! ఎప్పుడయితే పోలీసుస్టేషన్సులో యీనాడు అత్యాచారాలు జరుగుతుంటే ప్రభుత్వం డిపార్టుమెంటల్ హెడ్స్ దాచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారో అప్పుడు పోలీసులో క్రిందివారిలో నీతినియమాలు రద్దుఅయ్యే ప్రమాదం ఉన్నది. మీరు జాగ్రత్తపడతారా? లేదా పడితే మంచిది. పోలీసులు చీఫ్ జస్టిస్‌ను ఎట్లా అవమానపర్చారన్నది మన రత్నసభాపతిగారు చెప్పారు. మాకు జ్యుడిషియరీకి ఏమీ కొట్లాటలు పెట్టవద్దు అన్నారు. నేను పెట్టదలచుకోలేదు. I am not interested in that. కాని యీ సిరీస్ ఆఫ్ ఇన్సిడెంట్స్ చూడండి— ఈ శర్మకేసు, యీ ఖూనీలు, ఈ పోలీసువారికి సెషన్స్‌కోర్టు జడ్జికి ఏదో తగాదావస్తే ఆ సెషన్స్‌కోర్టు జడ్జి యీ తగాదాలో మీరు చెప్పిన మాట వినలేదని— చీఫ్ జస్టిస్ అనంతపురం పోతే గార్డును ప్రొవైడ్ చేయమని సెషన్స్ జడ్జి వ్రాస్తే, చీఫ్ జస్టిస్‌కు గార్డ్ ప్రొవైడ్ చేయటానికి పోలీసులు నిరాకరించారు. అహంకారం పెరిగి, బలిసి యీనాడు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయవలసినటువంటి యీ ఫోర్స్ యీనాడు అన్‌లాఫుల్ యాక్టివిటీస్‌లోనికి దిగుతున్నది సుమా— కనీసం ఇప్పుడైనా మీరు గుర్తిస్తారా అని అడుగుతున్నాను. When once things happen in the wrong way, it continues to go in the wrong way only. కుంటిమద్ది అని ఒక ఊరు ఉంది. తరిమెల గ్రామం జాతీయ ఉద్యమంలో చేరకముందు యీ కుంటిమద్ది గ్రామం జాతీయ ఉద్యమానికి పేరుపొందిన గ్రామం. ఆ కుంటిమద్ది గ్రామంలో బెల్లంకొండ నారాయణ అని ఒక పురాతన కాంగ్రెస్‌వాది ఉన్నాడు. ఆయన యీనాడు సర్వోదయానికి సంబంధించినవాడు. ఆయన మీద పోలీసువారికి, రెవిన్యూ అఫీషియల్స్‌కు కోపం వచ్చిందట. రాత్రికి రాత్రి ఇంటికి వెళ్లి నిద్రపోతున్న వానిని లేపి బెడతిట్టి చేతులు కాళ్లు కట్టేసి జీపులో పారేసి పోలీసు స్టేషన్‌కు తీసుకుపోతావా? ఆయన చేసిన నేరం ఏమి? వారు కమ్యూనిస్టులా? మీరు తప్పుడుగా కమ్యూనిస్టుల మీద ప్రారంభిస్తే? సిద్ధారెడ్డిగారి మీదికి మొన్న వచ్చింది. బెల్లంకొండ నారాయణ మీదకు యీ దినం వచ్చింది. వరుసపెట్టి యీ గుండాయిజమ్ పెరిగిపోతున్నది. దీనికి పోలీసులు కూడ కారణం అనే సంగతి మీరు అంగీకరిస్తారా? అంగీకరించరు. మీరు ఎందుకు అంగీకరిస్తారు? విజయవాడలో అద్దేపల్లి ప్రభాకరరావు అనే అతనిని థర్డ్ పోలీసు స్టేషన్‌వారు కానిస్టేబుల్స్ అరెస్టు చేశారు. పోలీసు స్టేషన్‌లో పెట్టుకొన్నారు. చావబాదారు. 29 వ తేదీ అతనిని తీసుకువెళ్లి సబ్‌జైలులో రిమాండ్ చేశారు. 4 వ తేదీ ఆయనవెళ్లి హాస్పటల్‌లో చచ్చారు. ఎంక్వయిరీ చేయిస్తారా? Are the Police Stations the torture chambers, I want to know. అసలు యీ ఖూనీస్వాములకు కళ్ళు కనపడుతున్నాయా? విజయవాడపట్టణంలో విద్యాధరపురం ఏరియాలో క్వారీకి ఎదురుగా ఉన్న కొద్ది పాకలను ఒక మహానుభావుడికి తనకు పాకలు అడ్డం

...స్తున్నాయని వాటిని తగులబెట్టించి లూటీ చేయించారు ఎక్కడా కాదు, విజయవాడ ప్రాంతంలో — How does it happen and what action has been taken? Has he been arrested and remanded for one hour? You cannot do it This Government has no guts to go and do it against him పేదవాడైతే అప్పటికప్పుడు వాడిని తీసుకువెళ్లి చితకబాది చేసేవారు మన మంత్రిగారి జిల్లానే తీసుకొందాము నాగిరెడ్డి జిల్లాను మంత్రిగారి జిల్లాను తీసుకోవటము మంచిదే లా అండ్ ఆర్డర్‌కు నేను ఎంత బాధ్యుడనో మంత్రి గారు కూడ అంత బాధ్యతగా ఉండాలి కదా వారి జిల్లాలో సత్తెనపల్లి తాలూకాలో కంచలవారిపాలెం గ్రామంలో జనవరి 68వ సంవత్సరంలో కొంత మంది (వారు కాంగ్రెసువాళ్లని నేను చెప్పను, కావచ్చు, కాకపోవచ్చు, అవునని మావాళ్లు అంటున్నారుగాని, నేను అనదలచుకోలేదు) కొంతమంది గాంగ్‌స్టర్స్ అంటాను — వారు ఆ ఊళ్ళో బయలు దేరి కొన్ని ఇల్లు తగులబెట్టారు కొన్ని ఇళ్లు లూటీచేశారు కొంతమందిని చావబాదారు, ఇద్దరికి చాలా సీరియస్‌గా దెబ్బలు తగిలాయి. బహుశా మంత్రిగారు చెబుతారు—వాళ్లు రాక్షసులు ఇదంతా జరిగిపోయింది అని—కథలల్లుతారు ఇదివరకు, ఎవరో నెత్తి మీద బుట్ట పెట్టుకొని పాము పెట్టుకొన్నట్లు, జేబులో పాయిజన్ సీసా పెట్టుకొన్నట్లు యీ రెండూ తీసుకువెళ్ళి ఎవరినో చంపడానికి పోతుంటే, ఎవడో పట్టుకొన్నట్లు ముఖ్యమంత్రిగారు కథ అల్లారే అటువంటి కథను ఇక్కడకూడ అల్లవచ్చును, నేను కాదంటానా? కథల్లటానికి చేతనైన వాడిని కవిత ఎక్కువగా వచ్చిన వాడిని— నేను అడ్డుకోలేనుకదా నాకు రాదు ఆ విత్వం నాకు ఉన్నదేదో ఉన్నట్లు మాట్లాడటం వస్తుంది. ఈయన బ్రహ్మాండముగా ఆ ఊళ్లో ఇంత దౌర్జన్యం చేస్తే ఆ ఆఊళ్లో జనానికి ఏమైనా గవర్నమెంటువారు, పోలీసువారు రక్షణ ఇచ్చారా అని అడుగుతున్నాను ఇవ్వరు కనుకనే వరుసపెట్టి మనం చూచినట్లయితే, శ్రీకాకుళం, అనంతపురం, విజయవాడ, కృష్ణాజిల్లా హరిపురంలో అగ్రికల్చర్ లేబర్ మీద జరిగిన దాడి వరంగల్‌లో జనంగాం తాలూకా చెరియాల గ్రామంలో యీవీరపత్తి విరల్ చేసిన దౌర్జన్యం — ఇవన్నీ జరుగుతున్నాయి, ఈ వీరపత్తి విరల్ ఎవరు అనుకొంటున్నారో? డిఫెన్స్ ఫండ్ వసూలుచేసి తిన్న మహానుభావుడు వీరంతా దేశభక్తులు! వీరికి పోలీసు రక్షణ అట్లాగే ఉప్పరిపల్లి హత్య సందర్భంలో వరంగల్ నుండి లాయర్స్ చూసివద్దామని పోయారట. వారు కమ్యూనిస్టులుకారు ఈ లాయర్స్ పోతే "నీవు ఊళ్లోకి రావడానికి వీలులేదు" అని అక్కడ ఉన్న గాంగ్‌స్టర్స్ అడ్డుకొన్నారు. కాళోజీ, రామేశ్వరరావు, కేశవరెడ్డి, ప్రకాశరావు, ప్రతాపరెడ్డి, శాంతయ్య అనే లాయర్స్ పోతే ఆ లాయర్స్‌పైన దౌర్జన్యం చేసినారు ఈ పనులు జరుగుతున్నాయి మన సిద్దారెడ్డిగారిజిల్లా ప్రసిద్ధిచెందిన జిల్లా అక్కడ జరిగేదికూడ లంబాడీలమీదనే, రఘునాథపాలెంలో లంబాడీలు స్త్రీ పురుషుల మీద జనవరి 21, 22, వ తేదీ, 1968 నాడు జరిగినదాడి గురించి గవర్నమెంట్ ఏమి పట్టించుకొన్నది? These are all heart-burning facts Let me be

truthful about it అది కమ్యూనిస్టుల మీద చెప్పదలచుకొన్నారా? చెప్పండి నేను ఎక్కడా ఏమీ చేయలేదని అబద్ధం చెప్పదలచు కోలేదు ఎక్కడైనా కోపం వచ్చిన చోట్ల మా వాళ్లు ఒకటి రెండు గాడులు చేసి ఉంటే ఉండ వచ్చును నలుగురును తన్ని వుంటే తన్ని ఉండవచ్చు కాని, నేను అడుగు తున్నాను వరుసపెట్టి మీరు యీ కార్యక్రమాలను అసలు జరుపుతుంటే ఎట్లా? నలుగురిని చంపేశారు ఖమ్మంలో నలుగురిని చంపేశారు పార్వతీ పురంలో ఇద్దరిని చంపేశారు వరుసపెట్టి చంపుడు కార్యక్రమం ప్రారం భించారు, మొన్న తొండలూరులో చిన్న ఘర్షణ జరిగింది, ప్రొహిబిషన్, ఏదో చిన్నగా కొట్లాడుకొన్నారు దానిని ఏదో బ్రహ్మాండంగా చేశారు పెద్దది చేశారు మనుష్యుల్ని చంపినదానికన్నా అది పెద్దది అయింది. ఒక ఇంటిలోనికి వెళ్లి తుపాకీపెట్టి కాల్చి అదే తొండలూరులో ఆ కాల్చినవాళ్ళే మరో బ్రహ్మాండ మైన ప్రదర్శనలు జరిపి దానిమీద కవాతుచేసి, ఆ కవాతు సందర్భంలో చిన్న సంఘర్షణ జరిగితే యీనాడు దానిని పెద్దదిచేసి కొండంత చేస్తున్నవారు — ఆ చంపినదానిమీద మీకంత దృష్టి లేదు ఎందుకు? I should say this is the most dang'rous period that we are passing through There is no doubt about it I can see what types of danger we are facing internally, economically, sociologically etc A crise is existing in the country In this period landlords for the first time are raising their heads again and all those feudal types of exploitation have come back into the the village I see it in my own district, in the village of Pamadurthi The fact of the matter is the feudal landlords are raising their heads The danger is that. Will the Government agree and at least enquire and do Justice That is the only way that the situation can be saved It can be saved and law and order could be maintained if justice prevails as against landlords who are today raising their ugly heads again in every village in our State That is my warning to the Government I therefore request the Government that they do justice and whatever mistakes we commit, those mistakes can be rectified, if they are prepared to do this justice as against the landlords. ఇక్కడఉన్న ఎం. ఎల్. ఎ. పద్మావతమ్మగారు నేను చెప్పినదంతా అబద్ధం అని చెప్పినా సరే - ఆ పాముదుర్తి బయ్యపురెడ్డి చాలా సత్పురుషుడు అని ఆమె నమ్మించదలచుకొన్నా సరే-

శ్రీ టి చంద్రశేఖరరెడ్డి (అలంపూర్) — అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన పోలీసు బడ్జెట్‌ను నేను బలపరుస్తూ కొన్నివిషయాలు మీద్వారా ముఖ్య మంత్రిగారికి, యీ హౌస్‌కు తెలియజేయడం చాలా అవసరమని భావిస్తున్నాను. మనదేశంలో పోలీసులయొక్క జీవితస్థాయి చాలా తక్కువగా ఉంది దానికి మన ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోవటం కారణమని ముఖ్య మంత్రిగారు ఇంతకుముందు చెప్పి ఉన్నారు ఒక మామూలు కానిస్టేబులు జీవితం యీనాడు పోల్చి చూస్తే, గ్రామాదులలో, ఎక్కడైనా మంచి ప్రాజెక్టుల పరియాలలో మామూలు స్త్రీ రోజుకు సంపాదించుకొనే వేతనంకంటే యీ కానిస్టేబుల్ వేతనం తక్కువగా ఉంటున్నదని నేను భావిస్తున్నాను.

మామూలు కానిస్టేబుల్ జీవితాన్ని మనం నిజంగా అర్థం చేసుకోవాలంటే—అతడి పరిస్థితి, అతడి భార్యా పిల్లలు ముసలి తల్లిదండ్రులు ఉన్నట్లయితే—అతడు జీవించేది కూడా కష్టంగా ఉంటుందని అనుకొంటున్నాను ఈ కానిస్టేబుల్ యొక్క జీవితము మనం ఎంతవరకు వృద్ధిలోకి తీసుకురామో అంతవరకు ఈనాడు పరిస్థితి సక్రమంగా జరిగేదానికి అవకాశం ఉండదని అనుకొంటున్నాను. దీనివల్ల ఈనాడు ఏమి జరుగుతున్నది ? మన దేశంలో పోలీసులలో అవినీతి చాల పెరుగుతూ ఉన్నది పెరగడానికికూడ యిదే ముఖ్యమైన కారణం ఒక మానవుడు తన భార్యాపిల్లలను పోషించుకోలేని పరిస్థితిలో ఏ స్థితికి దిగజారి పోతాడు అనే విషయాన్ని నేను వివరంగా చెప్పవలసిన అవసరం లేదని అనుకుంటాను ఈ రోజు constable పరిస్థితి ఎట్లా ఉన్నది అంటే—ఏ గ్రామానికి పోయినప్పటికీ ఏ రైతు యింట్లోనో, ఏ పార్టీదారు యింట్లోనో భోజనం చేయవలసిందేగాని అతనికి వేరే వీలులేదు దానివల్ల ప్రజలతో అతనికి ఉండవలసిన నిజమైన సంబంధం ఏదైతే ఉన్నదో అది తెగిపోతూ ఉన్నది పోలీసు ఆఫీసర్లు కూడ ప్రజలకు తాము అధికారులము అని చెప్పి ఆ అధికారరూపేణ తమకు కావలసిన ద్రవ్యాన్ని ఏదైతే మన ప్రభుత్వంద్వారా వారికి రాలేకపోతూ ఉన్నదో ఆ తరుగును తీర్చుకొనేదానికోసం ఆ ఖాకి డ్రెస్, మనం యిచ్చిన రివాల్వర్లు, మనం యిచ్చిన రైఫిల్స్ చేతిలోపెట్టుకొని పల్లెటూళ్ళపైన దాడి జరపడం—అంటే ఒక మామూలు కేసును investigation చేయడంకోసం అక్కడికి అమాయకులైన ప్రజానీకాన్ని పట్టుకొని తీసుకొనిరావడం, custody లో పెట్టడం జరుగుతోంది పూర్వం మా దగ్గర తఫ్తీష్ అనే పదం వాడుతూ ఉండేవారు. తఫ్తీష్ అంటే ఏ విచారణ చేయవలసి యున్నదో దానిని మన ఆఫీసర్స్ యిప్పటి పద్ధతిపైన పెట్టుకొన్నారు, అమాయకులైన ప్రజానీకాన్ని తీసుకువచ్చి వారి చేతులకు సంకెళ్ళు వేయడం, తన్నడం, యిష్టంవచ్చినట్లుచేసి వాళ్ళ దగ్గర కొంత ద్రవ్యాన్ని వసూలుచేసుకోవడం, న్యాయాన్ని అన్యాయంగా, అన్యాయాన్ని న్యాయంగా చేసే పరిస్థితి ఏర్పడుతున్నది ముఖ్యంగా వారి ఆర్థికపరిస్థితి సక్రమంగా లేకపోవడమే కారణమని నేను అనుకుంటున్నాను. ప్రజల దగ్గరకు పోయిన తరువాత ఏ పద్ధతిప్రకారం వాళ్ళతో కలిసిఉండాలి, ఏ పద్ధతి ప్రకారం వాళ్ళతో సంప్రదించాలి, సాక్ష్యాలను ఏ పద్ధతిప్రకారంగా తీసుకురావాలి వాళ్ళకు ఎట్లా నమ్మకం కలిగించాలి అనే విచక్షణక్రింద officers లో చాలవరకు లేదని నేను భావిస్తున్నాను, ఒక సాక్షి కావాలంటే ఎవరినో పంపించి పట్టుకురమ్మని పోలీసుస్టేషన్‌లో కూలవేయడం తరువాత వారిపైన దౌర్జన్యం చేసో లేకపోతే యింకా యితర ఏదైన ఒత్తిడిద్వారానైనా సరే అతడితో నిజాన్ని, అసత్యాన్ని వాళ్ళ యిష్టంవచ్చినట్లు చెప్పించుకొనే అవకాశం కలిగిస్తున్నారు. వాస్తవంగా వాళ్ళకు యివ్వబడిన dress గాని, ఆయుధాలుగాని, ప్రజల రక్షణకోసం, ప్రజల సేవచేయడంకోసం వినియోగించడానికి యిచ్చి వీళ్ళను నియమించారో మరి ఎందుకోసం నియమించారో ప్రభుత్వం అనే విషయాన్ని వారు మరచిపోయే పరిస్థితికి వచ్చారు. ఈ మధ్యనే నేను భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో తిరిగివచ్చాను కొన్ని ప్రాంతాలలో Police Service చాల మంచి పరిస్థితిలోనే

ఉన్నది మన దగ్గరకూడ పూర్తిగా హీన పరిస్థితిలో ఉన్నదని చెప్పడానికి వీలు లేదు అనుకోండి కాని కొంతవరకు ఈ అధికారులు అపస్వార్థంతో [illegible] ఆ ఆయుధాలను ప్రెస్ లను దుర్వినియోగపరుస్తున్నారని చెప్పను. ఇప్పుడు. [illegible] investigation చేసే విషయంలో—నేను ఇంతకుముందు మనవిచేశాను థర్డ్ డిగ్రీ పద్ధతి ప్రకారంగా ఎవడేని దొరకనివ్వండి, తీసుకురావడం, కొట్టడం వాడని యిష్టం వచ్చినట్లు హింసపెట్టడం, వాడు ఏ నేరం చేయకపోయినప్పటికీ వాడితో ఒప్పించడం ఈ కేసుల విషయంలో నెలకు ఒకసారి, ఎన్ని కేసులు register అయినాయి, ఎన్ని కేసులలో విచారణ చేశారు, ఎన్ని కేసులలో శిక్షలు అయినాయని ఒక meeting జరుగుతుంది ఆ meeting లో నంబర్లు పూర్తి చూపించి దానికోసం వాడు నేరం చేసినప్పటికీ, చేయకపోయినప్పటికీ, అన్యాయంగా కూడ కొంత మందికి శిక్షలు యిప్పించడం ఈ పద్ధతిప్రకారం చేస్తూ వస్తున్నారు ప్రజలతో సంబంధం వీళ్ళకు ఎంతవరకు ఉన్నదని చూస్తే S P లు గాని యితర ఆఫీసర్ లుగాని గ్రామాలకు వెళ్ళినప్పుడు తాలూకా headquarters కు వెళ్ళినప్పుడు అక్కడ ఉండే ప్రజానీకంతో, వాళ్ళు పోయినప్పటికీ కూడ సంప్రదించడం తమ గౌరవానికి లోపం అనే సిద్ధాంతం పైన మాట్లాడుతూ ఉంటారు I P S Officer అయినంత మాత్రంతో, Police, S P అయినంత మాత్రంతో ప్రజలతో సంబంధం పెట్టుకోకుండా తమ యిష్టం వచ్చినట్లు తాము నడిపించడం అనేది సరైన మార్గం కాదు అని నేను అనుకుంటాను చివరకు ఒక M L A అయినా సరే—యిక్కడ మొత్తం House లో ఉండిన M L A లకు కూడ ఈ విషయం తెలుసు అనుకుంటాను—వాళ్ళకు ఏదైన సలహాలు చెప్పి దానికి ప్రయత్నం చేసేటట్లయితే వారు ఏమి అంటారు అంటే— ఇది administration విషయం మేము చూసుకుంటాము, మాకే యిదంతా తెలుసు. యిందులో మీరు జోక్యం కలుగజేసుకోవలసిన అవసరంలేదని నోటితో చెప్పకపోయినప్పటికీ వాళ్ళ ముఖ లక్షణాలను బట్టి వాళ్ళ మాటలనుబట్టి అది అర్థంచేసుకోనేదానికి అవకాశం ఉంటుంది ఏ పోలీసు ఆఫీసర్ అయినప్పటికి, ఎంత పెద్ద ఆఫీసర్ అయినప్పటికి ప్రజల రక్షణకోసం నియమించబడిన ఆఫీసర్లు కాబట్టి ప్రజల క్షేమం దృష్ట్యా ఎక్కడికైనా పోయినప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలతో కలిసిమెలిసి తిరిగి అక్కడి కష్టనిష్టురాలను చూసుకోవడం చాల ఉచితమైన విషయం. ఊరికే Paper పైన క్రింద Sub-Inspector వ్రాశాడు, Circle Inspector వ్రాశాడు పై నుంచి yes అని నేను ఒక చిన్నసంతకమూ, పెద్దసంతకమూ అని పెట్టి పంపించే సిద్ధాంతం పైన వీళ్ళు వ్రాస్తూ ఉంటారు. అది చాల బాధాకరంగా ఉంటుంది

Sri V K Rao .-- On a point of order, Sir Has the hon. Chief Minister any immunity to read a newspaper in this House, Sir ?

Mr Deputy Speaker — Newspapers are not to be read, but I know he has to take some reference, which hon Dr T S Murthy has given

Sri V K Rao — Will that not amount to reading? If he has any reference to make he has to refer it in his room' Sir

Mr Deputy Speaker — Not necessary.

Dr T S Murthy — It is not a newspaper, Sir That is a document in this respect

Sri C V K Rao — Whether the hon Chief Minister can read a newspaper in the House is the point

Mr Deputy Speaker — No one can read a newspaper

Sri C V K Rao — Kindly request the hon Chief Minister to put it in his bag

Sri T Nagi Reddy — He has no bag

Sri K Brahmananda Reddy — I am not reading the newspaper as such, Sir, but I am only looking at it (Laughter)

శ్రీ టి. చంద్రశేఖర రెడ్డి — Anti-Corruption department పద్ధతి ఎట్లా ఉన్నది అంటే- ఈ మధ్యనే నేను స్వంతంగా ఒక కేసులో యిక్కడ పోలీసు పెద్ద అధికారులతో కలిసి అక్కడ జరిగిన విషయాలను వారితో సవిస్తరంగా మనవిచేస్తూ వ్రాత పూర్వకంగా కూడ యిచ్చాను ఒక corruption charge లో Court లో case దాఖలు అయినప్పటికీ అధికారులు మేముచూస్తాము, దీనిలో Sub-Inspector ను transfer చేస్తే సరిపోతుంది అంటారు. నేను అడిగాను. Sub-Inspector ను transfer చేయడం అనేది మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక station నుంచి యింకో station కు చేయవచ్చు. ఒక corrupted Sub-Inspector ఒక ప్రాంతంలో లంచాలు తినేవాడు యింకో ప్రాంతంలో తినడు అనే నమ్మకం మీకు ఎట్లా ఉంటుంది దానికోసం మీరు ఏదైన చర్య తీసుకోవాలని అడిగితే, దానికి జవాబు A C D కి వ్రాస్తాము అన్నారు దాదాపు 6 నెలల పైన అవుతుంది ఆ Sub-Inspector ను ఆ ప్రాంతంనుంచి యితర ప్రాంతానికి transfer చేయడం తప్ప Anti-Corruption వాళ్ళు రావడంగాని, విచారణ చేయడంగాని జరగలేదు ఇట్లాంటి పరిస్థితిలో ఎట్లా జరుగుతూ ఉంటాయి? Anti-Corruption department లో కూడ అప్పటికప్పుడు లంచాలు తీసుకొన్న కేసులు తీసుకుపోయి చూపిస్తే పెద్ద అధికారులు వీటిని చెవులకు ఎక్కించుకోకనో లేకపోతే తమ department అనే అభిమానంతోను జాగ్రత్త తీసుకోకుండా కేవలం transfer చేయడం మాత్రం సరిపోతుందని అనుకోవడం అదంత సక్రమమైన పద్ధతి కాదు అని అనుకుంటాను ఈ పరిస్థితులలో M L A. లము అయిన మేము represent చేసినప్పుడు యిలా ఉంటే బీద ప్రజానీకం, ఎవరిపైన అయితే అన్యాయాలు జరుగుతూ ఉంటాయో వారు ఎవరిదగ్గరకుపోయి మొరపెట్టుకోవాలి ఎవరి దగ్గర చెప్పుకోవాలి పోలీసు సంస్థ అంటే మన రక్షణ కోసం ఉండిన సంస్థనా లేక మనపై అధికారం చెలాయించేదానికోసం ఉండినదా లేక మనను ఒత్తిడిచేసి వాళ్ళ యిష్టం వచ్చినట్లు నడచుకొనే దానికి వీలు ఉంటుందా? చెప్పండి. దాదాపు 40, 50 గ్రామాలకు ఒక Police Station ఉంటుంది. ఆ 50 గ్రామాలకు ఒక Sub-Inspector, 20, 25 మంది constables కంటె ఎక్కువ ఉండరు వీళ్ళు crime జరిగిన తరువాత ఆ ప్రాంతాలకు చేరాలనేటట్లయితే చేరేదానికి

అవకాశం లేదు ఒక murder case జరిగింది అనుకోండి అక్కడనుండి ఆ news వచ్చి పోలీసులు తెలియపరచడం, తరువాత పోలీసులు ఆ ప్రాంతానికి పోయి శవాన్ని తీసుకువచ్చి post mortem చేయించేదానికి కనీసం మూడు నాలుగు రోజులు పడుతుంది దానివల్ల ఆ body decompose అవుతున్నది Medical Certificates లో కూడ కొన్ని యిబ్బందులు కలుగుతున్నాయి అందువలన కనీసం Circle Inspector కైనా ఒక జీప్ ఏర్పాటుచేస్తే బాగా ఉంటుందని నేను అనుకుంటాను చీఫ్ మినిష్టర్‌గారు యింతకుముందు చెప్పారు పోలీసు బలగాన్ని పెంచాలని మనం యిప్పుడు బలగాన్ని పెంచే స్థితిలో లేము కాబట్టి కనీసం ఒక్కొక్క జీప్ అయినా provide చేస్తే బాగా ఉంటుందని అనుకుంటాను ఈ అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను.

డాక్టరు టి. యస్. మూర్తి — తమరు ఇందాక, చీఫ్ మినిష్టర్‌గారు వచ్చిన తరువాత నన్ను చెప్పమన్నారు. ప్రొద్దున్నే పత్రికలో నేనొక విషయం చూశాను ఆ పత్రిక వారికి కూడా నేను యిప్పుడే అందజేశాను. మద్రాసు శాసనసభలో మైసూరు నుంచి వచ్చిన శాసన సభ్యుడు వేరె ఎవరో కాదు, మైసూరు తాలూకా అంతా తెలుగు తాలూకా మద్రాసు స్టేట్‌లో 60 లక్షల మంది తెలుగువారు వున్నారు అందులో హోసూరు తాలూకా అంతా తెలుగు తాలూకా, రిఆర్గనైజేషన్ సమయంలో తమకు కావాలంటే కావాలని పోట్లాడి తీసుకున్నటువంటిది మైసూరునుండి వచ్చిన సభ్యుడు, వెంకటేశం అనే వారు తెలుగులో మాట్లాడం ప్రారంభించగానే తెలుగులో మాట్లాడడానికి వీలులేదని కాంగ్రెసు సభ్యుడైన వినాయక్‌గారు అభ్యంతరం లేవదీశారు. నేషనల్ కాంగ్రెసను అని చెప్పే కాంగ్రెసు పార్టీ సభ్యుడు అభ్యంతరం లేవదీయడం. డి.యం. కె. పార్టీకి చెందిన మంత్రి కరుణానిధిగారు కూడా తెలుగులో మాట్లాడడానికి వీలు లేదని అభ్యంతరం చెప్పడం యీ విధంగా జరుగుతూవుంటే ఆ స్టేట్‌లో వుండే మైనారిటీస్ యొక్క పరిస్థితి ఏ విధంగా వుంటుంది? బ్రిటిష్ వారి ఇంపీరియలిస్టిక్ మెంటాలిటీతో జరుగుతున్న యీ ప్రయత్నాలు ఎక్కడకు దారితీస్తాయి? ఇట్లా జరుగుతూవుంటే మనం కళ్ళప్పగించి చూస్తూ కూర్చోవడమేనా, లేక దీనికేమైనా రెమిడీ వుందా? అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — నేను కూడా ఇప్పుడే చూశాను. వారు తెలుగులో మాట్లాడబోతుంటే ఆక్షేపణ లేవదీశారు. ఆక్షేపణ తెలుపడం అనవసరమే, ఏమైనా, తర్జన భర్జనల తరువాత, చివరకు ఆయన తెలుగులోనే కంటిన్యూ చేశారు.

డాక్టర్ టి. యస్. మూర్తి — ఇక్కడ చాలామందికి అర్థం కాదు కాబట్టి ఎవరైనా ఉర్దూలో మాట్లాడుతూ వుంటే ఆ డాక్యుమెంటు అడ్వాన్సుగా సప్లయ్ చేయమని అడిగితే సమంజసమేనంటారా? అక్కడ తెలుగులో అడ్వాన్సు కాపీ ఎందుకు అడగవలసివచ్చింది?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— వారి అసెంబ్లీ రూల్సులో ఆ విధంగా వున్నదనే అభిప్రాయంతో ఆయన ఆ విధంగా అన్నాడు తర్జనభర్జనలు జరిగాయి. చివరకు వెంకటేశంగారు తెలుగులోనే తమ స్పీచ్ కంటిన్యూ చేశారు

శ్రీ ఎ వాసుదేవరావు (హుజూర్‌నగర్) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన పోలీసు డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మొట్టమొదట ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి, మన రాష్ట్ర పోలీసు సిబ్బందికి, సమర్థవంతంగా శాంతిభద్రతలు పరిరక్షించినందుకు నా ప్రత్యేకమైన అభినందనలు తెలుపుకుంటున్నాను ఇదే సందర్భంలో గత సంవత్సరం పరిస్థితులు దృష్టిలో పెట్టుకున్నప్పుడు—అనేక రకాలైన సమ్మెలు జరిగినవి, ఎవరి హక్కుల కొరకు వారు సమ్మెలు జరుపుకొనడానికి స్వేచ్ఛ వుంది. అయితే యిందులో నూటికోటి వారికి కూడ అర్థం కాని విషయం ఒకటి వున్నది వారి హక్కుల రక్షణకు పోట్లాడతామనే పేరుతో ఎదుటివారి హక్కులను భంగపరచడం, రాళ్ళు వేయడం, ప్రైవేటు ఆస్తులను, పబ్లిక్ ఆస్తులను నష్టపరచడం జరుగుతున్నది. ఇది చాలా విపరీతమైన సమస్యగా ప్రభుత్వం గుర్తించవలసిన అవసరమున్నదని మనవి జేస్తున్నాను. ఇంతవరకు ఎక్కడ ఎటువంటి నష్టం జరిగినప్పటికి, ప్రైవేటు ఆస్తులకు నష్టం జరిగినా, పబ్లిక్ ఆస్తులకు నష్టం జరిగినా ఎవరయితే యీ నష్టాన్ని చేశారో వారి దగ్గర నుండి యీ నష్టాన్ని రాబట్టుకొనే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదని నేను మనవి జేస్తున్నాను ఇటువంటి అల్లర్లు ఎక్కడ జరిగినప్పటికి, నష్టపడిన ఆస్తిని నష్టపరచిన వారినుంచి వసూలుచేసి నష్టపడిన వారికి యిప్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుండవలసివుంటుంది ఇప్పుడువున్న చట్టాలలో అటువంటి అవకాశం లేదని భావిస్తే యిందుకుగాను ప్రత్యేకమైన శాసనం చేయవలసిన అవసరం వున్నదని నేను మనవి జేస్తున్నాను. ఇంక, మన పోలీసుశాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలనే అభిలాష అందరికీ వున్నప్పుడు ప్రభుత్వం గమనించవలసిన ముఖ్యమైన సమస్య ఒకటి వుంది పోలీసు కాన్‌స్టేబుల్స్ యొక్క జీవన పరిస్థితులను తక్షణమే మెరుగుపరచవలసిన అవసరమున్నది—ఎందుకంటే బస్సులు ఏ కారణంవలన ఆపివేసినా, వీరే నడపాలి, పిల్లలు స్కూలు ఫీజు తగ్గించమని అల్లరిచేసినా, యితరత్రా ఏమి జరిగినా వీరు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని, అన్నింటికి తెగించి సెక్యూరిటీ బాధ్యతను నిర్వహించ వలసివుంది కనుక, తక్షణమే వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రయత్నించవలసిన అవసరమున్నదని ప్రభుత్వంవారి దృష్టికి తీసుకు వస్తున్నాను అంతేగాకుండా, పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టరు గెజిటెడ్ రాంక్ ఆఫీసర్‌గా చేసినట్లయితే కొంత బాధ్యతగా వ్యవహారం జరుగుతుందని నేను అభిప్రాయపడుతున్నాను ఇందాక చంద్రశేఖరరెడ్డిగారు చెప్పారు. సర్కిల్ ఇనస్పెక్టరుకు జీప్ ప్రొవైడ్ చేసే పరిస్థితులు లేకపోయినా డిప్యూటీ యస్ పికి అయినా జీపు వెంటనే యిచ్చే కార్యక్రమం తీసుకోవాలని, చాలామంది డిప్యూటీ యస్ పి లకు ఆ సౌకర్యం కూడా లేదని మనవి జేస్తున్నాను అధ్యక్షా, నాగిరెడ్డిగారి ఉపన్యాసం విన్నాం. మొట్టమొదట వారితో నేను రెండు అంశా

లలో పూర్తిగా ఏకీభవిస్తున్నానని తెలుపడానికి సంతోషిస్తున్నాను అదేమంటే— కమ్యూనిస్టు పార్టీ యొక్క టెక్నిక్ యువతలివారు అర్థం చేసుకోవాలని వారు చెప్పినటువంటిది చాలా సమంజసమైనది ఏదైనా అవతలివారి గురించిన అపోహ మయం వున్నది అంటే అది యువతలివారు వారి టెక్నిక్‌ను అర్థం చేసుకోలే పోవడంవల్ల వస్తున్నదేనని నేను భావిస్తున్నాను ప్రభుత్వ సిబ్బంది, యితర రాజకీయ పక్షాలన్నీ కూడా వారి టెక్నిక్‌ను అర్థం చేసుకోవలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నాగిరెడ్డి గారు పెద్దలు చాలా అనుభవజ్ఞులు, పార్లమెంటరీ డెమొక్రసీలో పార్లమెంటేరియన్‌గా వారికి కొనియాడదగిన ప్రజ్ఞ వుంది. బ్రహ్మాండమైన ఉపన్యాసం చేశారు వినేవారందరికీ "అబ్బా, యింత సత్యమైన మాట వీరు చెబుతున్నారు యీ ప్రభుత్వానికి చెవులు లేవా? కళ్ళు లేవా?" అని అనిపిస్తుంది ఆ ఇంప్రెషన్ క్రియేట్ చేయడానికి వారు ప్రయత్నించేస్తారు, ఒక యదార్థం కాని విషయాన్ని అవసరమైనచోట, అవసరం కాని చోట వంద సార్లు, వెయ్యిసార్లు గట్టిగా చెప్పి అది యదార్థం కాని నమ్మించవచ్చునన్నదే ఆ పార్టీ టెక్నిక్. వీరి టెక్నిక్ మొదటినుండి చూసి, నల్గొండ జిల్లాలో బాధలుపడిన మేము కనుక్కొని, రియలైజ్ అయినటువంటిదిది. అధ్యక్షా, వారి ఉపన్యాసంలో శాంతిభద్రతలు, ఆర్థిక, సాంఘిక, రాజకీయ సంక్షోభాల గురించి చెప్పారు అంతేగాక, సమాజంలో కూలివాళ్ళ, రైతుల యొక్క ప్రయోజనాల కొరకు, వారి క్షేమం కొరకు పోరాడే పార్టీ ఏదయినా వున్నదంటే అది కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే, కమ్యూనిస్టుపార్టీయే దానిని గుత్తకు తీసుకున్నది అనే విధంగా వారు చెప్పినట్లుగా వారి ఉపన్యాసంలో చెప్పిన విషయాలనుబట్టి నేను అర్థం చేసుకుంటున్నాను

శ్రీ టి నాగిరెడ్డి — అది వాస్తవమే

శ్రీ ఎ వాసుదేవరావు — అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చి యిన్ని సంవత్సరాలు అయిన తరువాత, ఆర్థిక సాంఘిక రంగాలలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టుకున్న తరువాత, భూములకు సంబంధించిన సమస్యను కూడా చాలా వరకు పరిష్కారం చేసుకున్న తరువాత యీ రోజున పాతనినాదంతో, ఫక్కీలో వారు దానికి ప్రత్యేకమైన ప్రామినెన్స్ వున్నదని చెబుతున్నారు దానితో నేను ఏకీభవించడంలేదని మాత్రం మనవి జేస్తున్నాను. అధ్యక్షా, రోజురోజుకూ రైతాంగంవద్ద వారి పలుకుబడి రెత్తెడురెత్తెడు దిగజారిపోతున్నది, అందుకని, లెఫ్ట్‌కమ్యూనిస్టుపార్టీవారు ఒక ప్లాన్ వేశారు.

శ్రీ టి నాగిరెడ్డి —పొలిటికల్ పార్టీ అయిన తరువాత ప్లాన్‌లేకుండా ఎట్లా వుంటుంది ?

శ్రీ ఎ వాసుదేవరావు — రైతులు తమ పార్టీ పలుకుబడికి లోనుకానప్పుడు వారిపై దాడులు చేయడం పిరికొక నిత్యకార్యక్రమం అయిపోయింది. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఇదొక నిత్యకార్యక్రమంగా పెట్టుకున్నారు.

ఈ విషయమై గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తులు చేస్తూవస్తున్నాం ఒక పార్టీ దృక్పథంతో, ఒక రాజకీయ పార్టీగా చేస్తున్న యీ చర్యలను నిరోధించడానికి యీ శాసనాలలో విచారణచేస్తే నిందితులు శిక్షింపబడటం లేదని మనవి చేస్తున్నాను ఇదివరకే చాల విషయాలు చెప్పాను, ఇప్పుడుకూడ కొన్ని విషయాలు మనవి చేస్తాను వెనుకటి రోజులలో పోలీసు యాక్షను ముందు, తరువాత రెండున్నర సంవత్సరాలు చాల ఆశలు ప్రజలలో కల్పించి మొత్తంపైన ఏది చేసినా అది అంతటితో సరిపోయింది పార్లమెంటరీ డెమొక్రసీలో రాజకీయపక్షాలు ప్రవేశించిన తరువాత —ఈ దేశంలో రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా ఎవరి పనిని వారు చేసుకునే స్వేచ్ఛ, వారివారి జీవితాలను గడుపుకునే అవకాశం వుంటుందని భావిస్తున్న ఈ తరుణంలో, అందులో నాగిరెడ్డిగారు చెప్పినదాని ప్రకారం ఒక విధంగా రాష్ట్రం, దేశము ఆర్థిక సంక్షోభానికి గురై, వీటన్నిటినీ తట్టుకొని ముందుకు పోవాలని ప్రయత్నం చేస్తున్నప్పుడు, కమ్యూనిస్టుపార్టీ టెక్నిక్ ప్రకారం అల్లరులు సృష్టించి, అలజడి తేవడానికి, అనార్కీ డెవలప్ చేయడానికి ఇంతకంటె మంచి తరుణం రాదనే అభిప్రాయపడేవారు ఆ కార్యకర్తలలో కూడ వున్నారు దీనిని మనసులో పెట్టుకొని ఆ కోణంతో ఆలోచించి సమయం వచ్చేసింది, జారిపోతే మళ్ళా మనచేతికిరాదనే పద్ధతిలో వరుసగా ఇటువంటి అల్లరులు ప్రారంభంచేస్తున్నారు లేకపోతె, రైతులు మోట తోలుకునే తొండాలను కోయించే అవసరం ఎందుకు కలిగిందని అడుగుతున్నాను తొండాలను కోయించడం, మోకులు తెగ గొట్టడం, మోటలు పడగొట్టడం, ఆయిల్ ఇంజనులు దగ్ధంచేయడం, గడ్డివాములు తగల బెట్టడంచెయ్యొచ్చి కమ్యూనిస్టులు కానివారి యిళ్ళపైన ప్రక్క వూరి నుంచి 200 మంది ఒక సమావేశం అనే పేరుతో—సభ చేసుకోవచ్చు, ఉపన్యాసాలు ఇచ్చుకోవచ్చు కాని రోకలి బండలు, గడలు, యివన్నీ పట్టుకొని డప్పాలు కొట్టుకుంటూ వీరాంగం వేసుకుంటూ భయోత్పాతం కలుగజేసే కార్యక్రమాలు కూడ తీసుకుంటున్నారు నేను నాగిరెడ్డిగారికి ప్రత్యేకంగా మనవి చేసేదేమంటే—నూటికి నూరుపాళ్ళు నిజం కాని విషయం చెబుతున్నారని నేను ఆరోపించడం కంటె నాగిరెడ్డిగారే స్వయంగా మేము చెబుతున్న విషయాలలో నిజం వుందో లేదో మొట్ట మొదట విచారణ చేసుకోవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను కేవలం గ్రామాలలో వారి పార్టీ కార్యకర్తల రిపోర్టుమీదనే వారు ఆధారపడకూడదని కూడ మనవి చేస్తున్నాను అంతేకాదు, గత నెలలో మన శాసనసభలో వున్న జనసంఘ ఎం ఎల్. ఏలు, కౌన్సిల్‌లలో వున్న జనసంఘ ఎం ఎల్. సీలు నేను కూడ సూర్యాపేట తాలూకాలో 20—25 గ్రామాలు తిరిగాము ఇందులో వారు జరుపుతున్న కార్యక్రమాలలో పార్టీ పక్షపాతం ఏమాత్రంకూడ లేదని మనవి చేస్తున్నాను. రైటు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చేస్తారు, జనసంఘుకు వ్యతిరేకంగా చేస్తారు, కాంగ్రెసుకు వ్యతిరేకంగా చేస్తారు —యీ చేయడం చాల చులకనైన పనిగా మొదటినుంచీ భావిస్తూ వచ్చారు.

శ్రీ టి నాగిరెడ్డి — ఆ ప్రాంతములో జనసంఘము, కాంగ్రెసువారు ఒకటి కాదా ?

శ్రీ ఎ వాసుదేవరావు — కాదు జనసంఘం కాంగ్రెస్ గనుక వారు నిలబడితేనే అక్కడ కాంగ్రెసు కొండి దేసు పడిపోయు. శ్రీ రెడ్డి నరసింహారెడ్డిగారు ఎన్నికైనారు జనసంఘం మేము ఒకటయితే మా పార్టీ నరసింహారెడ్డిగారు గెలిచేవారు కదా ఆ గెలిచే ఓట్లు వారే కదా చీల్చుకున్నారు.

శ్రీ టి నాగిరెడ్డి — అట్లాగే రైటు కమ్యూనిస్టులు, లెఫ్టు కమ్యూనిస్టులు వేరు వేరుగా నిలబడితే ఆ మధ్యలో మేము దూరవచ్చునని వారు చెప్పవచ్చు కదా.

శ్రీ ఎ వాసుదేవరావు — అప్పటికీ 150 ఓట్లు నాకు ఎక్కువ వున్నాయి, నా కేసులో ఒక్క నరసింహులు గూడెములో గత సంవత్సరం 38 సంఘటనలు జరిగాయి ఇందులో మూడు అయిల్ ఇంజనులు బద్దలు కొట్టబడినవి, 6 గడ్డివాములు తగులబెట్టబడినవి మన అసెంబ్లీ ఇక్కడ జరుగుతూనే వున్నది, గత నెల 23 వ తేదీన ముదిరెడ్డి పెద సోమిరెడ్డిగారు సూర్యాపేట మార్కెటుకు తన వేరుశెనగ కాయ అమ్ముకోడానికి తీసుకుపోతూవుంటే సూర్యాపేట తాలూకా మోతె గ్రామానికి సంబంధించిన కమ్యూనిస్టులు కొంతమంది, నా కాన్‌స్టిట్యూయన్సీలో వున్న నర్సింహులు గూడెం అనేవ్వారికి సంబంధించిన కమ్యూనిస్టులు ఆ సెనగకాయ తీసుకువెళ్లేవారిని దెబ్బలు కొట్టి, లూటీ చేయడం జరిగింది కొక్కిరాళలో శంకరరావు, కోటి సత్యనారాయణగారు — వీరు వెనుకటికి వారికి ప్రధానమైన శిష్యుడే — కోటి సుబ్బయ్యగారు వీరి యింట్లనైన వల్లంద గ్రామం నుంచి తండాలుగా వచ్చి దాడులు చేసి ఆడవారిని కొట్టి అల్లరి చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు యీ 1968 వ సంవత్సరంలో కూడ మనం నాగరికతలో వున్నామనుకుంటూ, రాజకీయంగా చైతన్యం చెందుతున్నప్పుడు, నాగిరెడ్డిగారి పార్టీ దృక్పథంతో చెప్పినా ప్రజలకు మంచి పరిస్థితి చూపెడతామని చెప్పినప్పుడు యిటువంటి అనాగరకమైన కార్యక్రమాలు జరపడం ఎవరికి కూడ మంచిది కాదని మనవి చేస్తున్నాను ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న పోలీసులు ఎవరినీ, ఎక్కడా ఒకచోట కూడ క్షమించలేదని మనవి చేస్తున్నాను వారు చెప్పిన సుధీర్ రెడ్డిగారి విషయం చూచినప్పటికీ కూడ — ఆయన ఫైరింగ్ చేశాడా లేదా అనేది చాల విచిత్రమైన గాధ. సుధీర్ రెడ్డిగారు ఫైరింగు చేయలేదు, ఆయన చేతిలో తుపాకి లేదు, వాస్తవంగా ఫైరింగు జరిగినమాట నిజం. చచ్చిపోయిన మాట నిజం. ఫస్టు ఇన్‌ఫరమేషను రిపోర్టు — ఇంకొకరు ఆ ఊరిలో సాక్ష్యం చెప్పడానికి రాకపోవడం — ఇవన్నీ సుధీర్ రెడ్డిగారిమీద నేరం మోపడానికి కారణాలని చెబితే సత్యదూరం కాదని మనవి చేస్తున్నాను. శాసనాలను అమలు పరచేటప్పుడు కొంతమంది అమాయకులు కూడ బాధపడితే పడవచ్చు. ఈ చర్యలే కాదు, ఇంకొక తమాషా వుంది కొన్ని ఊళ్లలో వారికి పలుకుబడివున్న గ్రామాలలో ప్రభుత్వమే వారిది అక్కడ బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం లేదు,

ఇంకా ప్రభుత్వం [illegible] నేను సూర్యాపేట తాలూకాలో తుమ్మల పెనుగోడ అనే గ్రామం వుంది దాని ప్రక్క కోటపాడు గ్రామం వుంది తుమ్మలపెనుగోడ గ్రామంలో చెరువులు రెండవ పంటకు కొన్ని నీళ్లు వుంటాయి ఆ నీటిక్రింద సేద్యం ఆయన్నే స్వామి కరణం వ్రాయడానికి వీలు లేదు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు ఎందుకు వ్రాయలేదని అడిగితే అక్కడ స్థానిక కమ్యూనిస్టు పార్టీ నాయకులు వున్నారు ఆ నీటిని క్రింద కోటపాడు గ్రామ రైతులకు—భూము లున్న వారికి యివ్వాలి ఆనీటికోసం ఆ రైతులు యీ పార్టీ దగ్గర దరఖాస్తులు పెట్టుకోవాలి ఎకరానికి 20 రుపాయలు ఛార్జి చేశారు ఈ సంవత్సరం కూడ ఛార్జి చేశారు నాకేకాదు జంగారెడ్డిగారికి కూడ వారంతా యీ విషయాలు చెప్పుతున్నారు, వారు నీరు పెట్టుకుంటామంటే ఇంతమంది ఎక్కడ పెట్టుకుంటారు. మేమే ఒకరిని పెడతాము, మీరు తలోక 50 మానికలు—వందశేర్లు గింజలు యివ్వండి అన్నారు అట్లాగే యిచ్చారు మేము పొలాలు కావలి కాసుకుంటాము అన్నారు కాపలి కాసుకోడానికి వీలులేదు, మేమే కావలి కాస్తాము అన్నారు. ఆ విధంగా కావలి కాసే పేరుతో కొంత ధాన్యం వసూలు చేశారు. పది రోజుల తరువాత వెడితే పొలంలో నీరు లేదు పైరు పసువులతో మేపుకు పోయారు ఈ ధైర్యం వీరికి ఎవరిచ్చారు? ఎదుటివారి హక్కులను భంగపరచే కార్యక్రమాలు ఒక పార్టీగా తీసుకుని చేసే హక్కు యీ పార్టీకి ఎక్కడ వుంది అని అడుగుతున్నాను. ప్రభుత్వంతో అసలు మాదికూడ ఒక కంప్లయింటు ఏమంటే- ఇంత ఉదాసీన భావం వహించడం రానున్న కాలంలో పరిస్థితులు ఇంకా తీవ్రంగా పరిణమించిన తరువాత కట్టుబాటు చేయడం చాలా కష్టమని మనవి చేస్తున్నాను మేము భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడాము, ప్రాణా లర్పించాము, జైళ్లకు పోయాము, త్యాగాలు చేశాము—త్యాగం వారి సొంత సొత్తు కాదని మనవి చేస్తున్నాను రైతులు వారి సొంత సొత్తు కాదు కూలీలు వారి సొంత సొత్తు కాదు నల్లగొండ జిల్లాలో కాంగ్రెసువారెవరైనా వున్నా రంటే వారంతా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినవారే, కాని, భూస్వాములకు మద్దతుగా నిలబడేవారు ఒక్కరుకుండా లేరు నాగిరెడ్డిగారికి ఇందాకే విజ్ఞప్తి చేశాను, యీ సమస్యను స్వయంగా పరిశీలించమని మిగతా పార్టీలకుకూడ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ప్రజలు శాంతియుతంగా తమ జీవనం రాజ్యాంగబద్ధంగా గడుపుకోవాలన్నప్పుడు శాంతిభద్రతల అవసరం ఎంతైనా వుంది ఇది అందరూ అంగీకరించినదే. మేము చెప్పినది యదార్థ మవునో కాదో అనుమానం వుంటే ప్రతిపక్షాలకు చెందినవారు ఒక టీముగా ఆ గ్రామాలు సందర్శించాలని కోరుతున్నాను వారు అవసరమనుకుంటే వారితో పాటు మేముకూడ వుంటాము, లేకపోతే ఇండిపెండెంటుగా విచారణ చేయ మనండి నేను పత్రికల వారికికూడ మనవి చేస్తున్నాను పత్రికలవారు మా గోడు చాల కొద్దిగా ఒక మూల వ్రాస్తారు.

శ్రీ టి. నాగిరెడ్డి.—పత్రికలవారు కూనీలు చేస్తే వేయలేదు కాని మిగతావన్నీ పెద్ద అక్షరాలతోనే వేశారు.

శ్రీ ఎ వాసుదేవరావు :— నాగిరెడ్డిగారు చెప్పింది నా దృష్టికూడ సూర్యాపేట తాలూకాలో జాజిరెడ్డిగూడెంలో సత్యనారాయణరెడ్డిగారనే రైతు పెద్దను- కాంగ్రెసువారిని అరవపల్లిదగ్గరయూ ... హత్య చేశారు. అది పత్రికలలో వచ్చిందా? మాకు జనశక్తి వంటిది వుంటే మీరు ఏలా అంటే వ్రాసేవారము యదార్థంగా ఇటువంటివి జరుగుతున్నాయి ... కాంగ్రెసువైపున జరుగుతుంటే అవికూడ వారిని చెప్పమనండి ... వుంటే సర్దుబాటు చేసుకోడానికి ప్రయత్నం చేద్దాము నాగిరెడ్డిగారు ఇందాక చెబుతూ నేను చెబుతున్నది నూటికి నూరుపాళ్లు అబద్ధమని చెప్పలేను అన్నారు. అందుకు వారికి నా ప్రత్యేక అభినందనలు ఎందుకంటే partial గా అయినా ఒప్పుకున్నారు Provoke చేయబడ్డామనో, మీదకు వస్తేనే ఏమో మనే ధోరణిలో—

శ్రీ టి నాగిరెడ్డి :— నేను చెప్పింది ఏమిటంటే—గూ సంఘర్షణ అబద్ధమా వైపునుంచి సంఘర్షణ జరుగలేదని నేను చెప్పను అని, అందుకే నేను అడుగుతున్నాను—I don't want to become so irresponsible as to say that I don't have the responsibility for certain things that have taken place I take the responsibility as laid down by the Party for things that have taken place But will the Government establish an enquiry by people who are believed by you and us for their integrity and come to certain conclusions as to why and where they happened?

శ్రీ ఎ వాసుదేవరావు :— ప్రభుత్వానికి సంబంధించినంతవరకు వారి complaint పెద్దగా ఉంది మా complaint అందులో 50 % ఉంది. రాబోయే కాలంలో దేశంలోని పేద రైతులకుకూలీలకు లేనిపోనిఅనర్థకాలు వచ్చేప్రమాదం ఉంది ప్రతిపక్షాలవారిని పత్రికలవారిని ఈ విషయాలన్నీ పరిశీలించాలని కోరుతున్నాను ఈ సమాజాన్ని రక్షించడానికి శాంతి భద్రతలను కొనసాగించడానికి కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. ప్రభుత్వం ఇంతవరకు తీసుకుంటున్న కృషికి నేను ప్రత్యేకమైన అభినందనలు మరొకసారి పోలీసు వారికి చెబుతూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ ఆర్ మహానంద :— అధ్యక్షా, లోగడ కన్న ఈ సంవత్సరం పోలీసు డిమాండులో డబ్బు కొంచెం ఎక్కువ ఖర్చు కనబడుతున్నా పరిపాలనలో కాని purity of administration and purity of law లోపించింది అని చెప్పాలి. రాజకీయ పార్టీలు అన్నీ కలిసి ఉంటేనే కాని రాష్ట్రంలో సుస్థిరమైన శాంతి నెలకొల్పడానికి అవకాశం ఉండదు ఈ విషయంలో ఎవరికి ఆక్షేపణ ఉండదు. పోలీసు పరిపాలనా విధానంలో కేసులు బనాయించడమే ప్రత్యేకంగా కనబడుతోంది కాని న్యాయంగా ఎక్కడా యధార్థంగా జరిగిన నేరాన్ని పైకి తీసి అన్యాయం చేసిన వానికి శిక్షించడానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఒక ఉదాహరణం చెబుతాను కురు చేదులో మూడు వేల రూపాయల చోరీ జరిగింది. ఒకరిపై అనుమానం పడ్డారు. అసలు చేసిన వాడు నల్గొండజిల్లాలో ఉన్నాడంటే వానిని చూపించడానికి వానిని తీసుకుపోయారు ఆ జిల్లాకు సంబంధించిన

సూపరిన్ టెన్ డెంటు మాకు ట్రాన్స్‌ఫర్ అయినాడు. ఫలానా వానిని చూపించడానికి తీసుకు వచ్చామని చెబితే ఆయన సమక్షంలో చూపించారు. తరువాత అక్కడ చూపించిన వానిని అక్కడే వదలి పెట్టి చూపించడానికి తీసుకు వెళ్లిన వానిపై కేసు బనాయించారు. దారిలో పరుగెత్తినాడు. పట్టుకున్నామని అన్నారు. మూడు వేల సొమ్ము ఎవరు చోరీ చేశాడో వానిని డి ఎస్ పి కి ప్రత్యక్షంగా చూపిన వానిని తెచ్చి వానిపై కేసు పెట్టారు. ఎక్కడ అక్రమం అన్యాయం జరుగుతుందో అక్కడ తక్షణం ప్రభుత్వ రూల్సు ప్రకారం చర్య తీసుకోవలసిందే. అట్లా కాకుండా impurity of administration and law జరుగుతూంటే ప్రజలకు ఎంతవరకు న్యాయం జరుగుతుంది. వారి ఆస్థి పాస్తులకు ఏమి భద్రత ఉంటుందనేది అనుమానంగా ఉందని మనవి చేస్తున్నాను. లోగడనే చెప్పాను. ఉదయగిరి తాలూకాలో సంవత్సరం, సంవత్సరం మూడు మాసాలలో ఆరు మర్డర్లు జరిగాయి. అది ఆత్మకూరు సర్కిల్ ఇనస్పెక్టరు ఏరియాలో ఉంది. అక్కడ నాలుగు సంవత్సరాలుగా ఉన్నాడు. ప్రజలు అనుకుంటూంటారు, ఎంతవరకు నిజమో కాని—ఎక్కడైనా ఖూనీ జరగాలంటే ఆయనతో సలహా ఉంటే చాలును మాఫీ అయిపోతుంది అని. కొన్ని మర్డరు కేసులు దర్యాప్తు లేకుండా ఉన్నాయి. ఈ విధంగా వారికే సంపూర్ణమైన అధికారం, సర్వవిచక్షణ ఉంటే చాలా అన్యాయానికి అక్రమానికి దారితీస్తుందని మనవి చేస్తున్నాను. ఈ శాఖలో న్యాయం జరగాలంటే పెద్ద అధికారులుగా ఉన్నవారు frequent గ తనిఖీ చేసే పద్ధతి ఉండాలి. నేరం జరిగిన చోటికి వెళ్లి విచారణ చేయాలి. వారికే వదలివేసి కోటా ప్రకారం ఇన్ని కేసులు చూపించాలంటే గ్రామాలలో న్యాయం జరుగదని మనవి చేస్తున్నాను. బస్తీలో కొంత పకడ్‌బందీగా ఉంటుందేమో కాని గ్రామాలలో పరిస్థితి అట్లా కాదు. వారు ఇచ్చిన స్టేటుమెంటు ప్రకారమే దర్శిలో 94 గ్రామాలకు ఒక పోలీసు స్టేషన్ ఉంది. మల్కాపురంలో ఉండేది తీసివేసారు. 94 గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడాలంటే యదార్థం, న్యాయం బైటకు రావాలంటే ఒక్క పోలీసు స్టేషన్ ఎట్లా వ్యవహరించగలదనేది ఆలోచించాలి. పోలీసు డిపార్టుమెంటులో ఎక్కువ అన్యాయాలు పై అధికారుల ద్వారా జరుగుతున్నాయి కాని క్రింది అధికారుల ద్వారా జరగడం లేదని దృష్టికి తెస్తున్నాను. కానిస్టేబిల్సు, హెడ్ కానిస్టేబిల్సు చాలీచాలని జీతాలతో బ్రతుక లేక నాలుగు అణాలకు ఎనిమిది అణాలకు కక్కుర్తి పడుతున్నారు. పెద్ద ఆఫీసర్లు మాత్రం వందలు, వేలు భోజనం చేస్తున్నారు. అంతే కాని డిటెక్షన్ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోడం లేదు. ఏదైనా కేసు వస్తే పండుగ క్రింద లెక్క—దసరా పండుగ వచ్చినట్లే, Accused ను పిలిపించుకోడం, వానితో బేరం పెట్టుకోడమే తప్ప ఇంకేమీ లేదు. కేసు మాఫీ అయిపోతుంది. పై వారు అనుభవిస్తున్నారు. అట్టడుగున ఉన్న కానిస్టేబిల్సుకు హెడ్ కానిస్టేబిల్సుకు ఏ మాత్రం న్యాయం లేక పోగా వారిలో అసంతృప్తి ప్రబలి కూపీ తీయడానికి అవకాశం, ఇష్టం లేకుండా ఉంటోంది. ఈ భారాన్ని మోయవలసిన కానిస్టేబిల్సుకు హెడ్ కానిస్టేబిల్సుకు ఎక్కువ వసతులు కలిగించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. Administration పకడ్‌బందీగా

ఎక్కువ వ్యవహారాలంటే సర్కిల్ ఇన్స్పెక్టరు తాలూకాలోను సబ్ ఇన్స్పెక్టరు తాలూకాలోను motor cycle కాని జీపు కాని ఇస్తేనే తనిఖీ చేయడానికి వీలుండదు. కాని స్టేషనులకు రోజుకు పన్నెండు అణాలబత్తా ఇస్తే ఏమి సరిపోతుంది? సైకిల్సు వారికి ఎందుకు సప్లైచేయకూడదు? స్టేషన్‌కు రెండు మూడు సైకిళ్లు లోగడ సప్లై చేశారు మరల ఏకారణంవల్లనో తీసివేసారు. తిరిగిఇచ్చేవిషయం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఎక్కువ వకులానికి సంబంధించినవారిని స్థానికంగా బాంధవ్యం ఉన్నవారిని అక్కడ ఆఫీసర్లుగా వేయడం వల్ల కొన్ని అన్యాయాలు జరిగే అవకాశం ఉన్నది. యదార్థంకూడా బైటకు రావడానికి వీలులేకుండా ఉంటున్నది. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏర్పడాలంటే అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి, ప్రభుత్వంచేసే మంచిపనులలో సహకరించడానికి మేము తయారుగా ఉన్నాము. మేముకూడా ప్రజలందరు శాంతియుతంగా జీవించాలనే కోరుతున్నాము. అరాజకం, అశాంతి తెచ్చి ప్రజలను బాధపెట్టాలని ఎవరూ కోరరు. ప్రభుత్వం ఈ విషయం గ్రహించుకోవాలి, పై ఉద్యోగాలలో కూడా చాలా వ్యత్యాసాలున్నాయి. హైదరాబాదులో ఉండే సూపరింటెండెంటుకు మిగతాచోట్లకన్న రెండు, మూడు వందలు ఎక్కువ వస్తుంది. నెల్లూరులో ఉండే అధికారికిరాదు. హైదరాబాదులో కాలుకదపకుండా కూర్చుని పనిచేసే ఉద్యోగికి జిల్లాలోను వెనుకబడిన ప్రాంతాలలోను తిరిగి పనిచేయవలసిన ఉద్యోగికి శ్రమలో తేడా ఉంటుంది. అయినప్పటికి తేడాలుంటే తృప్తిగా పనిచేయడానికి అవకాశం ఉండదు. ఇటువంటి పరిస్థితులలో ఒక న్యాయమైన సూత్రాన్ని పై అధికారులలోకూడా వర్తింపచేయాలి. ఈ విషయాలన్నీ ప్రభుత్వదృష్టికి తెస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ పోలీసు డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా అందులో చెప్పుకోవలసిన విషయాలు చూస్తే మా పశ్చిమ గోదావరి జిల్లాలో 50% నేరాలు తగ్గాయి. దానినిబట్టిచూస్తే ఆంధ్రరాష్ట్రం మొత్తం మీద పశ్చిమగోదావరి జిల్లాలో నేరాలను తగ్గించడములో అగ్రస్థానము వహించిదని చెప్పడానికి సంతోషిస్తున్నాను. దానితోపాటు నాకుముందు మిత్రులు చెప్పినవిధముగా పోలీసుశాఖ మరింత పటిష్టంగా ఉండాలని, పోలీసు కానిస్టేబులు లగాయతు అందరికి జీతాలు, నివాససౌకర్యము మరింతగా చేయవలసిన అవసరము చాలాఉంది. ప్రతి సర్కిలుకు ఒక జీపు అవసరము. లేకపోతే పరిపాలనకు చాలాభాగం నష్టం కలుగుతుంది అని చెప్పడములో సందేహములేదు. అందుచేత ప్రభుత్వానికి సవినయంగా విజ్ఞప్తి చేసేది యేమిటంటే పోలీసుశాఖను మరింతగా పటిష్టం చేస్తేతప్ప శాంతిభద్రతలు ఉండవు. శాంతిభద్రతలు కరువైనప్పుడు దేశంలో అభివృద్ధికి స్థానంలేదని చెప్పడం అతిశయోక్తి కాదు. అందుచేత దయచేసి ప్రభుత్వమువారు పోలీసు

శాఖలో క్వార్టర్సు బిల్డింగ్సు లాగాయితు పెద్ద ఉద్యోగులవరకు నివాస సౌకర్యాలు కలసావాళ్లు ఉన్నాయలు, ఇంకింత పెంచాలని మనవిచేస్తూ యీ యీ సందర్భంలో సంతృప్తితోపాటు అసంతృప్తికూడా ఉంది అవి లేకపోలేదు ఏమిటంటే సంఘంలో విచ్ఛిన్నకర శక్తులు అనేకకాలయినవి వచ్చినవి అనేక రూపాలలో వున్నవి సంఘవిద్రోహచర్యలు జరుపుతున్నారు అటువంటి వాటిలో ప్రత్యేకించి రాజకీయంగా జరిగేటటువంటి యీరోజున ఆంధ్రదేశంలో ప్రతిపక్ష నాయకులే చేర్కొన్నట్టుగా శ్రీకాకుళం జిల్లాలో నక్సల్‌బరీ గురించి ప్రతి పత్రిక సంపాదకీయము వ్రాసే పద్ధతిలో ఉంది ఈరోజున నేను యిక్కడ అసెంబ్లీకి వచ్చేటప్పటికి ఉన్నత పోలీసు అధికారిని కలుసుకోవడం తటస్థించింది వారుకూడా చెప్పారు. ఈరోజువరకు పరిస్థితులు చక్కబడలేదని అక్కడఉన్న ప్రజాసామాన్యం రైతులందరుకూడా ఆయా గ్రామాలను వదిలిపెట్టి యితరగ్రామాలకు వచ్చారని చెప్పారు కాని నాగిరెడ్డిగారు యెంత చెప్పినప్పటికికూడా అక్కడ ఉండేటటువంటివి యేమాత్రముకూడా ఖండించలేదు సంబంధం లేదన్నారు లా అండ్ ఆర్డరుకు వ్యతిరేకంగా చేసే చర్యలను ఆయన యేమైనా ఖండించారా? వారి ఉపన్యాసములో యెక్కడా జరగ లేదు. అది జరిగి ఉంటే వారి సిన్సియారిటీ చిత్తశుద్ధి బాగా తేటతెల్లంగా తెలుస్తున్నది

శ్రీ టి. నాగిరెడ్డి — నేను సరిగా వినలేదు. ఏమి ఖండించ లేదంటున్నారు.

శ్రీ ఎం. వెంకటనారాయణ — శ్రీకాకుళం జిల్లాలో జరిగిన సంఘట నలను ఖండించలేదని నేను ఘట్టుహోండు యిన్ఫర్మేషను శ్రీకాకుళం జిల్లా ప్రాంతమునుంచి తీసుకువచ్చినది చెబుతున్నాను అక్కడ శ్రీకాకుళం జిల్లా మన్య ప్రాంతానికి సంబందించిన 107 గ్రామాలున్నాయి. 107 గ్రామాలలో తేదీల వారిగా సంఘటనలు యేమేమి జరిగాయి, యెట్లా జరిగాయి, దానికి యెవరు నాయకత్వం వహించారనే విషయాలు కూడా నా దగ్గర ఉన్నాయి. ప్రత్యేకించి జనవరి 8వ తారీఖున ఉదయం సీతంపేట సంతలో 800 మంది అతి వాదకమ్యూనిస్టులు అక్కడ సంతదోపిడీ చేయించడం యిది అవునంటారా. కాదంటారా?

శ్రీ టి. నాగిరెడ్డి — కాదు అని యిక్కడనే చెబుతున్నాను. విచారణ జరిపించండి అది యెవరు జరిపించారో తేలుతుంది తేలిన తరువాత బాధ పడేవాళ్లు మీరు

శ్రీ ఎం. వెంకటనారాయణ, — ప్లాను ప్రకారం నా టైము కొట్టివేయ డానికి చేస్తున్నారు. విస్సన్నగారు చెప్పిందే వేదం అనడం వారికి తగును నేను చెప్పినది అవునంటారా, కాదంటారా?

శ్రీ టి. నాగిరెడ్డి — కాదు అని అంటున్నాను

శ్రీ ఎం. వెంకటనారాయణ — మీరు అనవచ్చు. అనకపోతే తప్పు మీరు చెప్పిన ఉపన్యాసములు ఆంధ్రప్రభ, ఆంధ్ర పత్రిక, హిందూ లాంటి పత్రికలవారు వ్రాసేది కల్పిత కథలు, యివన్నీ భూస్వాముల పత్రికలు అని ఒక దెబ్బతో కొట్టి అవతల పారేస్తారు ప్రజలను చదువుకోమన్నది జనశక్తిని. మీ మాటలను వినమనా మీ అర్థం? అయితే నేను చెప్పేది యేమిటంటే అంగడిలో కూడా ఎవరైన అబద్ధాలు ఆడవలసివస్తే ఒక అగత్యం ఆడుతారు, రెండు అబద్ధాలు ఆడతారు, పొరపాటున ప్రమాదాన అబద్ధాలు ఆడుతారు కాని మీ మాదిరి ప్లాను ప్రకారం మాట్లాడే మనుష్యులు మాత్రం చాలా తక్కువ. ఇది భారత దేశం, పుణ్యభూమి పుణ్య భారతభూమిలో మీలాంటి వాళ్ళు యింతమట్టుకు తెలియదు మీ చెప్పేకు దేనిమీదో మాకు తెలుసును. కాంగ్రెసు వారికి తెలిసినంతగా మీ ఎత్తుకు యితరులకు తెలియదని చెప్పడంలో సందేహం లేదు మిమ్మల్ని యేవిధంగా దెబ్బతీయాలో మీ ప్లానుకు ప్రతిప్లాను యేమి చేయాలని మాకు తెలుసును అందుచేత యీ దేశంలో శాంతి భద్రతలు అనేవి ఉన్నాయి. లేకపోతే మీరు వేసినటువంటి ప్లానులకి ఏలూరులో యిచ్చిన ఉపన్యాసంలో వారు అన్నారు ఈ శ్రీకాకుళం ప్రాంతం అంతా యీ విధముగా చేస్తున్నామంటె చైనా దేశానికి కట్టబెట్టడానికా అని ఒక ప్రశ్న వేశారు చైనా దేశానికి కట్టబెట్టడానికి అవునో కాదో వారి యేలూరు ఉపన్యాసంలో భాగాలు నేను చదివి వినిపిస్తాను.

శ్రీ టి. నాగిరెడ్డి — ఏ పత్రిక నుండి?

శ్రీ ఎం. వెంకటనారాయణ — ఇది ఏలూరులో స్థానికంగా ఉన్న "రత్నగర్భ" మీ పత్రికలలో కూడా మీ ఉపన్యాసం పడి ఉంటుంది నేను చూడలేదు కాని. యిది చదివి వినిపిస్తాను. అవునంటా అవునసండి, లేకపోతే ఊరుకోండి "కాంగ్రెసుకు గోరి కట్టేవరకు మేము నిద్రపోయేది లేదు" అని వారు చెప్పారు ఆల్ రైటు కాంగ్రెసుకు గోరికట్టితే కట్టవచ్చు, మీకు మేము గోరి కడతాము అంటాము, తప్పులేదు. కాని దేశానికి ద్రోహం చేయడం మాత్రం యీ దేశంలో స్వతంత్రపార్టీ హర్షించదు. జనసంఘం మీ వెనకాల లేదు, ప్రజాస్వామిక పి ఎస్. పి. లేదు, ఆర్. ఎస్. పి. లేదు. ఏ ఎస్. పి లేదు. ఆ విధముగా మీరు దేశానికి ద్రోహం చేస్తున్నారు మీ యీ ఉపన్యాసంలో, అవునంటారా కాదంటారా చెప్పండి. "ఏమి చూసుకొని చైనాతో తొడ చరుస్తున్నావ్?" అని ప్రశ్న వేసి "చైనాతో తొడ చరుస్తావ్?" ఆయన మాదిరిగా చెప్పడానికి ప్రయత్నిస్తాను. "పాకిస్థాన్ పై మీసం దువ్వుతావ్? ఏముంది నీ దగ్గర? ఒక్క గడియారం, ఒక్క గుండి ఒక్క లారీ తయారు చేయలేవే వ్యాపార నౌకలు తప్ప మీదేశభక్తి పుణ్యమా అని టాంకులు యుద్ధనౌకలు నిర్మించలేని నీకన్నా దేశద్రోహి ఎవడున్నాడు?"

శ్రీ టి. నాగిరెడ్డి — కాదంటారా? నేను చెప్పినవి ఫాక్ట్సు కావంటారా? ఒక గుండీ తయారు చేస్తామా? ఒక గడియారం తయారు చేస్తామా? ఏమి తయారు చేస్తున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీకు సమయం యిచ్చినప్పుడు చెప్పండి

Sri T Nagi Reddy —He asked me a reply I am telling him

శ్రీ ఎం వెంకటనారాయణ —మేము యిద్దరము ఒక గదిలో కూర్చుంటాము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అది మంచిది

శ్రీ ఎం వెంకటనారాయణ —"నీ దేశభక్తి పుణ్యమా అని టాంకులు యుద్ధ నౌకలు నిర్మించలేము. నీకన్న దేశ ద్రోహి యెవడున్నాడు చైనా వంక చూడు అక్కడ యుద్ధ నౌకలు, విమానాలు, అణు బాంబులు, బాంబులు, రాకెట్టులు బ్రహ్మాండంగా తయారు చేస్తున్నారు"

శ్రీ టి నాగిరెడ్డి —కాదంటారా ?

శ్రీ ఎం వెంకటనారాయణ —వాడిని చూస్తే, రష్యా వాడికి దడ, అమెరికా వాడికి దడ, నిన్ను చూస్తే వాడికి నవ్వు నవ్వు లేక నీ నపాశానికి అంటేటట్లు కొట్టాడో లేదో చరిత్ర చూసుకో. చైనా మన దేశానికి వస్తే యే చైనాను సమర్థిస్తున్నావో వాడువస్తే వాడికి కళ్లు పచ్చబడేటట్లు భారతదేశం బుద్ధి చెప్పిందో లేదో చరిత్ర చదువుకోండి వీరికి అక్కడ తయారు చేసే గుండెతప్ప ఇంకొకటి కన్పించదు. వారి ఉపన్యాసములోని భాగాలు చదివి విన్పిస్తాను. "ఉత్తర కొరియా అమెరికా యుద్ధ నౌకను దిగ్బంధను చేసినది అమెరికా జగ జగ తన్నుకొంటున్నది. మేమా దేశ భక్తులము నువ్వా? మాసిద్ధాంతాలవల్ల ఆ చైనాలో, ఉత్తర కొరియాలో అంతా దిగ్విజయ పరిపాలన చేస్తున్నారు చూడు" అని చెబుతున్నప్పుడు వీరు చైనాకు ఏజంట్లు అవునా కాదా అని అడుగుతున్నాను. చైనా ఏజంట్లు అని బహిరంగముగా చెప్పగలము వారి ఉపన్యాసాన్ని బట్టి.

శ్రీ టి నాగిరెడ్డి —ఆ ఉపన్యాసము నేనే చేశాను. దానిలో ఏమీ సందేహము లేదు

శ్రీ ఎమ్. వెంకటనారాయణ —వారు చైనాకు ఏజంట్లు అవునా కాదా. "కమ్యూనిష్టు పార్టీ 3 ముక్కలుగా చీలిపోవడానికి కారణమేమిటి సోదరా"! (నవ్వులు) మార్కిష్టు, సెంట్రిస్ట్, రైటిస్టు పార్టీ, మీలో మీకు వున్న భేదాభిప్రాయాలేమిటి రైటిస్టులకు కనీసము కాగితము మీద అయినా ప్రజాస్వామ్యము ఉంటే నమ్మకమువుంది. Ballot boxes ద్వారానే ఈ రాజ్యాన్ని హస్తగతము చేసుకొందామని వారు అంటే అలా జరగడానికి వీలులేదు ప్రజాస్వామ్యములో నమ్మకము లేదని వీరు విడి పోవడానికి కారణము అవునా కాదా అని అడుగుతున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి — కాదు, కాదు "ఎవరు మీకు చెప్పారు" మాకు ప్రోగ్రామ్ వుంది బహిరంగముగా బజారులలో ఇస్తున్నాము ఉపన్యాసాలు ఇస్తున్నాము. ఏలూరు ఉపన్యాసము చదవండి

శ్రీ ఎమ్. వెంకటనారాయణ — చదివి వినిపిస్తాను కదా

శ్రీ టి. నాగిరెడ్డి — "ప్రజాస్వామ్యానికు భాగము సరిపడదు"

శ్రీ ఎమ్. వెంకటనారాయణ — నాకు రక్షణ కావాలి అధ్యక్షా, బయట రక్షణ లేదు. ఇక్కడ రక్షణ లేదు ఇక్కడే ఇలావుంటే వారి ప్రభుత్వమే వస్తే వారు చెప్పే మాటలు చాల ఘోరముగా వుంటాయని చెప్పడానికి ప్రజల నిదర్శనమని మనవిచేస్తున్నాను ప్రభుత్వము ను వారి యిష్టము వచ్చినట్లు నిందించడము గాని, మాట్లాడముగాని మన అసెంబ్లీలో జరుగుతున్నది కేరళలో నంబూద్రిపాదు గారిపైన హైకోర్టులో కేసుపెడితే ఆ ఖర్చు ప్రభుత్వము డబ్బు నుంచి ఎందుకు చేశావు అని ప్రశ్న వేస్తే 'shut out'' చూరోప్పుచున్నారు, ఇక్కడ అసెంబ్లీ ఏమైన జరుగుతున్నదా అని అడుగుతున్నాను ఏలూరులో నాగిరెడ్డిగారు [illegible] ఉపన్యాసము ను నేను కనుక వారి పార్టీ పాలనలో ఇస్తే అసెంబ్లీలో కాదు వుండేది నాలుగు గోడల మధ్య వుండేవాన్ని మెడమీద తలకాయి వుండదు. శ్రీకాకుళం జిల్లా నక్సల్ బరీ సంగతి చెప్పాను జనవరి 8 వ తేదీన జరిగిన విషయము చెప్పాను జనవరి 22 న పట్టపగలు 11 గంటలకు సీతంపేట సంతకు అతివాద కమూనిష్టులు సుమారు 500 మంది వచ్చి సంతను దోపిడీ చేయుచుండగా పాలకొండ పోలీసువారు సదరు దోపిడి అల్లరిని కట్టించుటకు తయారవుచుండగా వారు 500 మంది కమ్యూనిష్టులు అగుటచే ఒక సబ్-ఇనస్పెక్టరును, ఇంకా కొంతమంది కాన్‌స్టేబుల్సును, గాయపరచడము జరిగింది పోలీసువారికే రక్షణ లేదు, మాకు ఎక్కడ రక్షణ, జనవరి 24 వ తేదీన సీతంపేట దరిదేవనాపురంలో జరిగిన సంఘటనగురించి ఒక గ్రామస్థుడు వ్రాసిన ఉత్తరము నుంచి చదువుతాను "అతివాద కమ్యూనిష్టులు సుమారు 80 మందిదాక వచ్చి ధాన్యము కళ్ళము లో నూరుస్తూవుండగా కళ్ళములో వున్న ధాన్యాన్ని దోచుకొనిపోయారు" జనవరి 25 వ తేదీన పాలకొండ ఫారెస్టు రేంజరును అతివాద కమ్యూనిష్టుపార్టీ వారు తీవ్రముగా గాయపరిచారు ఎజన్సీలోని reserved forest లోని చెట్లను అతివాద కమ్యూనిష్టులు కొట్టుచున్నందువల్ల అటవీశాఖవారు సదరు నేరాలను book చేస్తూ వుండగా వారిని పట్టుకొని కొట్టారు. "ఇవి అవునంటారా కాదంటారా"? గవర్నమెంటు రికార్డులలో వున్నది, దీనికి నాయకుల పేర్లు వున్నవి. 1. ముతక అప్పలస్వామినాయుడు, 2 పోరంగి వాసునారాయణ, 3 ఓయిక గేదరయ్య, వెంపట్రావు సత్యనారాయణ, పోరంగి కమలయ్య వీరంతా అతివాద కమ్యూనిష్టు పార్టీకి చెందినవారు సీతంపేట సమితి ప్రెసిడెంటయిన ముతక స్వామినాయుడు నాయకత్వాన అటువంటి హింసాత్మక చర్యలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వము, పోలీసువారు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని చెప్పడముకోసము అవన్నీ మనవి చేశాను పోలీసు బందోబస్తు బాగా చేశారని నిన్న పత్రికలలో వచ్చినది. చాల

అన్యాయముగా ప్రభుత్వం మేలుకొన్నది అక్కడ ప్రజలు ఎన్నో దెబ్బలు తిన్న తరువాత బందోబస్తు చేశారు వీరు అల్లూరి సీతారామరాజు కథలు చెబుతున్నారు అది పవిత్రమైన కార్యక్రమము కాని దానికి వ్యతిరేకమైన కార్యక్రమమును చేపట్టి బుర్రకథలు చెబుతున్నారు నాటకాలు, నాటికలు వేస్తున్నారు ఈవిధంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు పోలీసులు అక్కడకు వెడితే అక్కడున్న వారంతా కోయజాతికి చెందినవారు కనుక రెండు మూడువందలు చెల్లపైన విల్లంబులతో మార్చొని పోలీసువారి ప్రాణాలనుకూడ తీయడము జరుగుతున్నది ఇవన్నీ ఈ ప్రతివాది కమ్యూనిష్టులకు కన్పించదు కళ్లు వున్న వారికి చూపించడముఅంటే — తరమా, నా బాబుతరమా

శ్రీ టి నాగిరెడ్డి — "నాకు ఎప్పుడూ ముఖ్యమంత్రిగారుకూడ చెప్పలేదే ఇంతమంది ప్రాణాలు మేము తీశాము" అని వారి లెక్కలోకి ఎట్లా వచ్చినదా అని

శ్రీ ఎమ్ వెంకటనారాయణ — ముఖ్యమంత్రిగారు చెప్పే లెక్కలు అధికార లెక్కలు నావి అనధికార లెక్కలు. శ్రీకాకుళం జిల్లాలోనే కాకుండా ఈ మధ్య మహబూబ్‌నగర్ జిల్లాలో చేసినట్లుగా శాసన సభ్యులు కొందరు ముఖ్యమంత్రిగారికి పిటిషన్ యిచ్చినట్లు తెలిసినది. ఏమైనా నాగిరెడ్డిగారు నూరేళ్ల బ్రతకాలి నిజము చెప్పారు.

శ్రీ టి నాగిరెడ్డి — మహబూబ్‌నగర్ జిల్లాలో మేము ఏమీ చేయలేదు.

శ్రీ ఎమ్ వెంకటనారాయణ — పత్రికలలో చూశాము ఏమైన వార్తలు పత్రికలనుబట్టి తెలుస్తాయి వారి పత్రికలుకూడ చూస్తున్నాము అందులోకూడ వార్తలు పడుతున్నవి ఏమైనప్పటికి ఒక టి మాత్రము నాగిరెడ్డిగారు అంగీకరించారు. అందుచేత ఆయన నూరేళ్లు బ్రతకాలి "అప్పుడప్పుడు మేము నలుగురిని చంపడము, అల్లరి చేయడము చేస్తే చేసివుండవచ్చు" అని అన్నారు అంటే వారు నలుగురని అంటే దాని ప్రక్కన 1, 2 సున్నలు చేర్చుకోవచ్చునన్నమాట. ఒక అబద్ధాన్ని 100 సార్లు చెబితే అది నిజమవుతుందని వారికి బాగా నమ్మకము. ఈ సభలో వెంకటరెడ్డి గారు ఏదో మాట్లాడుతూవుంటే నాగిరెడ్డిగారి రూలింగ్ రెగ్గాలని ప్రయత్నము చేస్తేఎట్లా ? వారు కేరళ భూతల స్వర్గము అంటున్నారు. రష్యా భూతల స్వర్గము అంటున్నారు చైనాలో భూతల స్వర్గం అంటున్నారు

శ్రీ టి నాగిరెడ్డి — కేరళలో మాత్రము అన లేదు

శ్రీ ఎమ్ వెంకటనారాయణ — మద్రాసులో అంటారు కాంగ్రెసేతర రాష్ట్రాలలో భూతల స్వర్గము అంటారు కేరళ రాష్ట్రములో ఎన్ని ప్రాణాలను తీసారు వారికి రక్తదాహము తీరినదా ? లేదు బోటు రవాణా చార్జీలు తగ్గించాలని విద్యార్థులు ఆందోళన చేస్తే తుపాకి కాల్పులు కాల్చి విద్యార్థుల ప్రాణాలు బలి తీసుకొన్నారు జీడి పప్పు ఫ్యాక్టరి కార్మికులు సమ్మె చేస్తే వారిని కాల్చి వేశారు ఇంజనీర్లు strike చేస్తే అరెస్టు చేశారు. ఆంధ్రదేశ

ములో ఇంజనీర్లను అరెస్టు చేశారా ? కేరళలో సూపరింటెండింగ్ ఇంజనీర్లను, ఇతర ఇంజనీర్లను జైళ్ళలో పెట్టారు మేము ఏమైన ఈ రాష్ట్రములో చేస్తున్నామా ? వారికి కావలసిన సౌకర్యాలను లోపల, బయట కూడ ఇస్తున్నాము వారు కూడ సక్రమముగా వినియోగించాలని సవినయముగా విజ్ఞప్తి చేస్తున్నాను వారు ఒక హెచ్చరిక చేశారు "మీరే కనుక ఇతర రాష్ట్రాలను పోలిక తెస్తే కాంగ్రెసు రాష్ట్రాలలో ఎక్కడెక్కడ శాంతికి భంగము అవుతున్నది ఏమిటి అనే విషయాలన్నీ తేవలసి వుంటుంది" అని చెప్పారు మేము బ్రిటిష్ వారిని చూశాము వీరు ఒక లెఖ్ఖా బ్రిటిష్ వారి తుపాకులకే గుండెలు ఇచ్చాము వీరి ఆయువు పట్టు ఎక్కడ వున్నదీ వీరిని ఎట్లా కొట్టాలో మాకు తెలిసినంత ఈ దేశములో ఎవ్వరికి తెలియదు అందుచేత తొందర పడవద్దని. రెచ్చగొట్టే పరిస్థితులలో మాట్లాడవద్దని, శాంతిని భగ్నము చేయవద్దని మనవి చేస్తున్నాను. Ballot Boxes యందు విశ్వాసము వుంచుతున్నారు 5 సంవత్సరాల కొకపారి ప్రజల దగ్గరకు వెడుతున్నాము వారికి 8 సీట్లు ఇచ్చారు మాకు 200 సీట్లు ఇచ్చారు. ప్రజలు వారికి అట్లా మాకు ఇట్లా బుద్ధి చెప్పారు మాట్లాడితే ప్రజలు ప్రజలు అంటూ వుంటారు. ప్రజలపైన taxes వేస్తున్నారంటున్నారు. ప్రజల మీద కాకపోతే రాళ్లమీద వేస్తారా ? ఒరిస్సాలో భూమిశిస్తు రద్దు చేశారని లచ్చన్నగారు అన్నారు

( *Mr Speaker in the Chair* )

ఇది ఏమిటో అని తెలుసుకొన్నాను శిస్తును రద్దుచేసి 10 బస్తాల ధాన్యానికి ఒక బస్తా పన్నుగా వసూలు చేస్తున్నట్లు తెలిసినది ఎకాయి అయితే ఏం పళ్లూడగొట్టుకోటానికి అనే సామెత వుంది అదే విధంగా tax వేయకుండా ఏ పని అయినా చేయగలమా ? ప్రభుత్వం చీటికీ మాటికి పన్ను వేస్తున్నదని, ఒక ఆసరా తీసుకోని దేశంలో అరాచకం, అశాంతి తీసుకువస్తే మీకు ఏమి లాభం కలుగదు మీకు ప్రజల చేయూత వాదోడు, ప్రజల సహకారం వుండదు ఇక ఒక విషయం చెప్పి ముగిస్తాను రాష్ట్రం మొత్తంమీద పశ్చిమ గోదావరి జిల్లాలో నేరాల సంఖ్య తక్కువ. కనుక అక్కడి అధికారులకు, అనధికారులకు బహుమతులు ఇస్తే మంచిది అల్లర్లు తక్కువ వున్న ప్రాంతంలో, నేరాలు తక్కువ చేసిన జిల్లాలో, ఖూనీలు తక్కువ చెసిన జిల్లాలో బహుమతులు ఇచ్చే సాంప్రదాయం ప్రవేశ పెడితే రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గుతుంది, ప్రజలకు ప్రోత్సాహంగా వుంటుంది కనుక ప్రభుత్వం ఈ సూచనను దృష్టిలో వుంచుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి జంగారెడ్డి (పర్కాల).—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపర్చలేకుండా వున్నాను ఈ నాటి కాంగ్రెస్ పరిపాలన వాలంటరీతనంగా మారిందని చెప్పటానికి విచారిస్తున్నాను. ఈ మధ్య హైదరాబాదులో A I C C సభలు జరిగినప్పుడు చాలా మంది S I లు C.I లు ఖాది లాల్చి, పైజామాలు వేసుకొని కాంగ్రెసు వాలంటీరుగా పనిచేశారు ఇంతేగాక ఇలాంటి కాలో భూస్వాములు చేస్తున్న దౌర్జన్యాలు కొన్ని మీ ముందు వుంచదలచు

కొన్నాన కుందనపల్లి అనే గ్రామంలో సుదర్శనరెడ్డి అనే కాంగ్రెసులో ఒక నంబరుకు చెందిన వాడు కాడు, అతను కంట్రాక్టు తీసికొన్న తాడిచెట్లు అతనికి వ్యతిరేకంగావున్న అన్నారెడ్డి అనే అతను ఎక్కుతున్నాడని S I రిపోర్టు వ్రాసి, విచారణ చేస్తానని చెప్పి తరువాత ఏదో లాలూచిపడి రాజీకివచ్చారు అతనిని ఇంటిలో వుంచని పరిస్థితులు వూరిబయటకు వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి అతనిపై రెండు మూడు సార్లు దాడి జరిపిన ఉదంతాలు వున్నాయి వరికోట గ్రామంలో 16-11-67 న రాత్రి 9, 10 గంటల వేళ పెద్దమురా, పోచనపల్లి రాజారెడ్డి నాయకత్వాన, తిరుపతిరెడ్డి నాయకత్వాన ఇంటిని లూటీ చేశారు గుడిసెపీకి వాసాలు పీకేశారు నేలంతా చదునుచేసి తెల్లవారాక పోలీసువారు వచ్చేసరికి అసలక్కడ ఇల్లు లేనట్లుగా అలికి చదును చేశారు ఈ విషయాన్ని S. I కి చెబితే మీ M L A లు చెబితే ఏమి అవుతుంది, మేము వ్రాసే రిపోర్టు వ్రాస్తాము కాని మీకు అనుకూలంగా వ్రాస్తామని ఏమి వుంది అన్నారు కేసు విచారణ చేయకుండా కిరాణా దుకాణం పెట్టుకొన్న గాండ్లవాని సామాను ఎంచుకొన్నారు ఈ పరిస్థితిని S P గారికి చెప్పాము సామాను తీసికొన్నట్లు సాక్ష్యం వున్నా విచారించిన దిక్కులేదు ఆ సంఘటనతో ఆగలేదు తెల్లవారాక ఇల్లు తగలబెట్టారు S I అప్లికేషను తీసికోకుండా రిజెక్టుచేశారు కాంగ్రెసు వారి మద్దతుతో పోలీసువారు ఈ విధంగా అనేక చోట్ల ప్రవర్తిస్తున్నారు అదే గ్రామంలో teacher ను రాజారెడ్డి బాగా కొట్టాడు హాస్పిటల్ లో admit చేశారు Police station లో రిపోర్టు ఇచ్చినా ఇంతవరకు కేసులేదు. హరిజనులు అక్కడవున్న బంజరాయిని 4 సంవత్సరాలనుండి దున్నుకొంటుంటె అది రెడ్లకు అందుబాటులో లేదని గొల్లలకు అది పట్టా చేయించాలని అక్కడ గొర్రెలను మేపించారు పోలీసులకు రిపోర్టు ఇస్తే అక్కడకు పోవద్దు అని 144 సెక్షన్ పెట్టాడు S I ముగలపల్లి S I ఎక్కువ సాయంచేస్తూ డబ్బు తీసికొంటూ ఈ విధంగా పక్షపాతంతో ప్రవర్తిస్తున్నాడు. సర్‌పంచ్‌ని కొడితే నాన్ కాంగ్రెస్ కాబట్టి కేసులు పెట్టలేదు సారా బట్టీలు పట్టుకోటానికి జగ్గయపేట గ్రామానికి ముగలంపల్లి S I dress లేకుండా వెళ్ళి 2 రూపాయల సారా త్రాగారు. రాజపర్తి అనే గ్రామంలో 4-7-67 న ఒక ఇంటిని తగుల పెట్టారు పశువుల మేతవుంది. రెండు ఎడ్లు వున్నాయి. గొమ్ములు వున్నాయి చొప్ప వుంది అదే రోజు ఇంజన్ తగులబెట్టారు. పోలీసులకు రిపోర్టు ఇస్తే ఎవరు తగుల బెట్టారో చూశారా అని అడిగారు మేము చూసివుంటే కాళ్ళు కట్టేసి అందులోనే పడేశేవాళ్లం పోలీసువారు ఇన్వెస్టిగేట్ చేసిన పాపానపోలేదు. పోలీసువారు పేద ప్రజలకు ఎలాంటి సహాయం చేయటంలేదు ధర ఖాస్తులు పెడితే అక్కడకు వచ్చిన తరువాత రెండు పక్షాలవారు బద్మాష్‌లని 107 పెడుతున్నారు అది ఒక వరం మాదిరిగావుంది R.D O పరగణాలకు వచ్చినప్పుడు తిరునాళ్ళుగా వుంటుంది 107 కి దాదాపు 500 మంది వస్తారు ఈ విధంగా మాందారుపేటలో గొల్లు ఇళ్ళమీదవేసి ఇళ్ళు లూటీచేస్తే. ఆ సందర్భంలో D S P గారితో చెప్పితే D S P గారు enquiry చేసి ఇద్దరిమీద కేసులు పెడితే, పాపం ఆ బీద పారిశ్రామికులు, వాళ్ళకు ఏమీతెలియదు. వారి

మీద కేసులు పెట్టారు 107 క్రింద proceedings issues చేసి ఎందుకు ఏలాగా కేసులో, ఈ విధంగా involve అయినాడని చెప్పవలసిన బాధ్యత కూడా పోలీసువాళ్ళ మీద ఉన్నది కాని, కేవలం ఈ ఊరిలో ఈ ఇద్దరి మీద 107 పెడితే సరిపోతుంది. ఒక పక్షాన చేస్తే బాగుండదు కాబట్టి రెండవ పక్షం కూడా చేయాలి అనే వారు దేశంలో ఈ విధంగా పోలీసు తాను తాను ఒక పక్షానే ఖాతరుగాఉన్నది ఇంకా ఈ విధంగా ఎన్నోచోట్ల జరుగుతున్నాయి దొంగతనాలు హత్యలు, ఆత్మహత్యలు విషయాలకు వస్తే, వాళ్ళు చేసేటువంటి అశ్రద్ధ నిర్లక్ష్య భావము నిన్నగాక మొన్న, అధ్యక్షా, 22—2—68 న లింగయ్య అనే అతనిని పోలీసుస్టేషనుకు మూడుమైళ్ళ దూరంలో రాత్రి ఆత్మహత్య చేసుకొని చచ్చినాడు 23—2—68 న అతనిని ఆ ఊరికి తీసుకువెళ్ళినారు Police కు report అందినది 24—2—68 సాయంత్రం 4 గంటలకు post mortom జరిగింది 22 న చనిపోతే 24 న జరిగింది—ఈ మధ్య 2 రోజుల ఆలస్యంలో పనువుతుంది విషం తీసుకొని చనిపోతే, అసలు 12 గంటలలో వాసన వస్తుంది ఎందుకొరకు ఆ నాడు అంటె కేవలం డబ్బు కొరకు ఆపారు డబ్బు ఇవ్వనందుకు 2 రోజులు ఆపినారు ఆపి, మళ్ళీ 25, 26 తారీఖున అతని భార్యను, బిడ్డను పోలీసు స్టేషనుకు పిలిపించి ఎందుకు చనిపోయినాడో చెప్పమని అడిగారు ఈ endrine సీసా ఉంది ఆ endrine త్రాగి చచ్చాడు కుటుంబ కలహాలవల్ల చచ్చినాడో ఎట్లా చచ్చినాడో మనకు తెలియదు వాళ్ళకు తీసుకువచ్చి బెదరించి ఈ విధంగా చేస్తున్నారు దొంగతనాలు ఎన్ని జరగాలో అన్ని జరుగుతున్నాయి. పోలీసుస్టేషను ముందటే, ఎదురుగానె పాన్ డబ్బా ఉన్నది ఆ పాన్ డబ్బాను లూటీ చేశారు మరి, 24 గంటలూ పోలీసు పారా వుంటుంది పాన్ డబ్బాను 4 సార్లు లూటీ చేశారు పోలీసు స్టేషను దగ్గరనే ఈ విధంగా దారుణమైన లూటీలు జరుగుతూ ఉంటె, మరి పోలీసు వాళ్ళు ఏమి చేస్తున్నారు ? నిద్రపోతున్నారా లేకపోతే లోపల లోపల వాళ్ళకు ఏమైన సంబంధం ఉన్నదా! ఈ విధంగా ఒక్కొక్కచోట గనుక చూస్తే, పట్టపగలు దొంగతనాలు జరుగుతున్నాయి, వరంగలు నుండి హనుమకొండ నుంచి, బీటు వచ్చిన రైతులు సామాను తీసుకుపోవడానికి భయంగా ఉంది మధ్యలో 8 మైళ్ళ దూరంలో ఒగలాపురం అనే ఊరు ఉన్నది. అక్కడ రాత్రిపూట రైతులందరు బండ్లు ఎక్కించుకొంటారు, తెల్లవారిన తరువాత వెళ్ళిపోతూ ఉంటారు అటువంటి చోటికి లారీల మీద నుండి పోయి వాళ్ళ మీద ఒకేసారి దాడిచేసి, వాళ్ళ డబ్బులు లాగుకొని, వాళ్ళ దగ్గరఉన్న, నూనె, బెల్లము మొదలైనవి లాగుకొన్నటువంటి కేసులు ఎన్నో ఉదాహరణంగా చెప్పవచ్చు అదే ధంగా హనుమకొండ నుండి హాసనపర్తి వైపు. కరీంనగర్ వైపు పోతూఉంటె, ఎర్రగడ్డిగుట్ట దగ్గర కూడా ఇటువంటి ఉదంతాలు ఎన్నో జరిగాయి. ఈ విధంగా అనేకం జరుగుతూఉంటే కూడా, పోలీసులు గమ్మని కూర్చుంటారు హనమకొండలో ఈవిధంగా ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. అదేవిధంగా సినిమా second show చూసి, లేక first show చూసి M P High school ground లోనుంచి వస్తుంటే స్త్రీలను మరి విద్యార్థులనో లేక గుండాలనో కొంత మంది కలిసి వాళ్ళను చెరపడం భీభత్సం చేయడం జరిగింది వరంగల్ మునిసిపల్

చైర్మన్, కాంగ్రెస్ అంటే తిమ్మారెడ్డిగారు ఒక జీపులో వస్తూఉంటె దారిలో ఒకరు ఒక స్త్రీని బలత్కారం చేస్తూ ఉంటె, అతను చూచి తాను ఒకడే ఉన్నందు వలన, తనకు ఎదురు తిరుగుతారనే అభిప్రాయంతో ఇంటికిపోయి మరల 4గురిని తీసుకువస్తే, అప్పుడు వారిని చూచి ఎక్కడివాళ్లు అక్కడ పారిపోయినారు మీకు ఇంతకుముందు general discussion లో చెప్పినాను అధ్యక్షా, హనుమకొండలో రెండు మురాలు ఉన్నాయి అది ఒక military లాగా ఉంది ఎక్కడ పడితే అక్కడ కొట్లాటలు పెట్టిస్తారు, ఎక్కడ పడితే అక్కడ పంచాయితీలు పెట్టిస్తారు ఆ విధంగా ఉన్నటువంటి రౌడీ మురాలను అసలు అదుపులో పెట్టలేరా, మీరేమీ చేయలేరా అని నేను అడుగుతున్నాను తరువాత, జూదము గురించికూడా చెప్పాలి గాంధీ హాస్పిటల్ ముందు, వరంగల్ బీడులో, వరంగల్ స్టేషన్ లో, market లో ఈ జూదము ఆడుతారు ఈ పోలీసు వాళ్లు అక్కడే ఉంటారు. వీళ్లు చెప్పినా వినిపించుకోరు అప్పుడు ఒక గంట సేపు ఊరికే ఉంటారు. మరల ప్రారంభిస్తారు ఈ విధంగా జూదాలు ఎన్నో openగా నడుస్తున్నాయి Clubs కు ఒక income గా పెట్టుకొనడం జరుగుతున్నది. మా వరంగల్ టౌన్ లోనే, దాదాపు 10, 15 clubs ఉన్నాయి. కేవలం క్లబ్బులే వాళ్ల జీవితము మీద మాత్రం club అని ఉంటుంది అందులో ఒక Caram board ఉంటుంది కాని లోపల జరిగేది అంతా జూదమే హనుమకొండ పోలీసుస్టేషన్ దగ్గరనే ఒక club ఉన్నది అక్కడ స్థానిక M L A గారు చెప్పుతూనే ఉన్నారు ఒకవేళ ఈ విధంగా వారికి జీతాలు తక్కువగా ఉన్నాయని ఆ విధంగా చేస్తూఉంటె, గవర్నమెంటువారు జీతాలు పెంచితే మాకేమీ అభ్యంతరం లేదు. సరే ఒక విషయం మాత్రం చెప్పాలి. Anti-corruption విషయంలో, ఈ Anti-Corruption department మా వరంగల్ లో ప్రశంసనీయంగా పనిచేస్తున్నది దానిని అభినందించాలి కాని ఒక కేసు పట్టుకొనిన తరువాత. 6 మాసాలు, ఒక సంవత్సరమూ జరిగినప్పటికినీ, cases dispose of కావడం లేదు దానికి కారణం ఏమిటంటే, ఒక D S P కి 4 జిల్లాలు ఉండడంవలన, వారు charges frame చేయలేక పోతున్నారు జిల్లాకు ఒక D S P ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను పోతే, దరఖాస్తు పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన తరువాత, కనీసం రసీదు ఇచ్చే పద్ధతి అయినా ఇప్పటినుంచి strict గా follow చేయాలి ఎందుకంటె, వాళ్ళకు ఇష్టమైన దరఖాస్తు ఉన్నట్లయితే, F I R లో issue చేస్తారు, లేకపోతేచెయ్యరు. కాబట్టి దరఖాస్తు ఇచ్చిన తరువాత కనీసం వారములోపల నీ కేసు investigation జరిగింది, నీవు ఇచ్చినటువంటి application false గా ఉన్నదని చెప్పి వెంటనే applicant కు Police Department వాళ్ళు, S I గారు గాని, C I గారుగాని వెంటనే తెలపాలి మా వరంగల్ జిల్లాలో, మహబూబాబాద్ తాలూకాకు సంబంధించినటువంటి దాదాపు 30 మంది 50 మందికి, వారు జైలుకుపోకపోయి నప్పటికీ వారికి దొంగ certificates ఇచ్చినారు వారంతా భూములకు application పెట్టుకొన్నారు ఈ మధ్యనే ఆ clerk ను కూడా తీసివేశారని తెలుస్తున్నది కాబట్టి జైలు సర్టిఫికెట్లు రాజకీయ బాధితులకు ఇచ్చేటప్పుడు

జైలు శాఖామాత్యులుగారు దయచేసి clear గా ఆ certificate లో వారు ఎన్ని రోజులు convict అయినారు, ఏ సందర్భంలో convict అయినారు అనేది clear గా ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను

శ్రీ జి తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును జైలుశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను ముఖ్యంగా ఈ పోలీసు డిమాండును గురించి కొంత చెప్పుతున్నాను Law and Order maintain చేయడంలో పోలీసువారు చేసినకృషికి వారికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను ముఖ్యంగా పోలీసులలో అవినీతి పెరిగిపోతున్నదంటె, దాన్ని గురించి కొన్ని ముఖ్య విషయాలు తమ దృష్టికి తెస్తున్నాను అవి గమనించి ఆ విధంగా జరగకుండా ఉండేటట్లు చూడవలెనని మనవిచేస్తున్నాను ఈ చిన్న తరగతి పోలీసు ఉద్యోగులలో ఎందుకుగాను లంచగొండితనం జరుగుతున్నదంటే, వాళ్లకు జీతాలు చాలక, వాళ్ల జీవనభృతికి కష్టమై వాళ్ళ కుటుంబాలు పోషించలేనప్పుడు ఈ లంచగొండితనం జరుగుతుంది కనుక వాళ్ళకు జీవనభృతి సరిగా జరిగేలాగువ వారికి తగిన సౌకర్యాలు కలుగచేస్తే బాగుంటుంది కాని, సరియైన జీవనభృతి ఉండికూడా లంచగొండితనానికి దారితీసేటటువంటివారు కేవలం ఎక్కువ డబ్బు సంపాదించి వాళ్ల కుటుంబాలను ఇంకా పెద్ద స్థాయికి తీసుకురావలెనని లంచగొండితనానికి పూనుకొనేటటువంటి వాళ్లను, కఠినంగా శిక్షించేదానికి అవినీతి నిరోధక శాఖవారికి instructions ఇవ్వాలని నేను మనవిచేస్తున్నాను ముఖ్యంగా ఈ అవినీతి నిరోధకశాఖవారి విషయంలోకూడా, నేను ఒకసారి పోయి వారితో మాట్లాడి వచ్చినాను, ఫలాన చోట, ఫలానాచోట లంచాలు తీసుకొంటున్నారు, మీరు రాండి, మేము అన్ని ఏర్పాట్లు చేస్తాము అని చెప్పేను. కాని ఆ శాఖవారు నాతో ఒకటి చెప్పారు. మమ్ములను రమ్మంటె ఊరికే వచ్చేదానికి వీలుకాదు వారు లంచాలు తీసుకొంటున్నట్లు ఒక file build up అయి ఉండాలి. File build up కాకుండా, ఆఫీసరు లంచము తీసుకొనినాకూడా పట్టుకొనేదానికి వీలుకాదు అని నాతో చెప్పారు ఆ విధంగా అయితే ఏ ఆఫీసరుకూడా ఆ file తాకకుండా, concerned గుమాస్తా దగ్గరనే పెట్టి లంచము తీసుకొనేదానికి తయారవుతాడు. అటువంటప్పుడు, అతనిని ఏమి చేసేదానికి వీలుకాకుండా ఉంటుంది. కనుక అటువంటిది లేకుండా ఏపరిస్థితులలో లంచము తీసుకొన్నప్పటికీకూడా ఆ ఉద్యోగిని book చేసేదానికి వీలు అయ్యేటట్లుగా instructions ఇవ్వాలని కోరుతున్నాను ముఖ్యంగా పెద్ద పెద్ద ఉద్యోగులు లంచగొండితనానికి గురి అవుతుంటే వారిని శిక్షించడానికి ఏమి చేస్తున్నారు? వారు లంచాలద్వారా కొన్ని లక్షలు గడిస్తున్నారు అటువంటి ఉద్యోగస్థులమీద ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి? — సస్పెన్షన్, డిస్మిస్ చేస్తే సరిపోదు డిస్మిస్ చేసినప్పటికీ, వారు లక్షలాది గడించిన డబ్బుతో తరువాత హాయిగా బ్రతుకుతున్నారు. కనుక వారిని ఉద్యోగంలో నుంచి పంపివేయడమే కాకుండా కఠిన శిక్ష విధించడానికి శాసనంలో సవరణ

తేవడంకూడ అవసర ఏదో చిన్నవారు లంచం తీసుకోనడం అంటే జీవనానికి జరగక తీసుకొంటారు కాని పెద్ద వారి విషయం, లక్షలాది గడించేవారి విషయం అట్లా కాదు అవసరమయితే, వారికి కఠిన శిక్ష, ఉరిశిక్ష విధించినా తప్పులేదు

గ్రామాలలో కొట్లాటలు జరిగినప్పుడు మొట్టమొదటి ఫిర్యాదు యిచ్చే టప్పుడు ఉన్నవీ లేనివీ కూడ చేర్చి యిస్తుంటారు అటువంటి తప్పుడు ఫిర్యాదులు ఏమి ఉన్నవో పోలీసు వారు విచారించి న్యాయం తెలుసుకోవాలి సి ఐ డి వీరుకూడ లోకల్ పోలీసుమీద ఆధారపడకుండ తప్పుడు రిపోర్టు యిచ్చిన వారి మీదకూడ కేసు పెట్టాలి ఆ విధంగా చేస్తే తప్పుడు రిపోర్ట్సు యివ్వడం ఆగి పోవడమేగాక మొట్టమొదట తప్పుడు రిపోర్టులో ముద్దాయిలుగా చేర్చబడిన వారు ఎలిమినేట్-అయ్యే పద్ధతి వస్తుంది

జూదపు క్లబ్బులుకూడ పెద్దపెద్ద టౌన్సులోగాక చిన్న టౌన్సులోకూడ ఏర్పడుతున్నవి ఇవి పోలీసు మద్దతు లేకుండ ఎక్కడ నడపడంలేదు జూదరులు రాత్రిళ్లు పడుకొన్నచోట దొంగతనాలకు గురి అవుతున్నారు ఎక్కడెక్కడైతే యీ క్లబ్బులు ఉన్నాయో అక్కడ రైడ్ చేసి ఆ ఏరియాకు సంబంధించిన సబ్ ఇన్స్పెక్టరును వెంటనే సస్పెండ్ చేస్తేనే యివి తగ్గుతాయి ఇటువంటి క్లబ్స్ యిక రన్ అయ్యే అవకాశం ఉండదు ఇది ఆలోచించాలని కోరుతున్నాను

పోలీసు కాన్‌స్టేబుల్స్‌గా ఆంధ్రవారు వచ్చి తెలంగాణాలో రిక్రూట్ అయినవారున్నారు వారిని ఆంధ్రకు ట్రాన్స్‌ఫర్ చేయుట గురించి డి. ఐ జి తో మాట్లాడాను-కాని ఇది ఐ జి పి చేసేదానికి వీలులేదని గవర్నమెంటు లెవెల్‌లో చేయాలని అన్నారు అయితే గజిటెడ్ నాన్‌గజెటెడ్ వారిని ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు అదేవిధంగా కాన్‌స్టేబుల్స్‌నుకూడ ఏ జిల్లావారిని ఆ జిల్లాకు పంపాలని మనవిచేస్తున్నాను

గ్రామాలలో కొట్లాటలు, కూనీల గురించి రిపోర్టు వచ్చినప్పుడు పోలీసు ఉద్యోగులు వెంటనే అటెండ్ కాలేకుండ ఉన్నారు జీపు సౌకర్యం కలుగ జేయాలి. ఫస్ట్ రిపోర్టు రాగానే ముందుగా సర్కిల్ ఇన్స్‌పెక్టరు పోవాలి కాబట్టి ఆయనకు జీపు ఉండటం అవసరం ఆయన రిపోర్టు పంపిన తరువాత డి ఎస్ పి వెళ్తాడు కనుక శాంతిభద్రతలు కాపాడే దృష్ట్యా సర్కిల్ ఇన్స్‌పెక్టరుకు తప్పకుండ జీపు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అగ్ని ప్రమాదాలుకూడ ఎక్కువగుచున్నవి ఇప్పుడు మూడు నాలుగు తాలూకాలకు ఒక ఫైర్ స్టేషన్ ఉంటున్నది దానివల్ల ఉపయోగం లేకుండ ఉన్నది. కాబట్టి ప్రతి తాలూకాలో ఫైర్ స్టేషను పెట్టే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

జైల్సు విషయమై ఆంధ్రలో జైల్సును తెలంగాణాలో జైల్సుకు, ఖైదీలకు యిచ్చే తిండి, గుడ్డ విషయంలో తేడా ఉన్నది తెలంగాణా జైల్సులో ఏ

సౌకర్యాలు కలుగజేస్తున్నారో ఆ ప్రథ జైళ్లలో కూడ అదే సౌకర్యాలు కలుగ జేయాలి ఇక్కడ జైళ్ళలో రేషన్సు ఎక్కువ యిస్తారు ఆంధ్ర ప్రాంతంలో తక్కువ ఇక్కడ వారానికి ఒకసారి మాంసము యిస్తారు అక్కడ అంతే లేదు కనుక యీ తేడా తొలగించాలని మనవిచేస్తున్నాను

రాజమండ్రి జైల్సులో 40, 50, మంది ఖైదీలను ఒకే రూములో పెట్టుతున్నారు లెట్రిన్ ప్రత్యేకంగా ఉండదు ఒక ప్రక్క అర్చ ఉంటుంది దానికి తలుపులు ఉండవు ఆ గదంతా కంపు కొట్టుతుంది లెట్రిన్‌కు తలుపులు అవసరం మల మూత్రాలు విసర్జన చేస్తే నీరు ఉండనందున, ఆ గదిలో ఉండే 40, 50, మంది అందరూ దుర్వాసనకు గురి అవుతున్నారు ఆ జైల్సుకు ప్రొటెక్టు వాటర్ సప్లయి స్కీము లేదు అక్కడ నూటికి 40 మంది టి బి రక్తబేధి, గజ్జి వ్యాధులతో బాధపడుతున్నారు ఇది వెంటనే చెక్ చేయాలి. ప్రెమిచర్ రిలీజెస్‌కు సంబంధించిన కేసులు అడ్వయిజరీ బోర్డు రికమెండు చేసినప్పుడు ఖైదీలను వదలుటకు సూరుటీస్ కావాలంటున్నారు ఆ ఎంక్వయిరీలో మూడు నాలుగు నెలలు కాలహరణం అవుతుంది వాళ్లను బయటకు పంపినప్పుడు స్యూరిటీస్ ఎందుకు? ఏమీ ఆస్థిపాస్తులు లేనివారికి ప్రభుత్వమే సహాయము చేయుటకు తయారుగా ఉంటే బాగుంటుంది బయటకు పంపవలసిన వాళ్లను మూడు నాలుగు నెలలు జైలులోనే ఉంచి తిండి పెట్టుటవల్ల గవర్నమెంటుకు నష్టం కాబట్టి యీ సూచనలు అన్నీ జైల్సు మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను

Sri G Sivayya —Mr Speaker, Sir In the speech of the Chief Minister it has been clearly stated that the year 1967 proved a crucial year for the Police of the State in view of the series of agitations launched by the various parties, students, labour and service organisations on several issues Having gone through this part of the statement, I would like to charge this Government as the chief promoters and abettors of various strikes etc, in this State for the following reasons There was a school fee in the Telangana area where the students had to pay 50 paise and odd The Government increased it to Rs 8 The kids came out from the schools and took to strike When this had been done, the Government has come down from Rs 8 to Rs 4 The kids again thought if they continued the strike the Government may come down still They continued the strike Finally, the Government said no school fees for the High Schools Is not the Government responsible for encouraging the students to go on strike and thus damaged the property and also bring in indiscipline among the students? Should I not charge the Government as responsible for this, for the failure of of the law and order in that particular aspect? In the same aspect, Sir, I would like to bring one more thing, the Language issue. I know we are for three languages We all completely agree with the Chief Minister I do not know whether the Chief Minister has borrowed from our ideas When the Language issue has come up and taken a serious attitude, should not the Government think immediately and call for the leaders of the various political parties and

also the Assembly to discuss the matter and decide it? So that the way the strike went on could have been avoided Therefore, I say, Mr Speaker, Sir, it is the Government which has encouraged this sort of strikes etc, rather throwing the blame on others I would like to charge that the Government is itself responsible

The same is the thing even among the workers It has been well discussed here about the way in which the strike went on at Charminar Cigarette Factory If the Government had taken immediate steps there and then, such things would not have continued Therefore, I only charge that this Government is responsible for that

I would like to state one more fact Sir, we have got illicit arrack in the Telangana area Particularly in the City, Mr Speaker, Sir there is rival group fighting to have the monopoly to manufacture the illicit arrack to sell in the areas They have divided and they are maintaining gangsters There is one gang fighting against another gang to have the monopoly of the sale of arrack in the areas That is how the Goveveinment was not able to put down and encouraging the increase of crimes etc At the same time we have got gambling dens It is very notorious in these areas Even in the gambling the same things are continued, Sir At the same time I hear many reports from the Hyderabad City regarding the immoral traffic that people are maintaining istitutions and there is a fight between two institutions and police went with mamools etc Therefore, I submit that the Government is not taking sufficient care to view in future and also to put down certain things.

Then coming to the Anti-Corruption, Mr Speaker, Sir I do not call it as corruption It is only a by-word of mamool It is a fact that it is going on from place to place There is no sufficient care or sufficient interest infused in the Police to take action against these things If we need a welfare state and if we need the prices to be controlled and many other things we need the activities of the Police to have a greater part in the social development of this country How far the Police department is playing its role in these matters? I have discussed with the ordinary constables, Sub Inspectors They have got their own complaints A constable has to maintain with Rs 70 or 100 maximum He is unable to maintain The same difficulty the others are also having. Unless the sufficient scales are increased for the ordinary policemen, I do not think they can play a prominent part to put down this anti Corruption and anti-social elements which is a nuisance to the Society, Sir We need to view in that view and we need to meet the interests of the ordinary policeman so that we can make them activise in the field to put down all such things. That is what we need to think about on this Police Budget, Sir

Sir, coming to the administration, I have got a lot of things to suggest I do not know why the British Government has created these DIGs. Where is the need for a DIG in between the IG and SP Certainly there is no need Because of this DIG's post the matters have been delayed and I do not think it helps the administration In the same way, Sir, between the Inspectors of Police and SP, Where

is the need for Deputy Superintendent of Police The Constitution provides for all these things and we need to run the administration within the frame-work of all these things but it will be difficult We need to think in a revolutionary way to bring certain changes in order not to delay matters There is abnormal delay between the SP and Inspector of Police What is the Deputy Superintendent of Police doing? Nothing It is only a post-office to pass on things Therefore, we need to think about these things also

One more issue At the taluk level the Tahsildar is a Gazetted Officer, the B D O is a Gazetted Officer, the Doctor is a Gazetted officer Well, the Inspectors say 'I am not a Gazetted officer' He feels inferiority complex before the Gazetted officers When we have done all such things at the taluk level we need to promote or bring up the Inspectors also to the gazetted rank so that they will have equal status to maintain the law and order in the taluk levels

There are many departments which do not need jeeps but are having jeeps The Police department is most essential department at the taluk level After all, there may be IGP or DIG they may not do anything in the lower levels but it is the ordinary Police below the rank of Inspectors who have to do many things Therefore, evey circle needs to be provided with jeeps This is most essential There are very many departments which do not need jeeps For example, the Industries Department Why do they need jeeps, Sir? The Education department Why do they need jeeps, Sir? Whereas for Police it is necessary for various obvious things Therefore a jeep for a Circle and not for DSP as Mr Thimma Reddy has suggested has to be provided This is necessary for meeting certain things So, in view of these things the Government has to take a little more serious attitude for these suggestions

Regarding the misuse of power by the Police, just now Mr Rajeswararao was telling one incident where in one Kanugula village in Sircilla taluk it is alleged that a person murdered his wife on 1-2-1968 There were no proceedings in the matter The Police and the alleged murderer's side patched up with Rs 3,000 and the case ended I also believe, and I was told that the deceased's brother gave a petition to the IGP to enquire into th matter When such things are going on, certainly we cannot tolerate We need a stern attitude In these matters

Coming to Jails I have got only one suggestion There is a proposal in the Budget speech that the department is thinking or the Minister is thinking to hand over the sub-jails for supervision to the Jail Department Most worst of it, Sir At present in sub-Jails it is only the unwell prisoners and convicted prisoners who are undergoing less than a month who are kept there Such prisoners will be in the safe hands of a Magistrate rather than the Jail Department. Therefore, for Heaven's sake and for God's sake let it not be changed Let it be in the hands of the Judical officers themselves so that they may take care of their own boys as their children under whom they are in the sub Jails

These are the few suggestions I have got to make.

Thank you, Sir.

శ్రీ కె వి గంగాధర్ (నిజామాబాదు) — అధ్యక్షా, శ్రీ ముఖ్య మంత్రిగారు ప్రవేశ పెట్టిన పోలీసు డిమాండ్‌కు ఎలాట్ చేసిన డబ్బు విషయంలో చాలా మంది సభ్యులు తమ తమ కాన్‌స్టిట్యుయన్సీలకు సంబంధించిన విషయాలు చెప్పారు మన దేశంలో రాజకీయంగా సాంఘికంగా సామాజికంగా ఉన్న సంస్థలలో ఎంతో మంది కార్యకర్తలు పనిచేస్తూ వస్తున్నారు మన దేశంలో సర్వజనులకు కావలసినది ప్రశాంతము, వారియొక్క ఆస్థిపాస్తులకు రక్షణ, వారియొక్క గౌరవానికి ఎలాంటి కళంకం కలగకుండా మంచిగా సుఖంగా తమ జీవితం గడిపే వాతావరణం కలగాలి కాని యీ డిమాండ్‌లో చూపించిన ఖూనీలు, దోపిడి కేసులు, సెక్యూరిటీ కేసులు, ఆత్మహత్యల సంఖ్య చూస్తుంటే-గత సంవత్సరం కంటె యీ సంవత్సరం ఎక్కువ అయినట్లు కనిపిస్తున్నది పోలీసు విభాగంలో ఉన్న చిన్న పెద్ద అధికారులకు, కాన్‌స్టేబుల్స్‌కు దేశం యొక్క సేవ చేయుట తమ డ్యూటీ అనే లక్ష్యం లేదు వారు ఉదయం కార్యాలయానికి వచ్చిన తరువాత నిన్న సంపాదించిన డబ్బు కంటె ఇవాళ ఇంకా ఎక్కువ డబ్బు ఎట్లా సంపాదించాలని అనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు జరుపుతున్నారు. దేశంలో కష్టపడుతున్న బాధపడుతున్న జనలను బాగు చేయాలనే లక్ష్యం వీరికి లేదు అఫిషియల్‌గా క్లబ్‌లలో ఎంతో మంది నాయకులు లీడర్స్ లెజిస్లేటర్స్. ఆఫీసర్సు జూదం ఆడుతున్నారు దానికి ప్రొహిబిషన్ లేదు కాని ప్రతి జిల్లా సెంటర్‌లో తాలూకా సెంటర్‌లో పోలీసులకు మామూళ్లు ఇచ్చి జూదం క్లబ్బులు నడుపుతూ బీద ప్రజానీకం, వ్యవసాయదారులు, కూలీలు కష్టపడి సంపాదించిన డబ్బును వారినుంచి మోసంచేసి తీసుకొంటున్నారు వారు అట్లాంటి క్లబ్బులలో డబ్బు పోగొట్టుకొంటున్నారు వాటిపై పోలీసువారు సరైన యాక్షన్ తీసుకోవటంలేదు అంతేకాకుండా మీఅందరికి తెలుసు Railway Stations లో, Bus Stands లో pick pocketers. దిన దినానికి వీరి సంఖ్య పెరిగిపోయింది ఆడవారుగాని, మగవాళ్ళుగాని వాళ్ళపైన దోపిడిచేస్తూ బంగారము, వస్తువులే కాకుండా వేలాది రూపాయలు కూడ పోగొట్టుకుంటున్నారు ఇంతవరకుకూడ ప్రభుత్వం తరపునుంచి ఎరైన చర్య తీసుకోలేదు. C I Department ఉన్నది. నాకుతెలుసు, నిజాం ప్రభుత్వకాలములో ప్రజా movement లో ఎక్కడైతే పనిచేస్తూవుంటిమో, ప్రభుత్వ వ్యతిరేకంగా ఏపనియైనాగాని రాజకీయ దృక్పదముతో సమావేశాలేగాని ఆలోచనలేగాని ఏదైన మేము చెప్పుకుంటే ఆ C I, D వారు District Collector గాని, D S P గాని ఎప్పుడో రాత్రికి వాళ్ళ report వచ్చేది రెండవదినం మమ్ములనందరిని పిలిచి, ఇలాంటి సమావేశాలు ఎందుకు పెట్టుకున్నారు, ప్రభుత్వవ్యతిరేకంగా యిలాంటి కార్యకలాపాలు ఎందుకు జరుపుకుంటున్నారు అని అడిగేవారు. ఇప్పుడు బహిరంగంగా రాజ్యవ్యతిరేకమే గాని, anti-social elements గాని, సామాజికంగా గాని ఎన్నోవిషయాలు open గా సమావేశాలు పెట్టుకుంటూ అల్పసంఖ్యాకులుగాని యింకెవళ్ళుగాని పనిచేస్తున్నా ఎవరూ అడిగేదిక్కులేదు ఏదైన పెద్ద వాతావరణం కలిగిన తరువాత కొన్నిఘటనలు, దెబ్బలాటలు జరిగిన తరువాత, అప్పుడు

ప్రభుత్వానికిగాని, పెద్దలకుగాని తెలుస్తుంది C I D వారు దినదినానికి, duty సక్రమంగా ఎందుకు నెరవేర్చడములేదు ఎందుకు యింత నిర్లక్ష్యంగా ఎందుకు యింత అమాషాగా పెద్దలు ఉంటున్నారు పరరాష్ట్రాలుగాని యిలాంటి అల్పసంఖ్యాకులు, Anti-social elements దేశవిద్రోహాకరంగా ఏ కార్య కలాపాలు జరిపినా వాళ్ళు ఏమిచేయకపోతే, మనం అడ్డుపెట్టకపోతే యింకా చాల పెరిగిపోతుంది ఎంతో సాంఘికంగా సమాజికంగా యింకా ఎన్నో రంగాలలో అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో పోయే ఈ దేశపరిస్థితులలో కూడా యిలాంటి చిన్నచిన్న బుద్ధిగలవాళ్లు వాళ్ల వ్యక్తిగత సామర్థ్యాన్నిబట్టి, బైటనుంచి agents వచ్చి ఈమాదిరిగా మనదేశములో కార్యక్రమాలు జరిపితే యిట్లా ప్రభుత్వం కళ్ళుమూసుకొనిఉంటే యిది ప్రభుత్వానికి కళంకం అవుతుంది. ప్రజలకు వాళ్ళయొక్క ఆస్తిపాస్తులు, వాళ్ళయొక్క గౌరవం, వాళ్ళయొక్క దినచర్యలు సంతృప్తికరంగా నెరవేర్చాలంటే చాల కష్టంగా ఉంటుంది. అదే కాకుండా యింకా ఎంతోమంది మనకు తెలుసును. గుండా elements చాలమంది మనదేశములో దినదినానికి పెరిగిపోతున్నారు రాజకీయంగా ఒక దృక్పథం ఉంటుంది వాళ్ళనుమనం అర్థంచేసుకోవచ్చు. కాని ఈగుండా elements ఎవరైతే ఉంటారో, ప్రత్యేకంగా communal elements కు సంబంధించినివాళ్ళను గురించి నేటివరకుకూడ ప్రభుత్వము ఎలాంటి action వాళ్ళను అణగద్రొక్కడానికి వాళ్ళను నాశనం చేయడానికి నేటివరకు ప్రభుత్వం తగినచర్య తీసుకొనలేదు ప్రత్యేకంగా నిజామాబాదు District లో గతసంవత్సరంకూడ చెప్పాను. 1952 నుంచి మాదగ్గర ఎన్నో communal కొట్లాటలు జగడాలు ఎన్నో అశాంతి కార్యక్రమాలు జరుగుతూ వస్తున్నాయి. ప్రభుత్వానికి పెద్దలకు తెలుగు శాంతంగా సుఖజీవితంతో ప్రజలు లమ జీవితాలు నెరవేర్చుకొనే అభిప్రాయముతో ఉన్నవారినికూడ యిలాంటి దుష్టశక్తులు Anti-social elements అక్కడ ఏ యిబ్బందులు అయితే కల్పిస్తున్నారో వాళ్ళను నాశనంచేసి తగిన శిక్ష యిచ్చేటట్లుగా ప్రభుత్వం యింతవరకు ఏమిచర్య తీసుకోలేదు దురదృష్టం ఏమంటే — కాంగ్రెసు ప్రభుత్వం యొక్క పెద్దలు సరైన విచక్షణ లేకుండా, సరైన నిర్ణయం లేకుండా, ఎంతో మంది అమాయకులు ఆ విషయాలకు సంబధం లేని వారిమీద ఎన్నో అంతులుపెట్టి కేసులు పెట్టినారు దాని పరిణామం ముఖ్యమంత్రి గారికి తెలుసును నిన్న మొన్ననే ఎన్నో కేసులు Session Court లో condemn అయిపోయినాయి నిజంగా ఎవరైతే తప్పు చేస్తారో వాళ్ళను పట్టుకోకుండా అమాయకులను పట్టి దేశానికి, ప్రభుత్వానికి, పెద్దలకు చూపించడానికి, అక్కడ ఈ కల్మషం వచ్చిన కారణంగా యిలా మేము పట్టాము. ఈ కేసులు పెట్టాము అని ప్రపంచానికి చూపిస్తున్నారు. కాని ఎవరైతే ఆ నేరాలు చేస్తారో వారిని సక్రమంగా పట్టుకొనక ఈ మాదిరిగా అమాయకులు, శాంతియుతంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో ఎవరైతే ఉన్నారో వాళ్ళందరిపైన యిలాంటి కేసులు పెట్టడంవల్ల వాళ్ళు ఆర్థికంగా ఎన్నో కష్టాలు పడుతున్నారు ప్రభుత్వం వారి ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయం వాళ్ళకు వచ్చేటట్లుగా వ్యవహారం చేస్తే యిది

దేశానికి ప్రభుత్వానికి నష్టం అని నేను మనవిచేస్తున్నాను నిజామాబాద్‌లో డిసెంబరు 67 న District Tournaments తరఫున games అయినవి అదృష్ట వశాత్తు బహుసంఖ్యాకులకు సంబంధించిన యువకులు ఆ ఆటలలో గెలిచిన మూలాన అల్పసంఖ్యాకులకు సంబంధించిన కొంతమంది మిత్రులు ఎంతో బాధపడి అశాంతి వాతావరణం కల్పించే ప్రయత్నం చేశారు ఆ Ground కలెక్టరు ఆఫీసుకు, S P Office కు సమీపంలో ఉండే కారణంవల్ల అక్కడ అధికారులకు తెలిసిన మూలాన వెంటనే స్థానిక అధికారులు గట్టిగా చర్య తీసుకొన్న కారణం వల్ల కొంతవరకు తగ్గింది గత ఎన్నికల సందర్భంలో ఏది జరిగి ఉండెనో అదే జరిగే విషయం ఉండె అంతకు ముందురోజు ఆదివారం ఉండె కొంతమంది లెక్చరర్ల భార్యలు, సర్వ జనానీకం మ్యాటనీషోకు పోయి, అక్కడ ఏదో ప్రశాంత వాతావరణం ఉన్నదని 6, 7 గంటలకు తమ తమ యిండ్లకు ఆ వీధులనుంచి పోగా కొంతమంది గూండాలు వాళ్ళపైన అమ్లా చేసి వాళ్ళ మానభంగం చేసి, మంగళ సూత్రం కూడ తీసుకొని ఎంతో నష్టం, పరాభవం కలిగించారు ఇదంతా ప్రభుత్వదృష్టికి ఉన్నది. ఈ విధంగా నిజామాబాద్ పట్టణంలోనే కాకుండా, నిజామాబాద్ 4 ప్రక్కలకూడ గ్రామాలలో ఈ మాదిరిగా ఎవరు రెచ్చగొడుతున్నారు, ఏ వర్గానికి సంబంధించిన వారు చేస్తున్నారో ప్రభుత్వం తగిన ఆలోచన చేసి చర్య తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను బోధన్ తాలూకాకు సంబంధించి తండకుర్సు అనే గ్రామం ఉన్నది ఆ గ్రామానికి సంబంధించిన సర్పంచ్ కూడ అల్ప సంఖ్యాకుడే తెలంగాణ మహారాష్ట్ర border గ్రామం కాబట్టి అక్కడ ఎప్పుడు smuggling అవుతున్నది. Smuggling చేసేవారికి వ్యతిరేకంగా కొంత కార్యక్రమం చేస్తే ఆ సర్పంచ్‌ను వాళ్ళందరినీ కొట్టి వాళ్ళ కాళ్ళు చేతులు విరగగొట్టారు వాళ్ళు దవాఖానాలో సిక్ ఉన్నారు ఇంతవరకు పోలీసు తగిన investigation గాని తగిన చర్యగాని తీసుకోలేదు ఇదేమాదిరిగా మొన్ననే కామారెడ్డి తాలూకాలో, రెడ్డిపేట అనే గ్రామంలో కోమట్లు, అమాయకులు, వాళ్ళు ఆ సర్పంచ్ ఎప్పుడు అడిగినా చందాలు గాని డబ్బు గాని యిస్తూ ఉన్నారు ఒకసారి బాధపడి యివ్వమని చెప్పిన కారణంవల్ల ఆ గ్రామస్తులపైన ఆ సర్పంచ్ స్థానిక కామారెడ్డి పోలీసుల యొక్క సహకారం వల్ల అక్కడ పెద్ద రెడ్డియిజమ్ చేసి ఎన్నో కష్టాలు పెట్టిన కారణంవల్ల వాళ్ళుపోయి District S P గారితో మనవి చేసుకుంటే ఆ గ్రామంలో అమాయకులు, వ్యాపారస్థులు, కోమట్లపైన social boycott ఏర్పాటు చేసినారు ఇంతవరకు పోలీసులు సక్రమంగా చర్య గైకొనలేదు ఇలాంటివెన్నో ఎన్నో ఉన్నాయి నిజామాబాద్ మహారాష్ట్ర border అయిన కారణంగా అక్కడ ఈ సంవత్సరం లక్షలాది బస్తాలు paddy గాని rice గాని smuggling అవుతున్నది దానివల్ల civil supply శాఖ వారు స్థానిక పోలీసు C. I. D వారు ఆదాయాలు చేసుకుంటున్నారు మనకు నిత్యావసర పదార్థాలు, rice మొదలైనవి ఎట్లా పెట్టుకోవాలనే ఆలోచనలేదు. వేలాది రూపాయలు సంపాదిస్తూ smuggling అభివృద్ధి అవుతున్నది గాని దీనిపైన యింతవరకు ఏమిచర్య తీసుకోలేదు. ఈ మాదిరిగా ఉంటే బాగా ఉండదు అనుకుంటాను. అందువలన, అక్కడ మిలిటరీ వ్యవస్థ తీసుకువస్తేతప్ప యీ స్మగ్లింగ్ వ్యవహారం

ఆగదు. పోలీసులకు సహకారం యిస్తూ, వారి సహకారం పొందుతూ యీ బోర్డరు ప్రాంతంలో యిది చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నది వారు తద్వారా ఎంతో సంపాదిస్తున్నారు సమాజంలో వారికి ప్రతిష్ట లేమగాని, సంపాదించి వారు విచ్చలవిడిగా తిరుగుతున్నారు మా నిజామాబాదు పట్టణంలో పీరివలన, వీరి కార్యకలాపాలవలన చాలా అశాంతి వాతావరణం పెరిగిపోయున్నదని ఎనవి చేస్తున్నాను

శ్రీ బెజవాడ పాపిరెడ్డి (ఆలూరు) — అధ్యక్షా మాకు యిచ్చిన యీ నోట్‌లో "Maintenance of law and order" అని వ్రాసివుంది ఇదివేరే విధంగా వుంటే బాగుండేది "Maintenance of disorder and promotion and development of crime" అని వుంటే బాగుండేది మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పొజిషన్ చాలా బాగుందని, మద్రాసులో బాగా లేదని చెబుతూ వచ్చారు నిన్న ఒక కాంగ్రెస్ మెంబర్ ఈ సందర్భంలో ఒక కథ జ్ఞాపకం వస్తున్నది స్కూలు నుంచి ఇంటికి వచ్చి ఒక పిల్లవాడు నాకు ఫస్టుమార్కు వచ్చింది, అన్నాడట, 'ప్రశ్న ఏమిటిరా?' అంటే—ఏనుగుకు ఎన్ని కాళ్లు అని అడిగారట ఈయన ఏడు కాళ్లు అని చెప్పాడట 'నీకు ఫస్టుమార్కు ఎట్లా వచ్చింది?' అని అంటే తక్కిన పిల్లగాళ్లు 12, 13 అని వ్రాశారు అందువల్ల నియర్ కరెక్ట్ కాబట్టి నాకు ఫస్టు మార్కు వచ్చింది అన్నాడట ఆ పరిస్థితిలో వున్నది మనని మనం కంగ్రాట్యులేట్ చేసుకోడం ఇకపోతే, మన కాంగ్రెసుపార్టి సోషలిజం, పోలీసు అడ్మినిస్ట్రేషన్ ఎట్లా వున్నవంటే—లాస్టియర్ ఐ జి పిని సస్పెండ్ చేసి, డిస్మిస్ చేసి—అసలు మర్డర్ చేయవలసిన ఆయన్ను—స్పెషల్ ఐ జి గా వేసి మూడువేల రూపాయిలు జీతం యిస్తున్నారు 61 లో ఒక హెడ్ కానిస్టేబుల్‌ను సారాతాగాడనే నేరానికి—కెమికల్ ఎగ్జామినర్ ఐవాష్‌కి పంపిస్తే ఏమీ లేదని తేలింది—డెప్యూటి సూపరింటెండెంట్ వచ్చినప్పుడు వాడు ఎగాదిగా మాట్లాడినాడని ఇంటికి పంపించారు. అయినా, యింకా ఎక్కువ జీతం అనుకుంటాను, యీయన్ను కంటిన్యూ చేస్తున్నారు పోతే, మెరిట్ అనేది చూడకుండా, ప్రమోషన్స్‌లో చాలా అన్యాయాలు జరిగిపోతున్నాయని వింటున్నాం తరువాత, మన బడ్జెటు చూస్తే—రివార్డ్సు క్రింద రెండువేల రూపాయిలు అన్నారు, ఫ్యూనెరల్ ఎక్స్‌పెండిచర్ క్రింద మూడువేలు యిచ్చాము అన్నారు అంటే మన ప్రభుత్వం బ్రతికివున్న వారికంటే చచ్చిన వారికి ఎక్కువ సేవ చేసే పద్ధతి నేర్చుకున్నట్లుగా వున్నది ఇకపోతే పోలీసు వారు కూడా చేసే పని ఎక్కువ అయినది— వారు కూడా త్రి 'డి' స్ డెవలప్ చేస్తున్నారు ఒకటి —గాంబ్లింగ డెన్స్, ఇవన్నీ వీరి అధ్వర్యాన జరుగుతున్నవే. రెండు — డ్రింక్ మూడు — డిబాచరీ ఇప్పుడు పరిస్థితి ఎట్లావుందో నాకు తెలియదు గాని, యింతకుముందు చావర్‌ఖాట్ చార్మినార్ స్టేషన్స్‌కు పోస్ట్ చేయాలంటే దాదాపు 20 వేలు సర్కిల్ ఇనస్పెక్టరుకు లంచం యిస్తేనేగాని దొరికేది కాదని మేము వింటున్నాం. రెండవది—మెంబర్సు చాలామంది చెప్పారు, జీపులు యివ్వమని జీపులు మనం యివ్వలేని పరిస్థితి వున్న మాట నిజమే,

పోలీసు ఇచ్చిన జీపులైనా సక్రమంగా వాడుతున్నారా ? ఈ రెండు నంబర్సు ఎ పి ఎక్స్-5229, ఎ పి ఎక్స్-5257, ఇవి ఎవరివో, ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో, ఎందుకు తిరుగుతున్నాయో, నిజం చెప్పాలంటే ఇవి చీఫ్ మినిస్టర్ గారి ఎస్టేట్ లోవి అంటారు దానిని ఎవరు నడుపుతున్నారో, లాగ్ బుక్స్ ఎవరు మెయిన్ టెయిన్ చేస్తున్నారో అర్థం కావడం లేదు

అదే మాదిరిగా వారిచ్చిన స్టాటిస్టిక్స్ చూస్తే పర్వాలేదు, 67 లో సూసైడ్సు లెక్క చూసుకుంటే-ఏదో ఒక దానిలో ప్రోగ్రెస్ వుండాలి కాబట్టి, తలిమ్మా వ్యవసాయంలలో చెప్పలేనాం కాబట్టి, సూసైడ్స్‌లో ఎక్కువ ప్రోగ్రెస్ సాధించారు 2753 నుంచి 3023 కు పెరిగినది.

ఇంకపోతే, యాంటీ కరప్షన్ వ్యవహారం మొన్న చెప్పాము. దాదాపు 366 కేసును రిఫర్ చేస్తే 9 కేసులు కన్విక్షన్‌లోకి వచ్చాయి అన్నారు. ఇది ఇన్వెస్టిగేషన్ లోపమో, లేకపోతే గవర్నమెంటు నిజంగా కరప్షన్ లేదని అనుకుంటున్నదో, ఇది పూర్తిగా చూసుకుంటే బాగుంటుంది.

ఇంక, హోమ్‌గార్డ్సు ఫెయిల్ అయిందని వారే ఒప్పుకుంటున్నారు దానికి బదులు ఏదో ఒక గ్రాంట్సు పెడితే బాగుంటుంది

Smt T Eswari Bai — Mr Speaker, Sir, while opposing the Demand moved by the Chief Minister Sri K Brahmananda Reddy for Police and the Demand for Jails moved by Sri M Ibrahim Ali Ansari, let me at the out-set sound a note of warning to the Congress Government of Andhra Pradesh that if it does not change its policies and keep the police and the prisons above parties, it will become disillusioned one day The crime position in the State is alarming Though the position is good when compared to the neighbouring States, the figures furnished by our Chief Minister show them on the ascendency If there were murders in 1966 in the Capital city of Andhra Pradesh, it rose to 26 in the following year, and so was the case with regard to dacoits, robbery, house-breaking, rioting and ordinary thefts The incidence of murder is found to be the largest in Kurnool district, while it was 83 in 1966, it rose to 89 during 1967 It is because of the partisian attitude of the police on the one hand and preventive detention measures being taken on the other In a democratic set-up, the police have got to change with the times The police must be above influences and not become tools in the hands of the rulers, whoever it may be or whichever party it may be We are told time and again that our State is better The police have to be the guardians of law and order and protect the week and punish the culprits, and this is a different story with our Police department With some exceptions here and there, corruption is rampant from top to bottom, and one hears complaints of police zullom and their atrocities Instead of protecting the poor and weaker sections, they are a party in such unsocial activities like illicit distillations, keeping gambling dens brothel houses and what not If details are needed, I can furnish them with numbers My friend Mr. Pitti has furnished some details as to what is going on in Hyderabad City, yesterday,

Today I would illustrate some things happening in some other parts in Secunderabad including Lalaguda, Sithapalamandi, Regimental Bazar and Boiguda, in these places and behind the house of Sri D Sanjivayya (Boiguda) one can see gudamba being sold day in and day out without any check under the very nose of the police. Gambling dens are flourishing with none to check

An hon Member — I think this is not Excise Demand

Smt J Eswari Bai —Even then, the Minister should know

Mr Deputy Speaker —She is bringing out the various points to the notice of the Government She is describing the position regarding police

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య ఒక సంతోషకరమైన వార్త - Excise Minister గారు వింటున్నారు

Smt J Eswari Bai — Gambling dens are flourishing with none to check Murders are taking place on main roads with impunity A woman was murdered and the dead body hung in Regimental Bazar at a furlong's distance from Gopalapuram Police station, about a month and a half ago and the culprits are still at large

At Chilkalguda, according to my information, there were cold-blooded murders last month, but they were suppressed. No post mortem was even allowed About Yellareddy also, I want to say something

एल्लारेडडी मे एक एम आई है उन के बारे मे कई शिकायते, अइ जी पी को भिजवाये गये । वहा के लोगो ने निजामाबाद एम पी के पास शिकायते भिजवायें लेकिन उन पर कोई एकशन नही लिया गया । एक और केस मे बोलना चाहती है। अभी हाल ही मे यल्लारेडडी मे एक लवाडे के पास से कान्सटेबल्स ५०० रुपये लिये । उन को पोलिस स्टेशन मे रखा गया लेकिन पोलिस स्टेशन मे २४ घटे से ज्यादा नहीं रखा जा सकता मेजिस्ट्रेट के सामने लेजाना चाहिये लेकिन उस पर पोलिस कुछ कारवाई नही करती । एक और चीज है चीफ मिनिस्टर जब कही बाहेर जाते है तो सेक्युरिटी आफीसर्स उन के साथ रहते है । लेकिन उन की जीप रोजाना उन के घर के लिये सौ दो सौ मील फिरती है। इस पर पबलिक का पैसा खर्च हो रहा है यह सोचना चाहिये । इस के बाद Goondaism has become a common phenomenon and Goondas are increasing day by day and peaceful citizens are always at their mercy. यहा पर हम तेलगाना में पैदा हुये । यहा कभी हम गुन्डों की बात नही सुनते थे । आज कल कहीं दिन के वक्त भी बाहेर निकलना मुशकिल हो गया है । औरते बाहेर जाती हैं उन को बसो मे जाना पडता है लेकिन यह गुन्डे वहा [illegible] हैं। पोलिस करप्ट रहने से यह सब चीजें हो रही है ।

These Goonda elements indulged in looting hotels and beating mercilessly hoteliers and businessmen.

According to a lady passenger, the guardians of law and order are either absent or wink at them (unsocial elements) The Deccan Chronicale has published a letter from the said laddy passenger in its issue of March 1st on eve-teasing' The disclosures are heart-tending Yet, we are told that law and order is good in this city and State Did we not hear of thefts in the MLA hostels and on main roads and of offences being suppressed by the police and informants harassed by capricious Police Officers ?

I, therefore, demand a thourough overhaul of the Police machinery from top to bottom to gear up the administration without any delay There are instances of Police officers being kept for years in one Police station or a circle while constabulary not transferred at all
पोलिस अफसरो को एक जगह पर तीन साल से ज्यादा नही रखना चाहिये । हम देखते है कि उन को एक ही जगह पर ५ साल, १० साल २०, २० साल रखा जाता है ।

Once they entrench themselves in a particular police station, they never leave it, come what may They mint money Let the Chief Minister order an enquiry or a probe into each of the officer's private properties Are they not proofs of the great custodians of law and order ? Messrs Nambiar and Prahlad Singh did while they were at the helm of affairs Why not the Chief Minister mention the latest position with regard to the enquiry held by the CBI into their activities and way they have not yet been suspendeb ?

Let me in passing say that a determined effort should be made that no one officer mans a police station for more than a year and two years for a constable Let the Police Code also be revised, if need be.

If currption has to be rooted out from the Department, please see that they are well-paid amenities provided and incentives given for outstanding work Severe punishment must be awarded to those who indulge in mamuls as if they are drawing monies from the Scheduled Banks

Let me charge the Government that it is they who are responsible for several agitations including that of students Had they made wise decision in time they could have saved much property that was damaged during the student agitation on the issue of fee enhancement and later on the question of Hindi

Mr Deputy Speaker —If you don't mind, you can pass on those papers ..

Smt J Eswari Bai :—Even in these instances the Police failed to protect the public and private property In this connection, may I request the Chief Minister to select sememone and a strong man from among hiss colleagues and hand over the Home Portfolio to give better attention this important law and order subject. He has too

many portfolios with him and overburdened too to give his special attention to Home

जैल के मिनिस्टर साहब बहुत ही बेहतरीन तरीके पर बोले कि हम बेगर प्राबलम अच्छी तरहा हल कर रहे हैं। लेकिन आप शहर मे आबिद्स या स्टेशन या हास्पताल कही भी चले जाईये आप हर जगह देखेंगे कि यह बेग्गर्स दिन ब दिन बढते ही चले जा रहे हैं। कारपोरेशन इन के लिये बेगर होम बनाई है लेकिन पोलिस को भी इस काम मे मदद करके उन को बेगर होम मे पहुचाना चाहिये।

दूसरी बात यह है कि वरंगल जेल मे बहुत अच्छे शतरंजिया और कारपेटस बनते थे जिन से हमको फारन एक्सचेंज भी जाता था लेकिन अैसा मालूम हो रहा है कि अब यह काम खत्म हो रहा है। इस पर गौर करना चाहिये।

एक और बात यह कि जैल मे जो कैदी जाते है। उन मे पालिटिशस भी होते है और चोर डाकु भी होते है। उन के साथ जो सुलूक किया जाता है उस पर विचार करना चाहिये। बाबा आदम से जो तरीका चला आरहा है अब तक वैसा ही सुलूक किया जाता है। अैसा नही होना चाहिये।

سری سلطان صلاح الدین اوسی ( چارمینار ) — مسٹر اسپیکر سر - عجیب بات ہے کہ پولس اور جیل کے ڈیمانڈس مل کر آئے ہیں - اور واقعی اچھا سا - رہا ہے - خاص طور سے ہمارے ایک مسلم منسٹر ابراہیم علی صاحب انصاری انکو صرف جیل کا محکمہ اور اوقاف دیئے گئے ہیں -

سری سی - جنگا ریڈی (پرکال) - مسلم منسٹر کہا ہے -

He must withdraw his words. وہ جیل منسٹر ہیں - مسلم منسٹرنہیں ہیں -

We cannot understand Urdu

Mr Deputy Speaker —They are not unparliamentary. It is his way—

Sri C Janga Reddy —He is not Minister for Muslims. He is Minister for Jails

Mr Deputy Speaker —That is what I say—

శ్రీ సి. జంగారెడ్డి --అది unparliamentary, Muslim Minister ఏమిటి ?

Mr Deputy Speaker —I cannot insist on him to withdraw that word After all when you get an opportunity you can speak against that

శ్రీ అహ్మద్ మొహిస్సియున్ —వారు ముస్లిం కాబట్టి ముస్లిం మినిష్టరు అన్నారు; తప్పు ఏమిటి ?

Mr. Deputy Speaker —His observations may be to his taste

శ్రీ సి జంగా రెడ్డి —ముస్లిం మినిష్టరు కాబట్టి ముస్లిం మినిష్టరు అనడం సబబా ?

سری سلطان صلاح الدین اویسی - میں پھر سے مسلم منسٹر کہکر ہی شروع کرونگا - اگر رکن کو اعتراض ہے تو وہ نہ بولیں - اور منسٹر صاحب یہ چاہتے ہیں کہ اسمبلی میں اسکو نہ کہیں - لیکن ذرا انہی پالیسیوں پر بھی غور کریں - پریسیڈنٹ ( آف انڈیا ) کے الکشن کے وقت کیا کہا گیا - منسٹر کے الکشن کے وقت کیا کہا گیا کہ ایک مسلم منسٹر کو لایا جارہا ہے - اسوقت کیا پروپگنڈا ہوا تھا اور یہاں آکر سیکولرزم کی بات کرتے ہیں - ایسے فعل اور قول کو جانچیئے - ایسے ممبر کا جائزہ لیجئے - پریسیڈنٹ کے وقت " آرگنائزر " کا کیا اداریہ تھا -

شری سی - جنگا ریڈی - یہاں پر " آرگنائزر " کی بات نہیں ہے - مسلم منسٹر یا پدما سالی یا ریڈی منسٹر -

డిప్యూటీ స్పీకర్ — హిందూ మినిస్టర్లకు ఎక్కువ పోర్టుఫోలియోలు ఇచ్చి ముస్లిం మినిస్టరుకు ఒకే పోర్టుఫోలియో ఇచ్చారని ఆయన చెబుతున్నారు

Sri Konda Lakshman Bapuji —Whatever it might be, to refer in terms of community, caste or religion is not proper on the floor of the Assembly and I would request the hon members to avoid such way of expression

శ్రీ సి. జంగా రెడ్డి . — ముస్లిం మినిస్టర్ అంటే అర్థం ఉండాలికదా !

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— షెడ్యూల్డు కాస్టులని హరిజనులని పదే పదే అనడం లేదా ? అందులో మాత్రం తప్పులేదా ?

Mr Deputy Speaker —Had the member not raised that objection, it would not have assumed this importance

سری سلطان صلاح الدین اویسی - ہمارے مسلم منسٹر کے پاس دو محکمے ہیں - ایک جیل اور دوسرے اوقاف -

مسٹر ڈپٹی اسپیکر - یہ اچھا نہیں معلوم ہوتا کہ بار بار اسکو آپ کہیں گو یہ ان پارلیمنٹیری نہیں ہے -

سری سلطان صلاح الدین اویسی - میں یہاں کسی کو خوش کرنے کیلئے نہیں کھڑا ہوں - اگر وہ نہ سننا چاہیں تو نہ سنیں -

శ్రీ సి. జంగా రెడ్డి . —మతానికి సంబంధించిన విషయాలు floor of the House లో మాట్లాడ కూడదని చెప్పాను కాని ప్రసిడెంటు ఎలక్షన్ ప్రాపగాండా గురించి నేను చెప్పలేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకరు ,—మీరు వ్యతిరేకంగా చెబితే దానికి importance ఇంకా ఎక్కువ అవుతుంది

مسٹر ڈپٹی اسپیکر — اگر واقعی اسکو کہیں تو مناسب نہیں ہے ۔

سری سلطان صلاح الدین اویسی — آپ نے کابینہ میں ایک مسلم منسٹر کو لیا ۔ اسکا اعلان کیا گیا اور انکو کیا دیئے ۔ جیل اور قبرستان زندہ رہے تو جیل میں رہو اور مرے تو قبرستان جاو ۔ صرف یہ دو چیزیں دیکئیں ۔ کیوں کیا دوسرے پورٹ فولیوز نہیں دئیے جاسکتے تھے ۔ یہ عجیب و غریب لاجک ہے ۔

ابھی حالیہ عرصہ میں جیل کا تھوڑا سا تجربہ ہوا ہمارے ابراہیم علی صاحب انصاری کے منسٹر ہونے کے بعد ۔ میں وہاں کے انتظام کو اچھا پایا بہ نسبت پہلے کے ۔ البتہ ایک شکایت ضرور وہاں کے لوگوں کو رہتی ہے اور وہ پولیس کے تعلق سے ہے ۔ جب وہ جیل سے رہا ہوتے ہیں تو کیونکہ انکا کوئی نہیں رہتا وہ کسی اور جرم میں پھانس لئے جاتے ہیں اور پھر پکڑ کر انہیں لیجاتے ہیں ۔ جیل میں میں نے یہ بات محسوس کی کہ باہر کی بہ نسبت جیل میں رہنے والے اچھے رہتے ہیں ۔ جب واقعہ کسی یا غصہ سے کوئی حرکت کردیتے ہیں تو جیل میں جاتے ہیں ۔ لیکن پیشہ ور غنڈے جیل میں نہیں رہتے بلکہ جیل سے باہر ہی رہتے ہیں کیونکہ پولیس انکی پشت پناہی کرتی ہے ۔ آج ایسا محسوس ہوتا ہے کہ جیسے سلطنت مغلیہ کے زوال کے بعد ہر ایک صوبہ دار کے تحت ایک ایک صوبہ تھا ویسے ہی یہاں صوبہ تو نہیں ضلع ہے ۔ حیدرآباد ضلع (وقارآباد) نلور ضلع وغیرہ ایک ایک منسٹر صاحب کا ہوگیا ہے اور جو پولیس عہدہ دار انکی پسند کے ہیں وہ وہاں رہتے ہیں ۔ جسکا نتیجہ یہ ہے کہ پورا اڈمنسٹریشن خراب ہوگیا ہے ۔ پولیس میں جو دیانت داری سے کام کررہے ہیں انکی ترقیاں روک دیجاتی ہیں کیونکہ انکا کوئی پرسان حال نہیں ہے ۔ وہ کسی بڑے آدمی سے جڑے ہوئے نہیں ہیں ۔ اور جو علانیہ رشوتیں کھارہے ہیں ۔ وہ اچھے ہیں ۔ آج شہر حیدرآباد کا کیا حال ہے ۔ اخباروں میں آرہا ہے کہ فلاں جگہ فحاشی کا اڈہ قائم ہے ۔ میں نے ایک لسٹ پورے ناموں اور پتوں کے ساتھ دی ہے میر چوک دربار حسینی کے پیچھے فحاشی کا اڈہ ہے ۔ جیدہ نامی ایک شخص ہے جو حیدرآباد کا سب سے بڑا فحاشی کا اڈہ چلاتا ہے ۔ میں یہاں بھی کہتا ہوں ۔ لیکن سب کچھ کہنے سننے کے بعد بھی کچھ نہیں ہوا ۔ اگر بار گراں نہ گزرے تو میں کہوں کہ جسطرح

ہر سال عرس یا جاترا کی تقریب ہوتی ہے ۔ لوگ سال میں ایک مرتبہ جمع ہوتے ہیں اور چلے جاتے ہیں ۔ اس ایوان میں کھلم کھلا بتایا گیا کہ فلاں فلاں جگہ اڈے قائم ہیں تو اسکا کیا تدارک کیا گیا آج بھی شہر میں فحاشی اور گڑمبے کے اڈے قائم ہورہے ہیں ۔ مجھے تجربہ یہ ہوا کہ میں نے ایک اڈے کے خلاف شکایت کی تو ایک شخص میرے پاس آکر کہا کہ میں بیروزگار ہوں ۔ آپ بار بار مددگار صاحب کو ٹیلیفون کررہے ہیں ۔ مددگار صاحب کہہ رہے ہیں کہ اگر آپ خاموش ہوجائیں تو میں چالان نہیں کرونگا ۔ یہ دھندہ ہورہا ہے ۔ میں اسکا نام بھی اس فلور پر کہونگا ۔ یہ دارالشفاء میں پندرہ دس روز ہوئے کھلا ہے ۔ وہ میرے پاس آکر کہنے لگا کہ مددگار صاحب کہہ رہے ہیں کہ میں ایمان ہو جاتا ہوں لیکن ذرا ایم ۔ ایل ۔ اے ۔ صاحب کو راضی کرلو ۔ اگر کہیں پر کچھ ہنگامہ ہو ۔ گڑبڑ ہو تو اسکو فرقہ وارانہ رنگ دیا جاتا ہے ۔ کوئی لڑنے کے لئے تیار نہیں ہے ۔ کوئی جھگڑے کے لئے تیار نہیں ہے ۔ ہر شخص معاشی بحران میں مبتلا ہے ۔ پولیس اپنے مفاد کی خاطر ایسے کاروبار کرواتی ہے ۔ گڑمبہ کا جھگڑا ایک طرف ہوجاتا ہے اور اسکو ایک نیا سیاسی رنگ دیا جاتا ہے ۔ عوام کی توجہ کو موڑنے اور اپنی کمائی کو برقرار رکھنے کیلئے ایسی حرکتیں کیجاتی ہیں ۔ یہ تمام چیزیں آج ہورہی ہیں ۔

دوسری طرف پولیس اور مسلم اوقاف بھی ہمارے ابراہیم علی صاحب اختیاری کے تحت ہیں ۔ میں کہونگا کہ آپ شہر کا جائزہ لیں ۔ پولیس کی بھی ذمہ داری ہے ۔ مسجد توڑ دیگئی ۔ قبرستانوں کو مسمار کیا جارہا ہے لیکن اسپر کوئی توجہ نہیں کیجاتی ۔ اخبارات میں بیانات آتے ہیں ۔ سارے حیدرآباد میں اس تعلق سے چرچہ ہورہا ہے ۔ یہ انتہائی افسوس کی بات ہے آخر وہ کون لوگ خاطی ہیں جو برسوں ہی کاروان کی مسجد توڑے ۔ کسی مسلمان کے خلاف مخبری کردی گئی کہ ہتیار ہیں یہاں پر ۔ ٹھیک ہے ۔ ہتیار ہونگے ۔ میں یہ نہیں کہتا کہ وہ فرشتہ ہیں ۔ لیکن جب وہاں جاکر دیکھتے ہیں تو ایک چاقو بھی برآمد نہیں ہوتا ۔ پھر ایسی جھوٹی رپورٹنگ کرنے والوں کے خلاف آپ کارروائی کیوں نہیں کرتے ۔ نظام آباد میں میری پارٹی مجلس کے ایک رکن کے خلاف شکایت کی گئی کہ ہتیار ہیں ۔ بم ہیں ۔ فلاں ہے ۔ لیکن ایک بھی برآمد نہیں ہوسکا ۔ تو ایسی جھوٹی مخبری کے خلاف کارروائی کیوں نہیں کیجاتی ۔

ایک بیچارے حیدرآباد کے عالم نوری شاہ صاحب ہیں ۔ وہ مرشد آدمی ہیں ۔ پڑھائی لکھائی کا کام کرتے ہیں ۔ انکے گھر کو گھیر لیا گیا کہ

وہاں ہتھیار ہیں ۔ دیکھا گیا تو ایک ہتھیار بھی برآمد نہیں ہوا ۔ لیکن سوال یہ پیدا ہوتا ہے کہ ایسی جھوٹی رپورٹنگ کرتے ہیں تو انکے خلاف کیوں کارروائی نہیں کرتے ۔ کیوں اسکو پس پشت کیا جاتا ہے اور کیوں ان لوگوں کو پریشان کیا جاتا ہے ۔ جو جھگڑے ہوتے ہیں میں انکو فرقہ وارانہ نہیں کہہ سکتا ۔ فرقہ وارانہ تو اسوقت کہہ سکتے ہیں جب دو گروہ آپس میں لڑیں یہ تو ایک ڈاکہ ہے ۔ یہ تو شب خون مارا جاتا ہے ۔ مسلمانوں پر جو اسکو فرقہ وارانہ جھگڑا نہیں کہتے ۔ ایک منظم پیمانہ پر حملہ کیا جاتا ہے ۔ ہماری فوج اور پولس کیا کرتی ہے ۔ فساد ہوتا ہے تو آٹھ دن تک نہیں رکتا اور یہ منظم پیمانہ پر ہوتا ہے ۔ چوبیس گھنٹوں میں ہم گوا فتح کرسکتے ہیں ۔ صبح ہوتے ہوتے ہماری فوج لاہور کی سرحد پر پہنچ سکتی ہے ۔ پندرہ پندرہ دن تک فساد ہوتا ہے تو اسکو روک نہیں سکتی ۔ اسکے پیچھے بڑے بڑے لوگ ہیں ۔ انکی سازش ہے ۔ انکا منافعہ ہے ۔ اس لوٹ کے پیسے میں انکو حصہ ملتا ہے اسلئے یہ لوٹ مار کراتے ہیں ۔ ہم چاہتے ہیں ایسے تمام لوگوں کو بے نقاب کیا جائے ۔ آخر یہ لٹھ ۔ تلوار ۔ ہتھیار کے ہنگامے کیوں ۔ آر ۔ ایس ۔ ایس کی تنظیم پر کیوں پابندی لگائی نہیں جاتی جب یہ تنظیم ہنگاموں کا باعث بن رہی ہے ۔ کیوں نہیں اس تنظیم کے خلاف کارروائی کیجاتی ۔

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :— అధ్యక్షా, భారత దేశంలో అన్ని రాష్ట్రాల కంటె కూడా ఆంధ్ర రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొన్నందుకు పోలీసు వారిని ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ కొన్ని విషయాలు ముఖ్యమంత్రి గారి దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాను జనరలుగా కేసుల విషయంలో చూసుకున్నా 1966 వ సంవత్సరంలో 31,097 కేసులు ఉంటే 1967 లో 28,188 కేసులు ఉన్నవి మొత్తం మీద యిది తగ్గుదల ఉన్నప్పటికి మర్డరు కేసులు చాలా హెచ్చు అవుతున్నవి మర్డరు కేసులు 8 49 % హెచ్చింది రాయిటింగు కేసులు 38 5% హెచ్చు అయినవి. హౌసు బ్రేకింగు 6.2 % హెచ్చింది రాబరీ కొంచెం మాత్రం హెచ్చింది. తెఫ్ట్ 0 13 హెచ్చింది ముఖ్యమైన కేసులు ఉన్నాయి ఇవి హెచ్చు అవుతున్నాయి దీనికి కారణాలు ఏమిటని అన్వేషించి చూసుకుంటే ఇవ్వాళ జిల్లాల్లో రిజర్వు పోలీసు ఉంది 40-50 మంది ఉంటే వారిలో సగము సుపీరియరు ఆఫీసర్సు అనగా ఎస్.పి డి.ఎస్.పి. సర్కిలు యినస్పెక్టర్ల దగ్గర వారు పనులు చేస్తూంటారు మిగతా వారు సాధారణ కార్యక్రమాలపై దృష్టిని కేంద్రీకరించవలసినవారు సగం మంది మాత్రం మిగులుతారు. వారు కేంద్రీకరించ లేకుండా ఉన్నారు తద్వారా సంఘటనలు జరుగుతున్నవి 8 గంటలు వేయాలని అనుకున్నప్పుడు సగము మంది పని చేస్తుంటే కార్యక్రమం సక్రమంగా జరపలేక పోతున్నారనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను జిల్లాలో గైడు చేయవలసిన వారు ఎస్ పి. డి ఎస్ పి సంఘటనలు జరిగినప్పుడు సుపీరియరు ఆఫీసర్సు సక్రమంగా శ్రద్ధ తీసుకొని లోయరు ఆఫీ

ఆఫీసర్సును గైడు చేయకంతేదని చెబుతున్నాను ఇన్వెస్టిగేషనులో ప్రప్రథమంగా పట్టుకోవాలంటే ఎఫ్ ఐ ఆర్ చేయకముందు సక్రమంగా తక్షణమే అక్కడికి వెళ్ళి పరిశోధన చేయవలసి ఉంటుంది నేరం పట్టుకోవాలంటే తక్షణమే వెళ్ళనందవల్ల యెవిడెన్సు యిరీ వాల్యూలు పూర్తిగా నమసిపోయిన తరువాత ప్రయోజనం లేదు తద్వారా కేసులు సక్రమంగా దొరకడం లేదు. మర్డరు కేసులు ఖమ్మం జిల్లాలో తీసుకుందాము. గత సంవత్సరం కోనాపురం కేసు కోర్టులో అప్పీటు అయినందున రివెంజిగా యింకొక 2 కేసులు జరిగాయి. ఎందుకు జరిగాయంటే ప్రాసెక్యూమినేషను చేయడంలో సక్రమంగా పోలీసు వారు సక్రమంగా యాంటిసిపేటు చేసి కేసువిషయం జాగ్రత్త తీసుకోనందువల్ల ఎక్విడు కావడం దాని వల్ల ఫలానా కేసులో కోర్టులో యేమిజరిగింది నేను ఎందుకు చేయకూడదనే మనస్తత్వంతో జరిగింది అది ప్రత్యక్షంగా ఖమ్మంలో జరిగింది. ప్రాసెగామినేషను నేను చేయాలనే దృష్టితో పని చేయాలి. ఈ రోజున తెప్పు కేసులు రికవరీ కావడం కష్టం తక్కువ జీతంలో ఉన్నవారికి అలవాటయింది. జైలుకు వెళ్లితే మంచిది సదుపాయాలు బాగా జరుగుతాయని అనుకునే మనస్తత్వం ఉంది (శ్రీ) అక్కినేని నాగేశ్వరరావుగారు జైలు జీవితం చూపించారు. యీ జైల్సు చాలా బాగా ఉన్నాయి అని స్వయముగా చెబుతున్నారు క్రిమినలు మెంటాలిటీ తగ్గాలంటే యీ రోజు శిక్షలవల్ల తగ్గుతుందా అనేది ఒక విధముగా అనుమానాస్పదముగా ఉంది. తగ్గాలంటే శిక్షతోపాటు యింకొకటి జరగాలి. నేరస్థుని సమాజంలో లుక్ డౌన్ చేయడం, అపహాస్యం చేసిన పక్షంలో అది ఒక రకమైన శిక్ష నేరం చేస్తే హేయంగా చూస్తారు. అపఖ్యాతి పాలవుతాను. హీన స్థితిలో ఉంటామనే భావన కలిగిస్తే నేరాలు కొంచెం తగ్గుతాయనిపిస్తున్నది. ఈ రోజు ఆఫీసర్సు క్లబ్బులో మెంబర్సు అయి సన్నిహితంగా ఉన్నందువల్ల నేరాలు యెక్కువగా జరుగుతున్నాయి. సుపీరియరు ఆఫీసర్సు అందులో పోలీసు శాఖకు సంబంధించినవారు క్లబ్బుకు వెళ్లకుండా ఉంటే బాగా ఉంటుందనుకుంటాను. ఖమ్మం సిటీ చూసుకుంటే మూడు ముక్కల ఆట కానిస్టేబులు సమక్షంలో జరిగిపోతున్నది వేరుశనగ పంటను అమ్ముకున్న రైతు తన డబ్బును మూడు ముక్కల ఆటలో పోగొట్టుకొనడం ఖమ్మంలో చూస్తున్నాము. ఇవన్నీ తీసివేయడానికి తక్షణమే చర్య తీసుకోవాలి. ఖమ్మం జిల్లా గురించి ఆలోచించినప్పుడు అన్ని జిల్లాలకంటె జనాభా ప్రాతిపదికమీద చాలా చిన్న జిల్లా 1966 సంవత్సరంలో 666 నేరాలు జరిగితే 1967 లో 911 కి హెచ్చాయి మర్డర్సు 23 నుంచి 33 కి హెచ్చింది రాయిటింగు 79 నుంచి 145 కి పెరిగాయి. హౌసుబ్రేకింగు 115 నుంచి 159 కి పెరిగాయి రాబరీ 2 నుంచి 4 కి పెరిగాయి తెఫ్ట్సు 214 నుంచి 235 పెరిగాయి ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఒక పర్యాయం యీ హౌసులో నాగిరెడ్డిగారు చెప్పారు ఏదో వెంకటాయపాలెంలో కమ్యూనిస్టు కామ్రేడ్సును దెబ్బకొడుతున్నట్లు చెప్పారు మీ దృష్టికి ఒక విషయం తేవాలనుకుంటున్నాను కమ్యూనిస్టుపార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట అనే విషయం మీకు తెలుసును. ఈ రోజున పూర్తిగా దెబ్బతిని కాంగ్రెసుపార్టీకి ఘనవిజయం చేకూరి 8 సీట్సు సంపాదించుకున్నారు. ఇలాంటి పరిస్థితులలో కమ్యూనిస్టుపార్టీ

పూర్తిగా నిరాశతో కమ్యూనిస్టుపార్టీకి బలాన్ని చేకూర్చుకోవాలని ఆస్తిని లూటీ చేయడం రివెంజి తీసుకొనడానికి వారిపార్టీలో కలుపుకొనడానికి ధ్యేయంతో సంఘటనలు జరుగుతున్నాయి. ఈ మధ్య మిత్రులు నాగిరెడ్డిగారు వెంకటాయ పాలెం సంఘటనగురించి చెప్పారు బొడ్డుపల్లి పున్నయ్య అనే వ్యక్తి సమాజంలో ఉండతగనివాడు. ప్రప్రథమ నేరస్థుడు అని నిజంగా తెలుస్తున్నది. ఆయన 30 cases వున్నవి. ఆయన ఒక హరిజనునికి గొంతుచుట్టు కొరకాసుతో కాల్చుగా శిక్ష వేశారు అందులో అచ్చమ్మ అనే ఆమె సాక్ష్యానికి వెడితే ఎందుకు వెళ్లావు అని ఆమెను ఘోరముగా పరాభవము చేశారు హరిజనులు చేసుకొంటున్న బంచరాయి పొలాలు అక్రమముగా ఆక్రమించుకొని 20,30 వేల రూపాయల ఆస్తిని సంపాదించాడు కాచురాజు గూడెంలో కాంగ్రెసు వారిపై దౌర్జన్యాలు జరిపారు. అరేకడులో కనక్కాయలు లూటీ చేయించాడు మిరప తోటలు లూటీ చేయించాడు. గూడూరు పహాడులో గొర్రెలను దొంగతనముగా ఎత్తుకొని పోయారు దామరచెరువులో హరిజనులు ఏదో భూమిని సేద్యము చేసుకొంటూ వుంటే తన స్వాధీనములోకి తెచ్చుకొని వారిని వెడల గొట్టాడు. ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టుపార్టీవారు తమశక్తిని పుంజుకొనడానికై అమాయకులైన ప్రజలపై ఇటువంటి దౌర్జన్యాలు చేస్తే వారిపార్టీలో చేరుతారని ఇటువంటి చర్యలు చేస్తున్నారు వేంకటాయపాలెంలో డి రామనాథం అనేవారు వుండేవారు. ఈ పార్టీ సభ్యులతో నిరాశచెంది suicide commit చేసుకొన్నారు. పార్టీని control పెట్టి సిద్ధాంత అవగాహనతో నడిపించగలరని ప్రార్థిస్తూ ఒక లెటరుకూడా వ్రాశారు బొడ్డుపల్లి విషయము చెప్పాను. ఆ మహానుభావుడు కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరారు తరువాత వెనుకకు వెళ్లిపోయాడు ఇంకా ఆ లెటరులో చివర యిలా వున్నది. "సోదరులారా యిప్పటికైనా గోముఖ వ్యాఘ్రమువంటి కమ్యూనిస్టులను విశ్వసించక, ప్రశాంతమైన గ్రామవాతావరణాన్ని, కుటిలమైన వాతావరణమును మలినపరచి మా కోటి అమాయక వ్యక్తులను మోసగించి" అనే పదాలను ఉపయోగించారు ఏ బొడ్డుపల్లి పుల్లయ్యను ప్రచండమైన మార్క్సిస్టు కమ్యూనిస్టు అని పొగిడారో అతను ఈ రోజున ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టుకుంటూ. ఖమ్మం తాలూకాలో ఇలాంటి అరాచక వాతావరణాన్ని సృష్టిస్తున్నాడని మనవి చేస్తున్నాను ఖమ్మం జిల్లా రైతు కాంగ్రెసు 10-11-67న ఒక కరపత్రము వేసినది. 13 పేజీలున్నవి కమ్యూనిస్టు ఎలాంటి అఘాయిత్యాలు, అక్రమాలు జరిపి అమాయకులైన ప్రజలను వారి పార్టీలో చేర్చుకొంటున్నారో ఆ కరపత్రములో వ్రాయబడింది అయినప్పటికి కమ్యూనిస్టు పార్టీ ఆ argument ని refuse చేస్తూ ఈరోజువరకు ఎలాంటి కరపత్రమును వేయలేదు చింతా వెంకటరెడ్డి అనే ఆయన కొండలప్పగూడెంలో ఎలాంటి అఘాయిత్యాలు జరుపుతున్నాడు అంటే అమాయక ప్రజలను భయపెట్టి కాకినాట రామిరెడ్డి, చాంద్ర మంగయ్య, దుమ్ముల రామయ్య, నూతలపాటి చంద్రయ్య అనువారలను తన పార్టీలో చేర్చుకోగలిగారు మిగతావారిని తన యింటికి పిలిచి తలుపులు బిగించి దెబ్బలుకొట్టి భయమును సృష్టిస్తున్నారు, సింగారపు మల్లయ్యను కొట్టారు, ఎన్నికైన ఆస్తులు

కోంటే వారిని అమ్మకానికి నివ్వకుండా చేయడము వీరి ప్రత్యేక ఘనత. చంద్రరాజయ్య ఆస్థులను ఇలా చేశారు. వందనములో ఆవుల వెంకులు అని, జమలాపురి అని కమ్యూనిస్టులున్నారు. వీరుకూడ భయ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. భయపెట్టడము ద్వారానే అమాయక ప్రజలను వారి పార్టీలో చేర్చుకోవాలనే ప్రయత్నము చేస్తున్నట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పనులవలననే ఆ జిల్లాలో ఆ పార్టీ దెబ్బతిన్నది. ఎన్నికలలో తాలూకాలో 8 సీట్లకు 7 సీట్లు కాంగ్రెసుకు వచ్చినవి. దోపిడిలు చేయడము, భయాన్ని సృష్టించడము వంటి పనులవల్ల కమ్యూనిస్టు పార్టీ దెబ్బతింటున్నది. ఇలాంటి పనులకు పూనుకోక శాంతియుత వాతావరణాన్ని సృష్టించాలని, ప్రజాస్వామిక సూత్రాలను దృష్టిలో పెట్టుకొని సరిగా పరిపాలన చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, మన రాజకీయాలు ప్రజాస్వామ్యములో నడవాలని అనుకొన్నాము. పార్లమెంటరీ ప్రజాస్వామ్యములో అసెంబ్లీల వరకు వున్నవి. బయటకు పోతే political life లేదు. Civil life కూడ లేదు, criminal life వున్నది. ఈ నాడువున్న పోలీసు రాజ్యము నడిస్తే, గూండా రాజ్యము నడిస్తే వారుకూడ కదలలేని స్థితివస్తుంది అనేది జ్ఞాపకము వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు చెబుతాను. నాసర్ చెప్పినది జ్ఞాపకమువుంచుకోండి. తనకు కావలసిన సైనిక సహాయాన్ని ఇతర దేశాల నుంచి తెచ్చుకొని పెద్ద విప్లవాన్ని నడిపాడు. 20 సంవత్సరాలు రాజ్యము ఏలాడు. ఇజ్రాయిల్ అరబ్ దేశము మీదదాడి చేసినది. తన సమాజములో సాంఘికముగా మార్పుతీసుకొని రాకుండా పాత అలవాట్లతో వుంచడమువల్ల మొత్తముపోతే కూడ ఏమీచేత కాలేదు. చివరకు నాసర్ విఫలమైనారు. విఫలమయిన ప్రయత్నానికి తనునమ్ముకొన్న సేనానాయకుడు ఎవరైతే వున్నారో వారు బయటపడలేక ఆత్మహత్య చేసుకొన్నారనేది జ్ఞాపకము వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వము రెండు పద్ధతులలో నడుస్తున్నది. ఉత్తరాయణము, దక్షిణాయనము. ఉత్తరాయణము అంటే రికమెండేషన్. దక్షిణాయనము అంటే లంచము. ప్రభుత్వ అధికారుల దగ్గరకు, మంత్రుల దగ్గరకు పోయి రికమెండేషన్ తెచ్చుకోవాలి. అంత మాత్రాన పని పూర్తి కాదు. వారు చెప్పిన తరువాత క్రింది వారి వద్దకుపోయి లంచము యిస్తే పనిచేస్తారు. లేక పోతే పనిచెయ్యరు. వారు అనుకొన్న పరిపాలనా యంత్రాంగము కూడ వారికి అనుకూలముగా నడవడములేదని మనవిచేస్తున్నాను. స్త్రీలు, బాలికలు బస్సులు ఎక్కి క్షేమంగా ఇంటికి చేరగలరనే నమ్మకము హైదరాబాదు సిటీలో లేదు. రోమియోలు ఎక్కువ అవుతున్నారు. పిల్లలను ఎత్తుకొని పోతూవుంటే ప్రక్కన పోలీసువుండి ఏమిచేస్తున్నారు? ఈ దేశములో బ్రతికితే ఏమి? చస్తే ఏమి? బజారులో ఆడపిల్లలు పోవడానికి వీలులేని పరిస్థితులున్నవి. స్త్రీలను మానభంగము చేస్తూవుంటే, ముద్దులు పెట్టుకొంటూవుంటే పోలీసువారు ప్రక్కనవుండి ఏమీ చేయని ఈ రాజ్యములో వుండి ఏమి లాభము.

ఏడుపువస్తున్నది ఎవరిది ఈ రాజ్యము గూండాల రాజ్యము క్రిందవున్న పోలీసు కాన్‌స్టేబుల్సును అడిగితే వారి జీతము రావడములేదని చెబితే వారిమీద సానుభూతి చూపించవలసిన అవసరము ఏర్పడుతున్నది పై అధికారులు ఏమి జరుగుతున్నదీ విన్పించుకోరు. వారి టీ పార్టీలు ఏమిటో వారి డిన్నర్సు ఏమిటో వారి Bar associations ఏమిటో వారిది ఏ పార్టీ అధికారములో వున్నప్పటికి అభ్యంతరములేదు ఒక ప్రక్క త్రాగుడు త్రాగేవారికి అప్పగించాము Excise Department ను "నేను వున్నాను అంటారు" మంత్రి, కాని ఆయన పైన వున్నారు క్రిందివారు డబ్బు సంపాదించుకొంటున్నారు సమాజము అంతా వారి చేతులలో వున్నది ఏ గ్రామములోకి పోయినప్పటికి పేకాటలు జూదము, త్రాగుడు. దారినపోతూవుంటే కత్తితో పొడిస్తే ఎవరికిచెప్పుకోవాలో అర్థముకాని స్థితి ఎక్కడ వుంది పోలీసు రక్షణ పోలీసు డిపార్టుమెంటు మాత్రము క్షేమముగా వున్నది ప్రజలు మాత్రము క్షేమంగాలేరు హైదరాబాదు సిటీలో ఆడవారికి students అల్లరి నుంచి రక్షణ ఇస్తారా? లేదా? లేకపోతే మనము బ్రతికినా, చచ్చినా ఒకటే అని మనవిచేస్తున్నాను తరువాత మనం ఇక్కడి అంకెలు చూచుకొని సంతోషిస్తున్నాము. అంకెలు తగ్గినట్లు కన్పిస్తున్నాయి కాని ఒక్క పాయింటులో తప్పితె మిగిలినవన్నీ పెరిగినట్లుగా వున్నాయి నా ఉద్దేశంలో అసలు అవి పెరగవు ఇన్వెస్టిగేషన్ వుంటేకదా, విచారణ వుంటే కదా పెరిగేది చచ్చాడంటే విచారించేవాడు లేడు ధనవంతుడికి ఇబ్బంది వస్తే ఊళ్లో పడతాడు. పేదవాడు చచ్చాడంటే విచారించే దిక్కులేదు స్వతంత్ర్యం వచ్చిందని ఎవరు సంతోషిస్తున్నారు? భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు ప్రతివాడు ఇంగ్లీషువాడితో పోట్లాడటానికి నేను స్వతంత్రుడ్ని అనుకొనేవాడు. ఆనాడు భారతదేశం బానిస దేశం కనుక మనిషి స్వతంత్రుడు ఈనాడు భారత దేశం స్వతంత్రం అయినది కనుక మనిషి బానిసగా వుంటున్నాడు, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని అయోమయ స్థితిలో వున్నానని అనుకొంటున్నాడు ప్రొఫెషనల్సును పట్టుకొన్నామను కొంటున్నారు దిక్కులేకుండా తిండిలేకుండాచేసి వారిని పట్టుకొని జైల్లో పెట్టారు. సంతోషం. కాని వారిదగ్గరకు పోయి హింసచేస్తున్న వారిని పట్టుకోరేమి? ఇదంతా ఎవరు చేస్తున్నారంటే ఆఫీసర్స్ చేస్తున్నారు వారందరనూ మీరంతా భాగం పంచుకోలేదని తీసుకువచ్చి జైల్లో పెడతారు ఇదంతా ఎవరు చేస్తున్నారు? నేను ఎందుచేత ఇంత ఆవేదన పడతున్నానంటే ఎక్కడా క్షేమంలేదు జైల్లో వెళ్లండి, క్షేమంలేదు. క్రింద దిగండి, క్షేమములేదు. పోలీసు వారికి చెబితే వినేవారు లేరు సత్యనారాయణగారు ఇందాక చెప్పారు. సత్తెనపల్లి పోలీసు స్టేషనుకు ఆనుకొనివున్న కల్లు దుకాణం గురించి మేమిక్కడ చెబుతుంటే మీరు చెప్పాక ఏదో జరుగుతుందనుకొన్నాము కాని మేము అమ్ముకుంటూనేవున్నామని వారు అన్నారు. పోలీసులు తీసుకువెళ్ళి జైల్లో పెట్టి తాళం వేస్తారు కాని రికార్డు వుండదు, విచారణ వుండదు విచారణలు లేని, రికార్డులు లేనివి ఉదాహరణలు నేను చెబుతున్నాను ఇది కాంగ్రెసు ప్రభుత్వమే కావచ్చు కాని కాంగ్రెసు వారికి కూడా క్షేమంలేదు లేకపోతే సిద్ధారెడ్డి గారికి ఎందుకు అవద

జరగాలి? ఏవరో మీద పడ్డారని వారు చెప్పారు, మేమంతా సానుభూతి చూపాము మంత్రిగా వున్న మీకే రక్షణ లేదని వారు మీకు పాఠం నేర్పారు కాని అది మేము రోజూ అనుభవిస్తున్న పరిస్థితి పల్ బేసిస్ మీద డెమోక్రసి బ్రతకదు అని జ్ఞాపకం వుంచుకోండి కరప్టెడ్ సమాజంలో, కుత్సితమైన సమాజంలో వున్న అధికారులు అంతా హాయిగా తిరుగుతున్నారు రాష్ట్రపతి వస్తే ఊరేగింపు జరిపాము —ని ఎంతమంది జేబుల్లో సొమ్ము పోయింది? ఇవన్నీ సమాజంలో వర్గించే స్థితిలో వున్నామా అంటే లేము సమాజం స్థితి సరిగా క్రియేట్ కాకపోతే డెమాక్రసీ ఇవాళ క్రిమినల్ రాజ్యంగా నడుస్తున్నది నో పొలిటికల్ స్టేక్ నో సివిల్ లైఫ్. ఓన్లీ పొలిటికల్ లైఫ్ క్రిమినల్స్ వస్తున్నారు. అందువల్ల డెమోక్రసీకి ప్రమాదం వచ్చింది కనుక దానిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం జోక్యం కల్గించుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

(The House then adjourned till Half-Past Eight of the Clock on Wednesday, the 6th March, 1968 )